ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్

fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 238 పేజీలు: 10+4 వెల: 8.00




## ఐపిఎస్‌ల బదిలీలు

హోం శాఖకు సి.వి ఆనంద్, సిటీ కొత్వాల్‌గా సజ్జన్నార్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బాస్‌గా శిఖా గోయల్, ఎసిబి చీఫ్‌గా చారు సిన్హా, గ్రే హౌండ్స్‌కు అనిల్ కుమార్ 2




# మూసీ.. కల్లోల్లజేసి! ముంచేసింది..

**ఇళ్లు, గుళ్లు, శ్మశానవాటికలు, బ్రిడ్జిలు, బస్టాండ్లు అన్నీ మునక**

వేలాది మంది నిరాశ్రయులు

**ఒకేసారి 33 వేల క్యూసెక్కుల వరద నీటి విడుదల**

30 యేళ్ల తర్వాత పొంగిన నది

**పెను విషాదానికి మన నిర్లక్ష్యమే కారణమా?**

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగర ప్రజలను శుక్రవారం రాత్రి మూసీ నది భయపెట్టింది. శుక్రవారం ఉదయం నుంచి >>2



నీట మునిగిన పురానాపూల్ హనుమాన్ టెంపుల్

**వరద బాధితులకు డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా** 2

# జీవో ఎలా?

## రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ కదా!

అంతా చట్ట ప్రకారమే ముందుకు వెళ్లాలి

**ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ మేరకే విచారణ**

**కేసు అక్టోబర్ 8కి వాయిదా**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు27:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై చట్టప్రకారమే ముందుకెళ్లాలని తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యానించింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి (రెడ్డి జాగృతి) అనే వ్యక్తి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ అభినందన్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. బీసీ రిజర్వేషన్లను 27 నుంచి 42 శాతానికి పెంచారని, దీంతో మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60 శాతానికి పైగా వెళుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది మయూర్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగంలో 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని కోర్టుకు తెలిపారు. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతమే ఉండాలనే చట్టం తెలంగాణలో ఉందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.నూతన జీవో వల్ల రిజర్వేషన్ల >>2



మల్లేపల్లిలో విద్యార్థినికి స్కాలర్‌షిప్ అందజేస్తున్న సిఎం రేవంత్

## ఎటిసిలో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్ నెలకు

# 2000

మరో 51 ఎటిసిలు మంజూరు

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం

**తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్లకు పెంచుతాం**

**మల్లేపల్లిలో 65 సెంటర్లను ప్రారంభించిన సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు27:** తెలంగాణ పునర్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మల్లెపల్లి ఐటిఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో మొట్ట మొదట 1956 లో ఐటీఐలను ప్రారంభించారని, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందించాలన్న ఆలోచన గత ప్రభుత్వాలు చేయలేదని, కోర్సులను అప్ గ్రేడ్ చేయకపోవడంతో కాలక్రమేనా ఐటీఐలు నిర్వీర్యమయ్యాయి. మేం అధికారంలోకి వచ్చాక ఐటీఐలను పునరుద్ధరించాలని ఆలోచన చేశామని తెలిపారు. ఇవాళ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్ గ్రేడ్ చేశాం, సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదు.. సాధించలేనిది ఏదీ లేదు. మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇవాళ ప్రారంభించుకున్న >>2

## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతాల్లో 10% కోత

త్వరలో చట్టం తెస్తాం

గ్రూప్-1 విజేతలకు నియామక పత్రాలు అందజేసిన సిఎం రేవంత్ 7



శనివారం కరూర్ రోడ్‌షో లో మాట్లాడుతున్న నటుడు విజయ్

# ర్యాలీలో ఘోరం

**నటుడు విజయ్ కరూర్ రోడ్ షోలో తొక్కిసలాట**

## 10 మంది చిన్నారులు సహా 38 మంది మృతి

**మరణించినవారిలో 17 మంది మహిళలు**

**హీరో విజయ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు**

**మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ప్రకటించిన తమిళ సిఎం స్టాలిన్**

**గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున సాయం**

**కరూర్, సెప్టెంబరు 27:** తమిళనాడులో ప్రముఖ నటుడు, టివికె వ్యవస్థాపకుడు విజయ్ హోరెత్తిస్తున్న తన పర్యటనల్లో అపశృతి చోటుచేసుకుంది. శనివారం కరూర్ రోడ్ షోలో కనీసం 38 మంది చనిపోగా వారిలో పదిమంది చిన్నారులు కూడా ఉన్నారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. సుమారు 30 వేలమందికిపైగా వచ్చిన ఈ రోడ్ షోకు విజయ్ ఆరుగంటలు ఆలశ్యంగా అక్కడికి చేరుకోవడంతో అభిమానులు, >>2



శనివారం శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేసిన దృశ్యం

# వరద ఉధృతి

మరోసారి కృష్ణమ్మ ఉగ్రరూపం

జూరాలకు 5లక్షల క్యూసెక్కులు

శ్రీశైలం 10గేట్లు 20 అడుగులు ఎత్తి సాగర్‌కు నీరు విడుదల

నేడు వరద మరింత పెరిగే అవకాశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కృష్ణమ్మకు మరోసారి ఉగ్రరూపం దాల్చుతున్నది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంతో దిగువకు వరద ఉధృతి కొనసాగుతున్నది. నేడు మరింత వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. శ్రీశైలం,జూరాల, నాగార్జున సాగర్ డ్యాంలు నిండుకుండలను తలపిస్తున్నాయి. శనివారం సాయంత్రం 9గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 882.50అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070టీఎంసీలకు 202.0439టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల స్పిల్‌వే ద్వారా 5,03,100 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 71,136క్యూసెక్కులు,హంద్రీ నుంచి 3,750క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ,కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 64,695క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 10గేట్లు 20అడుగులు ఎత్తి 4,61,560క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా 5,77,986క్యూసెక్కుల వరద నాగార్జున సాగర్‌కు విడుదల అవుతున్నది.

జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంల గేట్లు ఎత్తివేశారు. దీంతో పాలమూరు వరప్రదాయిని జూరాలకు వరద క్రమంగా పెరుగుతున్నది. ప్రాజెక్టుకు 4,48,000ఇన్‌ఫ్లో నమోదు కాగా, 39గేట్లు ఎత్తి దిగువకు 5,03,100క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌజ్‌కు 25,676క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.139టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. మొత్తంగా అవుట్‌ఫ్లో 5,03,123క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.


దక్షిణ అమెరికాకు రాహుల్ గాంధీ 5
ఆవుల మెదడులో న్యూరో ఇంప్లాంట్ల అమరిక 5
బ్రిటన్ ప్రధాని వచ్చే నెల భారత్ రాక 5
ముగిసిన నక్సల్స్ శకం
మారిన పరిస్థితుల్లో నక్సల్స్ అవసరం లేదు
సైబర్ నేరాలు, డ్రగ్స్ మాఫియాను ఉక్కు పాదంతో అణచి వేస్తాం: డిజిపి 3




శనివారం గద్వాల్ జిల్లా అలంపూర్‌లో జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి సతీమణి గీత, కూతురు నైమిశా, అల్లుడు సత్యనారాయణ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు


వాగ్దానాలను మర్చిపోరు..
మరయితే పాలసీ ప్రీమియంని ఎందుకు మర్చిపోవాలి?



ఎల్ఐసి ఆఫ్ ఇండియా సమర్పిస్తోంది వడ్డీలో రాయితీతో కూడిన స్పెషల్ రివైవల్ క్యాంపెయిన్

18/08/2025 నుండి 17/10/2025 వరకు

త్వరపడండి! ఈ అవకాశం పోగొట్టుకోవద్దు.

మీ బీమా సురక్షతని తిరిగి తెచ్చుకునే మరియు దాని ప్రయోజనాన్ని నిరంతరంగా పొందుతూ ఉండేందుకు అవకాశం

| మొత్తం చెల్లించవలసిన ప్రీమియం | వడ్డీలో రాయితీ % | రాయితీలో గరిష్ట పరిమితి* |
|---|---|---|
| ₹1,00,000 వరకు | 30% | ₹3000 |
| 1,00,001 నుండి 3,00,000 వరకు | 30% | ₹4000 |
| 3,00,001 కన్నా ఎక్కువ | 30% | ₹5000 |

*షరతులు, నిబంధనలు వర్తిస్తాయి

ప్రీమియం బకాయి పడిన తేదీ నుండి 5 సంవత్సరాలలోగా పాలసీ మళ్లీ రివైవ్ చేయవచ్చును.

దయచేసి, మీకు దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచి లేదా ఏజెంట్‌ని సంప్రదించండి, మాతో అనుసంధానమై ఉండండి. మీ పాలసీలో మీ మొబైల్ నంబరు, ఈమెయిల్, ఎన్ఈఎఫ్‌టి మరియు పాన్ నంబరు అప్‌డేట్ చెయ్యండి.

డౌన్ లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital

సందర్శించండి:licindia.in

కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

IRDAI Regn No.: 512

వివరాలకై, మీ ఏజెంటుని/ దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా మీ నగరం పేరుని 56767474కి SMS చెయ్యండి.

మమ్మల్ని ఇక్కడ అనుసరించండి LIC India Forever

మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పితమైన/మోసంతో కూడిన ఆఫర్ల గురించి జాగ్రత్తగా ఉండండి. ఐఆర్‌డిఏఐ, ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటనలు లేదా ప్రీమియంల పెట్టుబడి వంటి కార్యకలాపాలలో ప్రమేయం కల్పించుకోదు. అటువంటి కాల్స్ పొందున్న ప్రజలు పోలీసులకి ఫిర్యాదు చెయ్యాలని అభ్యర్థిస్తున్నాము. రిస్క్‌ఫ్యాక్టర్లు, షరతులు మరియు నిబంధనల గురించిన మరిన్ని వివరాలకై, ఒక అమ్మకాన్ని ముగించే ముందు దయచేసి సేల్స్ బ్రోచర్‌ను జాగ్రత్తగా చదవండి.

LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA

ప్రతి క్షణం మీకు తోడుగా


LIC / MI / 2025-26 / 15 / Tel


బోట్లతో ముంపు బాధితులను తరలిస్తున్న దృశ్యం


శనివారం హైదరాబాద్ ఎమ్జీబీఎస్ వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యం


చాదర్‌ఘాట్‌లో నీటమునిగిన ఇళ్లు

# మూసీ.. కళ్లెర్రజేసి!


చాద్‌ఘాట్ వద్ద మూసీలో పడిపోయిన లారీ

>> సాయంత్రం వరకు ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరద నీరు జంట జలాశయాలలోకి చేరింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట,హిమాయత్ జలాశయాల గేట్లు ఒకేసారి ఎత్తడంతో పెద్ద ఎత్తున వరద నీరు మూసీలోకి వచ్చింది. శుక్రవారం రాత్రి 8.గంటల ప్రాంతంలో హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు 11.ఎత్తి 21.వేల క్యూసెక్కుల నీటిని, గండిపేట జలాశయం గేట్లు 15.ఎత్తి 12.వేల క్యూసెక్కుల నీటిని ఒకేసారి 33.వేల క్యూసెక్కుల నీటిని మూసీ నదిలోకి వదిలిపెట్టారు. దీంతో మూసీనది మహోగ్రరూపం దాల్చింది. అడ్డు వచ్చిన బ్రిడ్జిలన్నింటిని ముంచెత్తుతూ, పరివాహకంలో వెలిసిన ఇళ్లు, దేవాలయాలు, దోభీఘాట్‌లు, స్మశాన వాటికలన్నింటిని తనలో కలిపేసుకుంది. అంతకంతకూ వరద నీరు పెరుగుతుండడంతో పరివాహక ప్రాంతాల్లోని ఇళ్లల్లో ఉండే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బికుబిక్కుమంటూ కాలం వెళ్లదీశారు. రాత్రంగా నిద్రపోకుండా జాగారం చేశారు. శనివారం వరుణ దేవుడు కరుణించడంతో జంట జలాశయాలలోకి వరద నీరు రావడం తగ్గిపోయింది. దీంతో అధికారులు క్రమంగా గేట్లను మూసివేస్తూ వచ్చారు. మూసీలోకి వచ్చే వరద నీరు 33.వేల క్యూసెక్కుల నుంచి శనివారం సాయంత్రానికి కేవలం 14.వేల క్యూసెక్కులకు పడిపోయింది. అంటే 19,వేల క్యూసెక్కుల నీరు తగ్గిపోయింది. దీంతో మూసీ పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**అన్నింటిని ముంచేసిన మూసీ నది**

శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 11.గంటల వరకు వరద ఉధృతి పెరుగడంతో మూసీ నది మహోగ్రరూపం దాల్చింది. అడ్డు వచ్చిన బ్రిడ్జిలు, ఇళ్లు, దేవాలయాలు, స్మశాన వాటికలు, దోభీఘాట్‌లు ఇలా అన్నింటిని ముంచెత్తింది. రాత్రి 9.గంటల నుంచి శనివారం తెల్లవారు ఝామున ఐదు గంటల వరకు మూసీలో ఏకంగా 33.వేల క్యూసెక్కుల నీరు ప్రవహించింది. దీంతో నార్సింగి ఔటర్ సర్వీసు రోడ్డు, ఎగ్జిట్ రోడ్డు, నార్సింగి-మంచిరేవుల బ్రిడ్జిలు రెండింటి పైనుంచి 4.అడుగుల ఎత్తు వరకు ప్రవహించింది. నార్సింగి పోలీసులు ఈ బ్రిడ్జిల వద్ద పికెట్లు ఏర్పాటు చేసి అటుగా వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అయినా వినకుండా నార్సింగి సర్వీసు రోడ్డులో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఓ ఆటో ట్రాలీ వెళ్లడంతో అందులో ఉన్న ముగ్గురు వరదలో కొట్టుకుపోయారు. పోలీసులు వెంటనే వారిని పట్టుకొని ఒడ్డుకు చేర్చారు. బాపూఘాట్ వద్ద ఈసీ,మూసీ రెండు నదులు కలిసి పారడంతో లంగర్‌హౌస్ సంఘం, అత్తాపూర్, మొఘల్కానాల, గిర్కాపల్లి, కార్వాన్, జియాగూడ ప్రాంతాలలో మూసీనది ఉప్పొంగి పారింది. లంగర్‌హౌస్, గిర్కాపల్లి, జియాగూడ ప్రాంతాలలోని పరివాహక ప్రజలు వరద నీరు ఇళ్లలోకి రావడంతో అల్లాడిపోయారు.

**శనివారం ఉదయం తగ్గిన వరద ఉధృతి**

శుక్రవారం ఉగ్రరూపం దాల్చిన మూసీనది శనివారం వరద నీరు తగ్గడంతో కొంత శాంతించింది. శుక్రవారం రాత్రి 9.గంటల ప్రాంతంలో గండిపేట వద్ద 15.గేట్లు 9.ఫీట్ల మేర ఎత్తి 12,660.క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదిలారు. అలాగే హిమాయత్ సాగర్ వద్ద 11.గేట్లు 6.ఫీట్ల మేర ఎత్తి 20,872 క్యూసెక్కుల నీటిని ఈసీ నదిలోకి వదిలిపెట్టారు. దీంతో 33.వేల క్యూసెక్కుల నీరు మూసీలో ప్రవహించి పాతబస్తీ ప్రజలను భయబ్రాంతులకు గురి చేసింది. శనివారం సాయంత్రం 4.గంటల సమయంలో గండిపేట వద్ద 11.గేట్లు 9.ఫీట్ల మేర ఎత్తి 9284.క్యూసెక్కుల నీటిని, హిమాయత్ సాగర్ వద్ద 4.గేట్లు 4.ఫీట్ల మేర ఎత్తి 5215.క్యూసెక్కుల నీటిని అంటే మొత్తం 14.వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. రాత్రితో పోలిస్తే 19.వేల క్యూసెక్కుల నీరు తగ్గిపోయింది. దీంతో మూసీ కాస్త శాంతించింది. వరద తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.


ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి పొన్నం, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి


ముసారంబాగ్‌లో వరద బాధితులతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

## వరద బాధితులకు డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా

### మూసీ ముంపు ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్ (మలక్ పేట), సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కొద్ది రోజుల నుంచి భారీ ఎత్తున కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మూసి నదిలో వరద నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. శుక్రవారం గేట్లను ఎత్తివేయడంతో మూసి నదిలో వరద నీటి ప్రవాహం తీవ్ర స్థాయిలో ఉండడంతో చాదర్ ఘాట్ మూసా నగర్ లో వరద నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. శుక్రవారం రాత్రి మూసా నగర్ తదితర ప్రాంతాలలోని స్థానిక ప్రజలను సమీపంలోని సహాయక శిబిరాలకు తరలించారు. దీంతో శనివారం అధికారులు డ్రోన్ల ద్వారా వారికి ఆహారం, తాగునీరు అందించారు. చాదర్ ఘాట్ కాజ్ వే పైనుంచి మూసి వరద నీరు పొంగి ప్రవహించడంతో కాజ్ వే పై భారీ కేట్లను ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేసి, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మలక్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల, అధికారులు విస్తృతంగా పర్యటించి సహాయక చర్యలను చేపట్టారు. అదేవిధంగా శనివారం ఉదయం మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల, హైడ్రా కమిషనర్ రంగనాథ్ , జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ అలీ ఇతర అధికారులు మూసి పరివాహక ప్రాంతాల వెంబడి చాదర్ ఘాట్,మూసా నగర్, శంకర్ నగర్, ముసారంబాగ్ తదితర ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఎమ్మెల్యే బలాల, హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్థానిక ప్రజలను పరామర్శించి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. మూసారంబాగ్ లో పర్యటించిన ఎమ్మెల్యే బలాల, హైడ్రా కమిషనర్ రంగనాథ్, కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు... మూసారాంబాగ్ మూసి బ్రిడ్జి వద్ద హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎమ్మెల్యే బలాల డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు అధికారులతో కలిసి మూసి నది ప్రవాహాన్ని, లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ అన్ని రకాల సహాయక చర్యలు చేపట్టామని, ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. దాదాపు 1000 మంది సిబ్బంది తో సహాయక చర్యలను చేపట్టడంతో పాటు నగరంలో మొత్తం 60 పైగా పునరవాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అన్ని విధాలుగా జాగ్రత్త చర్యలు తీసుకుం టున్నామని,డ్రోన్స్ ద్వారా ఆహార పదార్థాలను సమకూరుస్తున్నామని వివరించారు.

## భారీగా ఐపిఎస్‌ల బదలీలు

### హోం శాఖకు సి.వి ఆనంద్, సిటీ కొత్వాల్‌గా సజ్జన్నార్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బాస్‌గా శిఖా గోయల్, ఎసిబి చీఫ్‌గా చారు సిన్హా గ్రే హౌండ్స్‌కు అనిల్ కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీగా ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సర్కారు శనివారం నాడు ఆదేశాలు జారీ చేసింది. మొత్తం 23 మంది ఐపిఎస్ అధికారులు బదిలీ చేయగా ఇందులో సీనియర్ ఐపిఎస్ అధికారులతో పాటు ఎస్‌పి క్యాడర్ అధికారుల వరకు వున్నా రు. హోం శాఖ ప్రత్యేక కార్యదర్శిగా వున్న రవి గుప్తాను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డిజిగా నియమించగా ఆయన స్థానంలో సిటీ కొత్వాల్ ఆనం ద్‌ను బదిలీ చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్‌గా వున్న శిఖా గోయల్‌ను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌గా నియమించగా హోంగార్డుల విభాగం అదనపు డిజిగా వున్న స్వాతి లక్రాను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డిజిగా బదిలీ చేశారు. శాంతి భద్రతల అదనపు డిజిగా వున్న మహేష్ భగవత్‌కు పర స్నల్ విభాగం బాధ్యతలను అదనంగా అప్పగించారు. సిఐడి అదనపు డిజిగా వున్న చారుసిన్హాను ఎసిబి బాస్‌గా నియమించగా పర్సనల్ విభాగం అ దనపు డిజిగా వున్న అనిల్ కుమార్‌ను గ్రే హౌండ్స్‌కు బదిలీ చేశారు. ఆర్టీసీ ఎండిగా వున్న విశ్వనాథ్ చెన్నప్ప సజ్జన్నార్‌ను హైదరాబాద్ పోలీసు క మిషనర్‌గా నియమించగా ఎసిబి డైరక్టర్‌గా వున్న విజయ్ కుమార్‌ను నిఘా విభాగం బాస్‌గా బదిలీ చేశారు. ఫైర్ సర్వీస్ ఎండిగా వున్న నాగిరెడ్డిని ఆర్టీసీ ఎండిగా నియమించగా పౌర సరఫరాల కమిషనర్‌గా వున్న దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను మల్టీ జోన్ 2 అదనపు డిజిగా బదిలీ చేశారు. నగర అ దనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు)గా వున్న విక్రం సింగ్ మాన్‌ను ఫైర్ సర్వీస్ ఎండిగా నియమించగా గ్రే హౌండ్స్ అదనపు డిజిగా వున్న స్టీఫెన్ రవీంద్రను పౌర సరఫరాల కమిషనర్‌గా నియమించారు. సిఐడిలో ఐజిగా వున్న ఎం. శ్రీనివాసులును నగర అదనపు పోలీసు కమిషనర్ (సి ట్ అండ్ క్రైం)గా నియమించారు. ఇక్కడ వున్న విశ్వప్రసాద్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడుగా నియమితులవడంతో ఆ పోస్టు ఖాళీగా వుంది. మల్టీ జోన్ 6 డిఐజిగా వున్న తఫ్సీర్ ఇక్బాల్‌ను నగర పోలీసు విభాగం జాయింట్ పోలీసు కమిషనర్‌గా నియమించగా నగర పోలీసు వి భాగంలోని పశ్చిమ మండల డిసిపిగా వున్న విజయ్ కుమార్‌ను సిద్ధిపేట కమిషనర్‌గా బదిలీ చేశారు. నిఘా విభాగంలో ఎస్‌పిగా వున్న సింధూ శర్మ ఎసిబిలో నియమితులవగా మాదాపూర్ డిసిపిగా వున్న వినీత్‌ను నారాయణ్‌పేట్ ఎస్‌పిగా బదిలీ చేశారు. సిద్ధిపేట కమిషనర్‌గా వున్న అనురాధను ఎల్‌బి నగర్ డిసిపిగా నియమించగా రాచకొండలో వున్న ప్రవీణ్ కుమార్‌ను ఎసిబిలో బదిలీ చేశారు. నారాయణ్‌పేట్ ఎస్‌పిగా వున్న యోగేష్ గౌత ంను రాజేంద్రనగర్ డిసిపిగా నియమించగా అక్కడ వున్న చింతమనేని శ్రీనివాస్‌ను పశ్చిమ మండల డిసిపిగా బదిలీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న రితిరాజ్‌ను మాదాపూర్ డిసిసిగా నియమించారు.

## బొగ్గు కార్మికులకు దీపావళి బోనస్

### దేశ వ్యాప్తంగా 2.23 లక్షల మందికి చెల్లింపు: కోల్ ఇండియా

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** దీపావళి సందర్భంగా దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికులకు కోల్ ఇండియా యాజమాన్యం బోనస్‌ను ప్రకటించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్మికులకు 1.03 లక్షల రూపాయలను బోనస్ కింద చెల్లించనున్నట్లు వెల్లడించింది. బోనస్ చెల్లింపు విషయంపై కోల్కతాలో ఆరో కోల్ ఇండియా స్టాండరైజేషన్ కమిటీ (జెబీసీసీఐ) సమావేశం జరిగింది. బోనస్ కింద బొగ్గు గని కార్మికులకు 1.50 లక్షల రూపాయలు చెల్లించాలని కార్మిక సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేయగా రూ.98 వేలు చెల్లించేందుకు కోల్ ఇండియా యాజమాన్యం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను కార్మిక సంఘాలు తిరస్కరించడంతో చివరకు ఒక్కో కార్మికుడికి 1.03 లక్షల రూపాయలు చెల్లించేందుకు యాజమాన్యం ముందుకొచ్చింది. ఇక గత ఏడాది కన్నా ఈ సారి 9,250 రూపాయలు ఎక్కువ. గత ఏడాది బోనస్‌గా 93,750 రూపాయలు చెల్లించగా, ఈ సారి 9,250 రూపాయలు అదనంగా కలిపి చెల్లించనున్నారు. కోల్ ఇండియా చరిత్రలోనే బొగ్గు గని కార్మికులకు అందిన అతి ఎక్కువ బోనస్ ఇదే కావడం విశేషం. దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు కంపెనీల్లో సుమారు 2.23 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరంలో కనీసం 30 రోజులు పనిచేసిన ఉద్యోగులకు మాత్రమే ఈ బోనస్ అందుతుంది.

## వారం - వర్జ్యం

28-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.2.25
జ్యేష్ఠ రా.3.54
వర్జ్యం : సా.5.21-7.07
దు.సా.4.20-5.08
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**మిథునం:** బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాహ, ఉద్యోగయత్నాలు సాగిస్తారు.

**కర్కాటకం :** వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులకు స్థాన చలనం.

**సింహం:** దూర ప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకొంటారు. చర్చాగోష్టులలో పాల్గొంటారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురైనా అభివృద్ధికూడా అంతర్లీనంగా ఉంటుంది.

**వృశ్చికం:** సాంకేతిక, పరిశోధన విషయాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**ధనుస్సు:** పారిశ్రామిక, రాజకీయ రంగాలలోని వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

**కుంభం:** గృహ సంబంధమైన విషయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన మీ వారిలో రానివ్వకుండా జాగ్రత్త అవసరం.

**మీనం :** ఉన్నతాధికారులతో మాట్లాడే టప్పుడు సహనాన్ని, ఓర్పును వహించడం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జీవో ఎలా?

>> పరిమితి 67 శాతానికి చేరిందని, బీసీ రిజర్వేషన్లు 35 శాతం పెంచుతూ 2018లో జీవో ఇచ్చారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. 2018లో ఇచ్చిన జీవోను ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసిందని గుర్తుచేశారు. తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు 69 శాతానికి పెంచారు కదా? అని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టి రిజర్వేషన్ పెంచారని, ప్రస్తుతం అది సుప్రీంకోర్టు విచారణలో ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది హైకోర్టుకు ధర్మాసనానికి తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని 285ఏను సవరిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేశారని, అసెంబ్లీ తీర్మానం ప్రస్తుతం బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న అంశంపై జీవో ఎలా జారీ చేస్తారని హైకోర్టు అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించింది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంటే జీవో జారీ చేయొచ్చు అని ఏజీ కోర్టుకు తెలిపారు. అలా జీవో జారీ చేయొచ్చని ఏవైనా తీర్పులు ఉంటే చూపించాలని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నిర్ణయం చెప్పేందుకు తమకు రెండ్రోజుల సమయం కావాలని ఏజీ కోరగా న్యాయస్థానం అనుమతిచ్చింది. అక్టోబరు 6 వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉంటారా? అని తెలంగాణ ఎన్నికల కమిషన్ తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను అక్టోబరు 8కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

ఎన్నికల సంఘం సమావేశం : శనివారం మధ్యాహ్నం స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. రాష్ట్ర ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్(ఎస్ఈసీ) రాణికుముదినీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, అదనపు డీజీపీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎక్సైజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

**బిసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలనే వారి కుట్రలను సాగనివ్వం: జాజుల శ్రీనివాస్ గౌడ్**

హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 27: రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవాలనే వారి కుట్రలను సాగనివ్వబోమని బిసి సంక్షేమ సంఘం హెచ్చరించింది. బిసిలు ఎవరికి వ్యతిరేకం కాదని.. కానీ బిసిలకు వ్యతిరేకంగా వ్యహరించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా బిసిల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న హైకోర్టులో వేసిన పిటీషన్‌ను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కోర్టుల ద్వారా అడ్డుకోవాలని చూస్తున్నారని, బిసి రిజర్వేషన్లను అడ్డుకొని బిసిలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. బిసి రిజర్వేషన్ వ్యతిరేకుల కుట్రలను సాగనివ్వబోమన్నారు.

## ఎటిసిలో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్ నెలకు 2000

>> 65 ఏటీసీలే నిదర్శనం, రాష్ట్రంలో 65 ఎటీసీలను పూర్తి చేశామన్నారు. మరో 51 ఏటీసీలను మంజూరు చేశాం.. ఏడాదిలోగా 51 ఏటీసీల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నైపుణ్యం లేకపోతే సర్టిఫికెట్లు ఎందుకూ ఉపయోగపడవు, యువతకు నైపుణ్యం అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని, యువతకు నైపుణ్యంగా అందించాలని మా ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. సాంకేతిక నైపుణ్యంపై ఫోకస్ పెట్టండి. జర్మనీ, జపాన్ లు కూడా మన ముందు మోకరిల్లే రోజు వస్తుందని, చదువు ఒక్కటే మీ తలరాతను మారుస్తుంది. మీ తలరాతలు మారాలంటే అది మీ చేతుల్లోనే ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని ఉపయోగించుకోండి. సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోండి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి ఈ సమాజానికి పట్టిన చీడ, వ్యసనాలకు బానిస కాకకండి.. తల్లిదండ్రులకు బాధను మిగల్చకండి అని పిలుపునిచ్చారు. ఏటీసీలలలో చదువుకున్న విద్యార్థులకు ఆర్టీసీలో అప్రంటీస్ ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి సూచిస్తున్నట్లు తెలిపారు. ఏటీసీలలో చదివే విద్యార్థులకు ప్రతీ నెలా రూ.2 వేలు స్కాలర్ షిప్ అందిచేలా ఆర్థిక మంత్రిని ఒప్పించి ఇప్పించాలని మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మీ సోదరుడిగా మీ భవిష్యత్ కోసం మేం ప్రణాళికలు వేస్తున్నాం. మన యువతకు జపనీస్ నేర్పి అక్కడ ఉద్యోగ అవకాశాలను ఇచ్చేందుకు జపాన్ సిద్ధంగా ఉందన్నారు.. మనిషికి తెలివి, పని చేసే కమిట్మెంట్ ఉంటే చాలు ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం, మీ భవిష్యత్ కు పునాదులు వేస్తామన్నారు. ఎటిసి సెంటర్ల ప్రారంభ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్,కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీలో ఘోరం

>> పార్టీకేడర్‌లో ఒక్కసారిగా హుషారుపెరిగింది. దీనికితోడు విజయ్‌ప్రసంగానికి చప్పట్లు కొడుతూ కేరింతలు కొడుతున్న అభిమానులను కట్టడిచేయడం పోలీసులకు కూడా సాధ్యం కాలేదు. ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో ఊపిరాడక స్పృహ తప్పి చనిపోయినవారు 34 మందికిపైగా ఉన్నారు. మరో 50 మందికిపైగా తీవ్రగాయాలపాలయితే వారిని కరూర్‌లోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో 17 మంది మహిళలు కూడా ఉన్నట్లు తమిళనాడు ఆరోగ్యమంత్రి మా సుబ్రహ్మణియన్ చెప్పారు. వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణులు ఇతర ఆసుపత్రులనుంచి కరూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ పరిస్థితిపై వెంటనే స్పందించారు. ఆరోగ్యమంత్రిని వెంటనే కరూర్ వెళ్లాలని ఆదేశించారు. బాధితుల తరలింపులో సహాయకార్యక్రమాల్లో స్థానిక ప్రజలు ఆరోగ్యసిబ్బందికి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తిచేసారు. బాధితులకు అన్నివిధాలా సాయం అందిస్తామని ప్రకటించారు. సుబ్రహ్మణియన్‌తోపాటు వి సెంథిల్‌బాలాజీని కూడా కరూర్‌కువెళ్లాలని ఆదేశించారు. కరూర్ కలెక్టర్‌ను ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాల విద్యమంత్రి అన్బిల్ మహేష్ పొయ్యమోజికూడా కరూర్‌కువెళ్లమని స్టాలిన్ ఆదేశించడంతో వెంటనే ఆయన కూడా అక్కడకు చేరుకున్నారు. వెంటనే అక్కడ తక్షణ చర్యలు తీసుకుని పరిస్థితిని అదుపులోకి తేవాలని సీఎం అదనపు డిజిపికి సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిలు ఈ ప్రమాదం దిగ్భ్రాంతికి గురిచేసిం దని సంతాప సందేశాలు ఇచ్చారు. చికిత్సపొందుతున్న బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. వాస్తవానికి టివికె విజయ్ కరూర్‌కు మధ్యాహ్నామే రావాల్సి ఉంది. అయితే సుమారు ఆరుగంటలు ఆలశ్యంగా రాత్రి ఏడు గంటలకు వచ్చారు. విజయ్ చేరుకునేసరికే రోడ్‌షో కావడంతో 30 వేలమందికిపైగా వచ్చారు. తొక్కిసలాటజరిగి ఈ ఘోరం సంభవించింది. ఈసంఘటన జరిగిన వెంటనే విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసారు. ఈసంఘటనకు సంబంధించి విజయ్ బాధ్యులని తేల్చి కరూర్ పోలీసులు కేసునమోదుచేసారు. అలాగే కరూర్ ర్యాలీకి అనుమతి తీసుకున్న టివికె నేతలను కూడా అరెస్టులుచేసారు. పోలీసులు చేసిన పదేపదే హెచ్చరికలను కూడా నిర్వాహకులు పెడచెవినపెట్టారని పోలీసులు చెపుతున్నారు. బాధితులు, మృతులను తరలించేందుకు రెండు అంబులెన్సులు అక్కడికి వచ్చాయి. మరిన్ని వాహనాలు సంఘటన ప్రాంతానికి చేరుకోవడమే అత్యంత కష్టం అయింది. అభిమానులు ఆసాంతం విజయ్ ఉన్న వాహనాన్ని చేరుకోడానికి పెద్ద ఎత్తున తోపులాటకు దిగడంతోనే ఈఘోర విపత్తు సంభవించిందని ప్రాథమిక అంచనా. మృతుల సంఖ్య మరింతగాపెరగవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు.

**ప్రధానిమోడీ సంతాపం**

తమిళనాడులోని కరూర్‌లో సంభవించిన తొక్కిసలాట మృతులసంఘటనపై ప్రధానిమోడీ తీవ్ర విచారం వ్యక్తంచేసారు. జరిగినసంఘటన అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని ఆయన తమిళనాడు ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు.

**మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలపరిహారం**

కాగా ఈ తొక్కిసలాటలో మృతుల్లో ఒక్కొక్కరి కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని సీఎం స్టాలిన్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి లక్ష రూపాయలుచొప్పున ఆర్థికసాయం అందిస్తామని, క్షతగాత్రులకు కార్పొరేట్‌స్థాయి వైద్యచికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం స్టాలిన్ తెలిపారు.



## మొదలైన బిఎస్ఎన్ఎల్ 4-జి సేవలు

### ఝార్సుగూడలో నెట్‌వర్క్ ప్రారంభించిన ప్రధాని మోడీ

**భువనేశ్వర్, సెప్టెంబరు 27:** ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జి సేవలు దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. ఒడిశాలోని ఝార్సుగూడలో శనివారం ప్రధానిమోడీ దేశవ్యాప్త 4జి నెట్‌వర్క్‌ను ప్రారంభించారు. 97,500 మొబైల్ 4జి టవర్లు, 100శాతం 4జి సామరేషన్‌ప్రాజెక్టును మోడీ ప్రారంభించారు. సొంతశక్తితో నడిచేవిధంగా ఈ టవర్లను పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోసుమారు 37 వేల కోట్లతో నిర్మించారు. దేశీయంగానే టెలికాం పరికరాల ఉత్పత్తి, భారత్ లో తయారీతో డెన్మార్క్, స్వీడన్, దక్షిణకొరియా,చైనా వంటి దేశాల సరసన ఇండియా చేరింది. భారత్‌లో ఈనెట్‌వర్క్ క్లౌడ్ ఆధారితంగా ఉంటుంది. బిఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జి సేవలను 5జికి అప్‌గ్రేడ్‌చేస్తామని అధికారులు ప్రకటించారు. ఈ సౌకర్యంతో ఒడిశాలోని 2472 గ్రామాల్లో మారుమూల, గిరిజన, తీవ్రవాద ప్రభావితప్రాంతాల్లోని 26,700 గ్రామాలకు 4జి సేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రధాని చెపుతున్న డిజిటల్ ఇండియాకు ఇది ఒక పరివర్తనపూర్వక ముందడుగు అని అధికారులు వెల్లడించారు. సిల్వర్‌జుబ్లీ సందర్భంగా పాటిశీల్పప్రగతిని వివరిస్తూ ఒకచోటనుంచి పదిరోజులపాటు విభిన్న కార్యక్రమాలుచేపడుతున్నట్లు బిఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు.



గంజాయి సాగుచేస్తున్న రైతు అరెస్టు చేసిన దృశ్యం

## ఆదిలాబాద్‌లో గంజాయి సాగుచేస్తున్న రైతు అరెస్టు


**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా జుడుగూడ.. ఢాబోలి గ్రామ శివార్లలో గంజాయి సాగుచేస్తున్న రైతును జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఢాబోలి గ్రామానికి చెందిన ఆత్రం లక్ష్మణ్(55) అనే రైతు తన భూమిలో గంజాయి మొక్కలు సాగు చేస్తుం డగా దీనిపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం ఉద యం అతని వ్యవసాయ పొలం వద్దకు చేరుకుని గంజాయి పది గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అనంతరం నిందితుడిని జైనూర్ పోలీసులకు గంజాయి మొక్కలతోపాటు అప్పగించారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.

## ఒడిశాలో రూ.50 వేల కోట్ల పనులకు ప్రధాని మోడీ ప్రారంభోత్సవాలు

**ఝార్సుగూడ(ఒడిశా), సెప్టెంబరు 27:** ఒడిశా పర్యటనలో ప్రధానిమోడీ రూ.50 వేలకోట్లకుపైగా అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. టెలి కమ్యూనికేషన్స్, రైల్వేలు, ఉన్నతవిద్య, హెల్త్‌కేర్ నైపుణ్య అభివృద్ధి, గ్రామీణ పక్కా ఇళ్లపథకాలను ప్రారంభించారు. 11 వేలకోట్ల విలువైన మౌలిక వనరుల విస్తరణ ప్రాజెక్టులు ఎనిమిది ఐఐటిలు ప్రారంభించారు. తిరుపతి, పాలక్కడ్, భిలాయి, జమ్ము, ధార్వాడ్, జోధ్‌పూర్, పాట్నా, ఇండోర్‌లలో వీటిని ఏర్పాటుచేసారు. వచ్చే నాలుగేళ్లలో 12వేల సీట్లు అదనంగా ఈ ఐటిఐలలో పెరుగుతాయి. సంబల్‌పూర్ నగరంనుంచి సరళా వరకూ ఐదు కిలోమీటర్ల ఫ్లైఓవర్‌నిర్మాణానికి భూమిపూజచేసారు. 273కోట్లతో ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం అవుతుంది. అలాగే ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ ఉత్పత్తి( ఇఎస్‌డిఎం) పార్కును ఐఐటి భువనేశ్వర్‌తో కలిసి ఏర్పాటుచేసేందుకు ప్రాథమిక పనులు పూర్తిచేసారు. అలాగే బహుళ క్రమశిక్షణ విద్యాపరిశోధన అభివృద్ధి సాంకేతిక విద్యస్కీం 'మెరిట్'కింద 275 రాష్ట్ర ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ సంస్థలనున ప్రారంభించారు. ఒడిశా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు రెండోదశ పనులుప్రారంభించారు. 1979 కోట్లతో వరల్డ్ స్కిల్ సెంటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు మోడీ తెలిపారు. సంబల్‌పూర్, బెర్హంపూర్‌లలో వీటిని ఏర్పాటుచేస్తున్నారు. ఐదు ఐటిఐలను ఉత్కర్ష్ ఐటిఐలుగా అప్‌గ్రేడ్ చేసారు. 25 ఐటిఐలు ఎక్సెలెన్స్ కేంద్రాలుగా అభివృద్ధిచేస్తున్నారు. మొత్తం 130 ఉన్నత విద్యాకేంద్రాల్లో 90 కోట్లతో పిఎం వైఫై సౌకర్యాలను ఏర్పాటుచేసారు. 2.5 లక్షలమంది విద్యార్థులకుఉచిత డేటా లభిస్తుంది. బెర్హంపూర్‌లో మెడికల్‌కళాశాల అప్‌గ్రేడేషన్, ప్రపంచస్థాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా సంబల్‌పూర్ ఆసుపత్రిని 3 వేలకోట్లతో అభివృద్ధిచేస్తున్నారు. బెర్హంపూర్‌నుంచి గుజరాత్‌లోని ఉధ్నావరకూ అమృత్‌భార్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. 34 కిలోమీటర్ల కోరాపుట్ బైగూడ రైల్వేలైను డబ్లింగ్, 82 కిలోమీటర్ల మనబార్ కోరాపుట్, గోరా పూర్‌సెక్షన్లలో రైల్వేలైన్ నిర్మాణాలకోసం 1400 కోట్లు కేటాయిం చారు. మొత్తం 97,500 4జి టెలికాం టవర్లు బిఎస్ఎన్ఎల్ స్వదేశీ టెక్నాలజీతోనే 37 వేల కోట్ల వ్యయంతో నిర్మించినవాటిని ప్రారంభించారు. అలాగే 50 వేలమంది లబ్దిదారులకు అంత్యోదయ గృహయోజన కింద పక్కా గృహాలు మంజూరు పత్రాలు అందించారు.

## అటార్నీజనరల్‌గా ఆర్ వెంకటరమణి పదవీకాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** సీనియర్ న్యాయవాది ఆర్ వెంకటరమణి మళ్లీ అటార్నీ జనరల్‌గా నియమితుల య్యారు. రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో బాధ్యతలు నిర్వర్తించను న్నారు. ఆర్ వెంకటరమణిని అటార్నీ జనరల్‌గా నియమించేందుకు రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేసినట్లు న్యాయశాఖ పేర్కొన్నది. అక్టోబర్ ఒకటో తేదీ నుంచి ఆయన రెండేళ్ల పాటు అటార్నీ జనరల్‌గా పనిచేయనున్నారు. సెప్టెంబర్ 30వ తేదీన మూడేళ్ల పదవీ కాలం ముగియనున్నది. ఆర్ వెంకటరమణి వయసు 75



ఏళ్లు. సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ స్థానంలో వెంకటరమణి 2022, సెప్టెంబర్ 30వ తేదీన బాధ్యలు స్వీకరించారు. అటార్నీ జనరల్ అనేది రాజ్యాంగపరమైన హోదా. కేంద్ర క్యాబినెట్ పంపే ప్రతిపాదన ఆధారంగా రాష్ట్రపతి ఆ వ్యక్తిని నియమిస్తారు. దేశంలోని ఏ కోర్టులోనైనా హాజరయ్యే హక్కు అటార్నీ జనరల్‌కు ఉంటుంది. సుప్రీంకోర్టు, హైకోర్టులతో పాటు అనేక రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలకు ఆర్ వెంకటరమణి పనిచేశారు. న్యాయపరమైన అంశాల్లో అటార్నీ జనరల్ ప్రభుత్వానికి సలహా ఇస్తుంటారు. 1950, ఏప్రిల్ 13వ తేదీన పుదుచ్చేరిలో ఆయన జన్మించారు. 1977 జులైలో ఆయన తమిళనాడు బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ చేసుకున్నారు. 1979లో ఆయన సుప్రీంకోర్టులో ప్రాక్టీసు మొదలుపెట్టారు. 1997లో సుప్రీంకోర్టు ఆయన్ను సీనియర్ న్యాయవాదిగా నియమించింది. లా కమిషన్‌లో మాజీ సభ్యుడిగా చేశారు. రాజ్యాంగపరమైన చట్టంలో ఆయన నిష్ణాతులు.

# ముగిసిన మావోయిస్టుల శకం

**మారిన పరిస్థితుల్లో నక్సల్స్ అవసరం లేదు**
**సైబర్ నేరాలు, డ్రగ్స్ మాఫియాను**
**ఉక్కుపాదంతో అణిచివేస్తాం**
**నూతన డిజిపి శివధర్‌రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మావోయిస్టుల శకం ముగిసిందని, మారిన పరిస్థితుల్లో వారి అవసరం లేదని నూతన డిజిపి బత్తుల శివధర్‌రెడ్డి తెలిపారు. గతంలో వున్న పరిస్థితులకు ప్రస్తుత కాలానికి చాలా తేడా వచ్చిందని, ప్రజల అవసరాలను ప్రభుత్వం తీరుస్తోందని, ఈ క్రమంలో నక్సలైట్లు ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలవడం ఉత్తమని ఆయన అభిప్రాయ పడ్డారు. నిఘా విభాగం డిజిగా ఉన్న శివధర్ రెడ్డిని ప్రభుత్వం కొత్త డిజిపిగా శుక్రవారం రాత్రి నియమించడం తెలిసిందే. శనివారం ఉదయం ఆయన తనను కలిసిన కొందరు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. తాను తెలంగాణ వాస్తవ్యుడినని, ఈ ప్రాంతం గురించి తనకు పూర్తిగా పట్టు వుందని ఆయన తెలిపారు. నక్సలైట్ల సమస్య తెలంగాణలో లేదని, పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, మహా రాష్ట్రల్లో కొంతమేర వుందని, అయితే ఇది రాష్ట్రంలో పెద్దగా ప్రభావం చూపేది కాదని ఆయన పేర్కొన్నారు. కొత్త డిజిపిగా అందరిని సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. తనపై నమ్మకం వుంచి డిజిపి పదవి ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డితోపాటు ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

పోలీ సు శాఖ ప్రతిష్ట పెంచేలా పనిచేస్తానని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో సమస్యగా మారిన సైబర్ నేరాలు, డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపు తామని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని కొత్త డిజిపి తెలిపారు. అయితే ఈ విషయంలో ప్రజల సహకారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల సహకారం వున్నప్పుడే సైబర్ నేరాలు, డ్రగ్స్ మాఫియాపై పోలీసులు విజయం సాధించగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పో లీసు స్టేషన్లకు సమస్యలతో వచ్చే వారికి సాంత్వన కలిగించడం పోలీసుల ధర్మమని, ఈ విషయంలో పోలీసులు కచ్చితంగా వుండేలా చేస్తానని ఆ యన తెలిపారు. పోలీసు శాఖలో అనేక సమస్యలు వున్నా వాటిని కలిసికట్టుగా పనిచేసే ఎదుర్కొం టామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాను పోలీసు ఉద్యోగంలో రావడానికి ఈ శాఖపై ప్రేమ వుండడం వల్లే జరిగిందని ఆయన తెలి పారు. న్యాయవాదిగా వున్న తాను పోలీసు యూనిఫాం ధరించేందుకు ఈ విభాగంలో వున్న ఇష్టం, ప్రేమ కారణమని శివధర్‌రెడ్డి తెలిపారు.

# వ్యాపారస్తులు జిఎస్టీ తగ్గించి వస్తువులను అమ్మాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** వ్యాపారస్తులు జీఎస్టీ తగ్గించి వస్తువులను విక్ర యించాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు.



స్వచ్ఛ్ ఆటోలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు

జీఎస్టీ తగ్గించడంతో అన్ని వస్తువుల ధరలు తగ్గి పేదలకు మేలు జరిగిందన్నారు. చేవెళ్ల పార్ల మెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బర్కత్‌పురలోని బిజెపి నగర కార్యాలయంలో చేపట్టిన స్వచ్ఛ్ ఆటోలను కేంద్ర మంత్రి ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ వ్యాపారస్తులు జీఎస్టీ తగ్గిం చిన ధరలు పెంచి విక్రయిస్తే తగిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. అమా యక ప్రజలు మోస పోవద్దని జీఎస్టీ తగ్గించిన వస్తువులను విక్రయిం చాలని సూచించారు. వ్యాపారస్తులను అడిగి కొనుగోలు చేసుకోవాలని అన్నారు. జీఎస్టీతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టా యని, అన్ని రకాల వస్తు వుల ధరలు తగ్గాయని, దీంతో ప్రజలకు కొను గోలు శక్తి పెరిగి మేలు జరుగుతోందని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్లను శుభ్రం చేయడానికి క్లీనింగ్ మి షన్ల ఆటోలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మిషన్ల వల్ల టాయిలెట్లు శుభ్రం చేసి విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందని, వారు రోగాల బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవచ్చని అన్నారు.

చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ టాయిలెట్ల క్లీనింగ్ మిషన్ల వల్ల విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని 700 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ఇప్పటికే 20 క్లీనింగ్ ఆటోలు టాయిలెట్ల శుభ్రం చేస్తున్నాయని కొత్తగా మరో 11 ఆటోలను ఏర్పాటు చేశామని ప్రతి రోజు 480 పాఠశాలల్లో టాయిలెట్ల క్లీనింగ్ జరుగుతుం దన్నారు. విద్యార్థులకు ఉత్తమమైన విద్య అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతంరావు, ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి, మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు సి.నంద కిషోర్ యాదవ్, ఏడెల్లి అజయ్ కుమార్, శ్యామ్‌రాజ్, సి.వినోద్ యాదవ్, ఎక్కాల నందు, కన్నా, ప్రవీణ్, యశ్వంత్, పార్టీ నేతలు, కార్య కర్తలు పాల్గొన్నారు.

### తిరుపతి ఐఐటిని

# ప్రపంచస్థాయి క్యాంపస్‌గా తీర్చి దిద్దుదాం!

### రూ.2313కోట్లతో రెండవ పేజ్ భవనాలు

### వర్చువల్ విధానం ద్వారా ప్రధాని శంకుస్థాపన





రెండవ దశ పనులకు భూమి పూజ, జ్యోతి ప్రజ్వాలన చేస్తున్న కలెక్టర్, ఎంపి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** తిరుపతి పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న ఐఐటిని ప్రపంచ స్థాయి క్యాంపస్‌గా తీర్చి దిద్దాలని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. శనివారం న్యూఢిల్లీ నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రదాని రూ.2313కోట్ల రెండవ దశ భవనాలకు ఆయన శంకుస్థాపన చేసారు.పది సంవత్సరాల క్రితం తిరుపతి జిల్లాలో ఐఐటిని మంజూరు చేసారు. రెండవ దశ భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసారు. పదేళ్ళ ప్రస్తానంలో ఎన్నో విజయాలు సాధించిన తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిధులుగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ మద్దెల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ హాజరయ్యారు.వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమాలకు సంబంధించి డైరెక్టర్ ప్రొపెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తిరుపతి ఐఐటి అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిందని వివరించారు. రెండవదశ పనులకు రూ.2,313కోట్లు మంజూరు చేయగా ఇందులో భవన నిర్మాణాల కోసం రూ.1,243 కోట్లు కేటాయించామన్నారు. రూ.517కోట్లు పరికరాలు,ఫర్నిచర్ కోసం టెండర్లు పిలిచామన్నారు.ఈ సందర్భంగా ప్లానింగ్ మరియు ఇన్‌ఫ్రాక్చర్ డైరెక్టర్ డీన్ ప్రొఫేసర్ ఎ.మురళీకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాబోయే నిర్మాణానికి సంబంధించి వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ ఇదో అందమైన లోకంగా మారగలదన్నారు. భారత దేశంలోని ఐఐటిలో తిరుపతి మొదటి స్థానంలో నిలవటానికి కృషి చేస్తామన్నారు.

తిరుపతి జిల్లాకు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో ఇదో ఎపెద్ద విద్యాసంస్థయే కాకుండా పేరు ప్రతిష్టలకు నిలయంగా తీర్చి దిద్దాలని పిలుపు నిచ్చారు. అటు వంటి క్యాంపస్‌ను తీర్చి దిద్దటంలో డైరెక్టర్ సత్యనారాయణ చొరవను అభినందించారు.సెమి కండక్టర్లు,శక్తి నిల్వ వంటి రంగాలలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధనా కార్యాకపాలను తీర్చి దిద్దటంలో ఐఐటి చొరవను ఎంపి ప్రశంసించారు.ప్రాంతీయ పర్యవరణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే పరిష్కారాలను అందించటానికి సవాళ్ళను ఎదుర్కోవాల్సి ఉందని ఎంపి అభిప్రాయపడ్డారు.అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. వర్చువల్ విధానంలో తిరుపతిఐఐటిలో ంరెండవ దశ నిర్మాణ పనులకు వర్చువల్ విధానంలో ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేసిన సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఓ వైపు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఐఐటి ఓ వరం అన్నారు. పేస్ టూ పనులతో తిరుపతి ఐఐటి రూపు రేఖలు మారిపోతాయన్నారు.విద్యార్థులు,అధ్యాపకులు, విద్యావేత్తలు పరిశోధనలతో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రపంచ స్థాయి క్యాంపస్‌గా తీర్చిదిద్దటంలో డైరెక్టర్ సత్యన ారాయణ చొరవ కృషి ప్రశంసనీయం అన్నారు. ఈ అభివృద్ధి సమాజానికి ఎపెద్ద ముందడుగు అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఇన్‌చార్జి చీఫ్ ఇంజనీర్ బి.ఎస్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు ఏడుకొండలస్వామి గరుడసేవ - శనివారమే నిండిన కొండ

### రెండు లక్షల మంది భక్తులకు గ్యాలరీల్లో సౌకర్యం



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరీశుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాల కట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్ట మైనది గరుడవాహనసేవ. ఐదవరోజు రాత్రికి (నేడు)జరిగే అత్యంత కమనీయమైన ,ప్రాధా న్యత వున్న గరుడవాహనసేవకు టిటిడి అదనపు ఏర్పాట్లు చేసింది. నేటి సాయంత్రం 6.30 గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవు తుంది. ఈ వాహనసేవ విశిష్టతను దృష్టిలో వుంచుకుని రెండులక్షలమంది భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. దసరా సెలవులు కూడా రావడంతో శనివారం ఉద యానికి తిరుమలభక్తజనసంద్రంగా మారి పోయింది. పెరటాసి మాసం రెండవశనివారం కావడం,ఆదివారం గరుడసేవకోసం తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, కర్నాటక నుండి భారీగా భక్తులు తరలివస్తున్నారు. నేటి రాత్రి ఏర్పాట్లుపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఎస్పీ లంకెల సుబ్బ రాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సారి బ్రహ్మోత్సవాలకు అద నంగా ఈశాన్యంవైపు 8 వేలమంది భక్తులు కూర్చు నేలా గ్యాలరీ అందు బాటు లోకి వచ్చిందని, దక్షిణ వైపు రెండు వేల మంది భక్తు లుకు సౌకర్యం కల్పిస్తున్నా మన్నారు. గరుడ సేవలో మొత్తం 2.30లక్షల మంది గ్యాలరీ ల్లో కూర్చుని స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేప ట్టారు. నాలుగు మాఢ వీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందు బాటులో వున్నాయి. తిరుమలలో మొత్తం 38ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేశారు. ఉదయం 11గంటల నుండే భక్తులను అనుమతించి, 14 రకాల అన్నప్రసా దాలు, ఆహారపదార్థాలు నిరంత రాయంగా శ్రీవారిసేవకులతో అందించేలా అన్నీ సిద్ద మయ్యాయి. నిరంతరాయంగా భక్తులకు సాం బార న్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు తదితర అన్నప్రసాదాలు, తాగునీరు, నాలుగులక్షల మజ్జిగ ప్యాకెట్లు, కాఫీ, పాలు అందిస్తారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు ,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది సమన్వయంతో సేవలందించేలా సూచనలు చేశారు. 8లక్షలు లడ్డూలునిల్వచేసి భక్తులకు నేడు విక్రయించనున్నారు.



## ఎంజిబిఎస్ ప్రాంగణంలో నిలిచిన వరద నీరు

### బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసిన టిజిఎస్ఆర్టీసి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా రాష్ట్రంలో వరదలు ముంచెత్తుతున్నాయి. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి మూసీ నదికి భారీ వరద వచ్చింది. ఈ నేపథ్యంలో ఆసియాలోనే అతిపెద్ద బస్టాండ్‌గా పేరున్న మహాత్మాగాంధీ బస్ స్టేషన్(ఎంజిబిఎస్) ప్రాంగణంలో వరద నీరు చేరింది. దీంతో ఎంజిబిఎస్ బస్ స్టేషన్ నుంచి బస్సుల రాకపోకలను ఆర్టీసీ తాత్కాలికంగా నిలిపివేసింది. ఎంజిబిఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి నడుపుతున్నట్టు సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జూబ్లీ బస్టాండ్(జెబిఎస్) నుంచి నడుస్తాయని.. అలాగే వరంగల్, హన్మకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్తున్నాయని.. సూర్యాపేట, నల్లగొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్ నుంచి నడుస్తున్నాయని సంస్థ ప్రకటించింది. మహబూబ్‌నగర్, కర్నూల్, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయని ఆర్‌టిసి అధికారులు ప్రకటించారు. మూసీ వరదనీరు చేరిన నేపథ్యంలో ఎంజీబీఎస్‌కు ప్రయాణికులు ఎవరూ రావొద్దని టీజీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది. ఎంబీజీఎస్ నుంచి నడిచే బస్సులను ఇతర ప్రాంతాల నుంచి తిప్పుతున్నా మని, ఆయా మార్గాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొంది. వివరాలకు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040 -69440000, 040-23450033 సంప్రదించాలని సూచించింది.

## రాష్ట్రంలో ధర వ్యత్యాస చెల్లింపు పథకం

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ధర వ్యత్యాస చెల్లింపు పథకం అమలు చేసేందుకు మార్కెటింగ్ శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ పథకాన్ని తొలుత ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్, నల్లగొండ జిల్లాల్లో అమలు చేయనుంది. కేంద్రం నిర్ణయించిన కనిష్ఠ మద్దతు ధర (ఎంఎస్పీ)కు, మార్కెట్ ధరలకు ఉన్న వ్యత్యాసాన్ని రైతులకు ప్రభుత్వం చెల్లించనుంది. ఇందుకోసం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ తన యంత్రాంగాన్ని సిద్ధం చేస్తోంది. కేంద్రం ధర నిర్ణయించి, రైతులు పండించిన పంటలను దళారుల దోపిడీ నుంచి రక్షించే ఉద్దేశంతో రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించింది. ప్రైవేట్ వ్యాపారి కొనుగోలు చేసిన సరుకుకు, ఎంఎస్పీకి ఉన్న తేడాను ప్రభుత్వం రైతుకు చెల్లిస్తుంది. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలంటే రైతులు విధిగా రిజిస్టర్ చేసుకోవాలి. వేస్తున్న పంట, ఎన్ని క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉన్నది? ఎప్పటిలోగా పంట చేతికి వస్తుంది? వంటి వివరాలను రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. వాటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. పంట చేతికొచ్చాక నోటిఫైడ్ మార్కెట్‌లో రైతులు తమ పంటను అమ్ముకోవాల్సి ఉంటుంది. నోటిఫైడ్ మార్కెట్‌లో నిర్దేశిత వ్యాపారి రైతు అమ్మిన పత్తికి సొమ్ము చెల్లిస్తాడు. రైతుకు ఆ వ్యాపారి చెల్లించిన ధరకు, ఆ సీజన్ ఎంఎస్పీకి నిర్దేశిత సగటు లేదా మాడల్ ధరకు మధ్య ఉన్న తేడాను ప్రభుత్వం రైతులకు వారివారి బ్యాంకు ఖాతాల్లో వేస్తుంది.

## గరుడసేవకు చెన్నై గొడుగులు

### ఏడుకొండలస్వామికి తొమ్మిది గొడుగులు అందజేత

**తిరుమల,సెప్టెంబర్ 27 ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో నేటి(ఆదివారం)రాత్రికి జరిగే గరుడవాహనసేవకు అలంకరించేందుకు గొడుగులు చేరాయి. శనివారం ఉదయం తొమ్మిది గొడుగు లను చెన్నైకి చెందిన హిందూ ధర్మార్థ సమితి నిర్వాహకులు టిటిడి ఆలయ అధికారులకు అందజేశారు. ప్రతి ఏటా సాంప్రదాయాన్ని పాటిస్తూ తమిళనాడు చెన్నై నుండి గరుడసేవకు గొడుగులు అందించడం జరుగుతుంది. చెన్నై హిందూ ధర్మార్థసమితి ట్రస్టీ ఆర్‌ఆర్ గోపాల్‌జీ ,సమితి వ్యవస్థాపకుడు వేదాంతం, భక్తబృందంతో కలసి కాలినడకన శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠం వద్దకు చేరుకున్న చెన్నై గొడుగులకు టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ ,పూజలుచేసి స్వీకరించారు. బేడిఆంజనేయస్వామి ఆలయంవద్దనుంచి ఈ గొడుగులను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్‌కు అందజేశారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ప్రదర్శనగా తీసుకువచ్చి ఆలయంలోనికి చేర్చారు. నేటి రాత్రి జరిగే గరుడసేవలో ఈ గొడుగులు అలంకరిస్తారు. కాగా చెన్నై గొడుగులను శుక్రవారం సాయంత్రం తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయానికి 2గొడుగులు సమర్పించారు. గత 18 సంవత్సరాలుగా వెంకన్నపై భక్తివిశ్వాసాలతో ఈ గొడుగులు సమర్పిస్తున్నామని గోపాల్‌జీ తెలిపారు.

## కల్పవృక్షంపై వైకుంఠవాసుడు



**తిరుమల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదించే కల్పవృక్షాన్ని వాహనంగా చేసుకుని కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మో త్సవాల్లో నాల్గవరోజు శనివారం ఉద యం ఊరేగాడు. రాజమన్నార్ అలం కారంలో మలయప్పస్వామి శ్రీదేవి భూదేవులతో కలసి ఉదయం కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించారు. వాహన మండపం వద్ద జీయరుస్వాముల వేదమంత్రోచ్ఛరణల నడుమ ,అర్చకులు కర్పూరహారతులిచ్చిన అనంతరం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరాడు. స్వామివారి వాహనంముందు భక్తులు గోవిందా...తిరుమలవాసా గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. క్షీరసాగరమధనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కలుగుతుంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా ,భక్తజన బృందాలు చెక్కభజనలు, జీయ్యం గార్ల గోష్టితో స్వామివారిని కీర్తించారు.ఈ వాహనసేవలో పెద్ద జీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి,దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నరేశ్, శాంతారాం, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆక్వా పరిశ్రమ!

ఆక్వా ఎగు మతుల్లో దేశంలోనే 70శాతం ఉత్పత్తులతో ఏపీ అగ్రస్థానంలో ఉండగా అందులో కూడా ఉభయ గోదావరి జిల్లాల రైతుల ద్వారానే ఆక్వాఉత్పత్తులు ఎగుమతు లు జరుగుతున్నాయని అంచనా. డాలర్ల సంపద దేశానికి, రాష్ట్రానికి తీసుకొస్తున్న ఆక్వా రంగాన్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా రైతులే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ కూడా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అంపశయ్య మీదకు వెళుతున్న ఆక్వా పరి శ్రమ నిలదొక్కుకోవాలంటే పటిష్టమైన జీవోల ద్వారా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేతల్లోనూ, మందు ల్లోనూ, ఎగుమతుల ప్రక్రియలోనూ సిండికేట్ వ్యవస్థ ను రూపుమాపితేనే ఆక్వా రైతులు బాగుంటా రని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



ట్రంప్ విధించిన సుంకాల బారి నుంచి ఆక్వా రైతులు బయటపడాలంటే ప్రభుత్వం చేయ దగ్గ విద్యుత్తు, మేత, మెడిసిన్లలో రాయితీలు వచ్చేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేనే ఆక్వా పరిశ్రమ ముందుకు వెళ్తుందని,అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాం క్షించిన లక్ష్యానికి చేరువ కాగలమని ఆశాభా వం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు సబ్సిడీ విషయంలో తాత్సారం చేయడం ఆక్వా రైతులకు ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వంలో తొలగించిన ఆక్వా విద్యుత్తు కనెక్షన్లను కూటమి ప్రభు త్వం తాత్సారం చేయకుండా వెంటనే పున రుద్ధరించాలి. అక్టోబర్ నెల నాటికి సబ్సిడీ వచ్చేలా చొరవచూపడంద్వారా ఆక్వా రైతులు కొంత వరకు ఉపశమనం పొందుతారు.

**వట్టికూటి గోవింద రావు**

ఇప్పటికే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రంగానికి ట్రంప్ సుంకాల దెబ్బతో మరింత అథఃపా తాళానికి వెళ్లేలా చేసింది. డాలర్ల పంటగా పేరుగాంచిన ఆక్వా పరిశ్రమ వరుస దెబ్బలతో కుదేలవుతోంది. విదేశీ ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి గా నిలబెట్టిన ఆక్వా పరిశ్రమ క్రమక్రమంగా అథఃపాతాళానికి జారుకునే పరిస్థితిలోకి వెళ్లిపోయే ప్రమాదంలో పడింది. రాష్ట్రంలో సుమారు 4.50లక్షల ఎకరాల్లో ఉన్న ఆక్వా పరి శ్రమ ఈసంక్షోభ పరిస్థితుల్లో రైతులు ఆక్వాకు దూరమవుతుం డగా ఏపీ ప్రభుత్వం పది లక్షల సాగువరకు విస్తరించాలన్న లక్ష్యం వరుస దెబ్బల ధాటికి అసలుకే ఎసరు వచ్చే పరిస్థితి లోకి వెళ్లిపోతోంది. ఓ పక్క సుంకాల దెబ్బ, మరోపక్క దళా రుల దోపిడీ, అన్నివైపులా చుట్టేస్తున్న తెగుళ్ల బెడద వెరసి ఇక మేము ఆక్వాసాగును ఇక చేయలేమంటూ రైతులు చేతు లెత్తేస్తున్నారు.ఏపీలో అధికారిక లెక్కల ప్రకారం 4.50 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోందని అంచనా. రాబోయే రోజుల్లో ఈ విస్తీర్ణాన్ని పదిలక్షల వరకు తీసుకెళ్లాలని ఇటీవలే విజయవాడలో నిర్వహించిన ఆక్వారైతుల సదస్సులో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అయితే ఆక్వారంగంలో ఉన్న సమస్యలన్నిటిపైనా కూటమి ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలను చూపాలని ఆయన కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చాక విదేశీ సుంకం అదనంగా 25 శాతం భారం పడింది. అయితే అది అమలు కాకుండానే ఆ మాటను ఆధారంగా చేసుకున్న ఎక్స్‌పోర్టర్లు టన్నుకు రూ.30 వేల నుంచి రూ. 40 వేలు తగ్గించి వందల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని, రైతుల కష్టం రైతులకు దక్కకుండా చేస్తు న్నారని ఆక్వా రైతులు వాపోతున్నారు. కేంద్రంలో మూడో సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సీడ్‌కు సంబంధించిన మేత మీద విదేశీ సుంకం పూర్తిగా తొలగించినప్పటికీ టన్నుకు రూ. 25వేలు నుంచి రూ.30వేలు తగ్గించాల్సి ఉన్నా అది అమలు కాకపోగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో రైతులు అపార నష్టాన్ని చవిచూస్తున్నారంటున్నారు. విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విషయంలో తెలంగాణా ప్రభుత్వంతో పోల్చుకుంటే ఏపీలో అత్యధికంగా 60శాతం ఎక్కవ డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ఆక్వా చెరువులకు ఎక్కవుగా 100 కేవీఏ, 63కేవీఏ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ల విషయం లో ఇది భారీ తేడా కనపడుతుండగా ఈ లోపాన్ని రైతులు ఎత్తి చూపిస్తున్నారు. మొత్తం మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధిని కల్పిస్తోన్న ఆక్వారంగానికి ఒక్క



విద్యుత్తు సరఫరాలో రాయితీ తప్ప మరింకేమీ ఒరిగిందేమీ లేదని ఆక్వా రైతులు పెదవి విరుస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. నేటికీ క్రమబద్ధీకరించని రాయితీ విద్యుత్తు కారణంగా ఆక్వా రంగం సమస్యలను ఎదుర్కొంటోంది. వైసీపీ ప్రభుత్వంఆఖరి ఏడాదిలో ఒక్కసారిగా రాష్ట్రంలో సుమారు 12 వేల విద్యుత్తు కనెక్షన్లు వివిధకారణాలను చూపించి తొలగించింది. గత ప్రభు త్వంలో తొలగించిన విద్యుత్తు కనెక్షన్లను కూటమి ప్రభుత్వం వచ్చినవెంటనే పునరుద్ధరిస్తామని హామీకూడా ఇచ్చింది.అయితే నేటికీ రాష్ట్రంలో సుమారు 12వేల కనెక్షన్లు సబ్సిడీను కోల్పో తున్న పరిస్థితిఉంది. దీంతో ఆక్వా సాగులో డీజిల్ కొనుగోలు వల్ల అదనపు భారం పడి రైతులు తీవ్రంగా నష్టపోయే పరి స్థితి తలెత్తుతుందని రైతులు వాపోతున్నారు. నాసిరకం సీడ్ నియంత్రించే నాథుడు లేకుండాపోయాడు. ఆక్వా పరిశ్రమకు ప్రధానమైన సీడ్ విషయంలో కూడా నాసిరకం సీడ్‌ను కొన్ని హేచరీలు రైతులకు అంటగడుతున్నాయని రైతులు ఆరోపిస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం సీడ్ మేత విషయంలో బ్రూడ్‌స్టాక్ పైనా, లోకిట్స్, సిష్టులు, తదితర రా మెటీరియల్ ఉత్పత్తు లపై కష్టమ్స్ తగ్గించినా సీడ్ ధరల్లో నియంత్రణ లేకపోవడం, నాసిరకం సీడ్ ఉత్పత్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవ డంతో ఆక్వా పరిశ్రమ తీవ్రనష్టాల్లోకి వెళుతుందంటున్నారు. ఆక్వారంగంలో కీలకంగా ఉండే సీడ్, ఫీడ్, భారీస్థాయిలో ఫామ్ ల్యాండ్స్, ఎక్స్‌పోర్టర్స్ ఇలా అనేక రంగాలను ఒక్కరే నిర్వర్తించడం వీరంతా సిండికేట్‌గా మారడంతో రైతులు గడ్డు పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వీటిని నియంత్రించే పరిస్థితి లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోతున్నా రు. దీనితో ఆక్వాపరిశ్రమ ఎదుర్కొంటున్న గడ్డుపరిస్థితి ఎదు ర్కొంటోంది. నేపథ్యంలో ఇప్పటికే 50శాతం ఎకరాల్లో రైతు లు సాగుకు దూరంగా ఉంటూ ట్యాంకులను ఖాళీగా ఉంచు తున్న దృశ్యాలు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి.ఆక్వా ఎగు మతుల్లో దేశంలోనే 70శాతం ఉత్పత్తులతో ఏపీ అగ్రస్థానం లో ఉండగా అందులో కూడా ఉభయ గోదావరి జిల్లాల రైతు ల ద్వారానే ఆక్వాఉత్పత్తులు ఎగుమతులు జరుగుతున్నాయని అంచనా. డాలర్ల సంపద దేశానికి, రాష్ట్రానికి తీసుకొస్తున్న ఆక్వా రంగాన్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా రైతులే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ కూడా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అంపశయ్య మీదకు వెళుతున్న ఆక్వా పరిశ్రమ నిలదొక్కుకోవాలంటే పటిష్టమైన జీవోల ద్వారా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేతల్లోనూ, మందు ల్లోనూ, ఎగుమతుల ప్రక్రియలోనూ సిండికేట్ వ్యవస్థను రూపుమాపితేనే ఆక్వా రైతులు బాగుంటారని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాల బారి నుంచి ఆక్వా రైతులు బయటపడాలంటే ప్రభుత్వం చేయదగ్గ విద్యుత్తు, మేత, మెడిసిన్లలో రాయితీలు వచ్చేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేనే ఆక్వా పరిశ్రమ ముందుకు వెళ్తుందని, అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన లక్ష్యానికి చేరువ కాగలమని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు సబ్సిడీ విషయంలో తాత్సారం చేయడం ఆక్వా రైతులకు ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వంలో తొలగించినఆక్వా విద్యుత్తు కనెక్షన్లను కూటమి ప్రభుత్వం తాత్సారం చేయకుం డా వెంటనే పునరుద్ధరించాలి. అక్టోబర్ నెల నాటికి సబ్సిడీ వచ్చేలా చొరవచూపడం ద్వారా ఆక్వా రైతులు కొంత వరకు ఉపశమనం పొందుతారు. దేశ సరిహద్దుల్లో చనిపోతామని తెలిసినా ఎలా దేశ రక్షణకోసం జవాను ముందుకు వెళతాడో నష్టం తప్పదని తెలిసినా ప్రస్తుత పరిస్థితుల్లో ఆక్వారైతులు ఆక్వారంగంలోనే కొనసాగుతున్నారు. అదేవిధంగా అనేక దేశా లకు ఆక్వా దిగుమతులు అవసరం ఉన్నాయి. ఒక్కొక్క దేశం లో ఒక్కొక్క వెరైటీ రొయ్యలను, చేపలను వినియోగిస్తుంటారు. ఆమేరకు ఆక్వా ఉత్ప త్తులను ప్రోత్సహించవలసి ఉంది. ప్రస్తు తం ఆంధ్రప్రదేశ్‌లో వెనామీ రంగంరొయ్యల ఉత్పత్తి అధికంగా ఉంది. దీనినే అమెరికాకు ఎగుమతి చేస్తున్నారు. ప్రపంచ విపణి అవ సరాలను దృష్టిలో ఉంచుకుని అక్వారంగం లో వేర్వేరు వంగడాలను ప్రోత్సహించాల్సి న అవసరం ఉంది. అదేవిధంగా ప్రస్తుతం రొయ్యలను, చేపలను ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి ఆధునిక పద్ధతులు అందుబాటు లో లేవు. ఫ్రీజింగ్‌వల్ల కొన్నిరోజులు మాత్ర మే రొయ్యలు, చేపలు తాజాదనాన్ని కోల్పో కుండా ఉంటాయి. దీనితో చెరువుల నుంచి వచ్చిన రొయ్యల ఉత్పత్తిని ఆఘమేఘాలపై ఎగుమతి చేయాల్సి వస్తోంది. ఏ మాత్రం ఆలస్యమైనా ఇక్కడ నుంచి వెళ్లిన నౌకలు సరుకు దిగుమతి చేయకుండా తిరిగి వెనక్కు వస్తుంటాయి. వేల కోట్ల రూపాయల విదేశీమారకాన్ని సాధిస్తున్న ఆక్వారంగాన్ని మరిం తగా అభివృద్ధిచేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. దశా బ్దాల తరబడిగా పాత విధానాలనే కొనసాగించడం వల్ల ఆశిం చిన మేరకు ఆక్వారంగం పురోగతి సాధించలేకపోతోంది.ఎన్నో ఏళ్లుగా కేవలం అమెరికా మార్కెట్ మీద మాత్రమే ఆధారపడి న ఎగుమతుల విధానాన్ని సవరించుకుని మన దేశం నుంచి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర దేశాలకు ఎగుమతులను చేసుకోగలిగే ప్రత్యామ్నాయ మార్కెట్ వెసులుబాటు ధోరణుల ను అనుసరించడం మరింత శ్రేయస్కరంగా ఉంటుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించాల్సిన అవసరముంది. దేశానికి విదేశీమారక ద్ర వ్యాన్ని ఆర్జించి పెడుతున్న ఆక్వారంగంపై ప్రభుత్వాలు చిన్న చూపుచూస్తుయని ఆక్వారైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ●

---

జమ్మూ కాశ్మీర్

# మండుతున్న 'మంచు' కొండ!

**ఎ.వి.వి ప్రసాద్**

ప్రశాంతమైన మంచుకొండల్లో ప్రమంటలు చెలరేగుతున్నాయి. సహజ సుందరమైన ప్రాంతంలో సమస్యల జ్వాలలు చుట్టుముడుతు న్నాయి. కాశ్మీర్ లోయ ఉగ్రవాద ఉద్రిక్తతలతో మరిగిపోతున్న కాలం లో కూడా చాలా ప్రశాంతంగా కని పించిన లడఖ్ ఇప్పుడు తీవ్ర సంక్షోభంతో అట్టు డుకుతోంది. అయితే ఇది హఠాత్తుగా జడలు విప్పిన భూతం కాదు. చాలా కాలం నుంచే అక్కడ స్వరాష్ట్ర ఆందోళనలు చాపకింద నీరులా సాగుతున్నాయి. అవి ఇప్పుడు హింసాత్మకం కావడమే విచారించాల్సిన అంశం. గత బుధ వారం (24, సెప్టెంబరు) హఠాత్తుగా చెలరేగిన హింసాకాండలో నలుగురు మరణించగా, కొన్ని డజన్లమంది తీవ్రంగా గాయపడడం మరింత విచారకరం.పర్యావరణ మేధావి సోనమ్‌వాంగ్చుక్ ను దీనంతటికీ బాధ్యునిగా భావించిన పోలీసు లు శుక్రవారం ఆయనను అరెస్టు చేసి గుర్తు తెలియని చోటుకు తరలించినట్లు సమాచారం. మరింత రక్తపాతం జరగకుండా లేహ్ జిల్లా వ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. పరిస్థితి అదుపు లోకి వచ్చినట్లు కనిపిస్తున్నా ఉద్రిక్తంగానే ఉంది. వాంగ్చుక్ అరెస్టు తొందరపాటు చర్యేననే అభి ప్రాయం అందరి నుండి వినిపిస్తోంది. దానివల్ల ఉద్రిక్తతలు తగ్గకపోగా పెరిగే అవకాశాలున్నాయి. గతంలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భాగంగా ఉన్న లడఖ్ 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 ని రద్దుచేసిన తర్వాత కేంద్రపాలిత ప్రాంతంగా మారింది. అంటే కేంద్రప్రభుత్వం కనుసన్నల్లోనే ఆ ప్రాంతంలో ఏ చర్య అయినా ఉంటుంది. జమ్మూకాశ్మీర్ (జెకె)తో పాటు లడఖ్‌కు కూడా రాష్ట్రహోదా ప్రకటించాలనే డిమాండ్ అప్పటి నుంచే ఉన్నా తాజాఘటనలతో దేశం ఒక్కసారి గా నివ్వెరపోయింది. పర్యావరణ మేధావిగాపలు అవార్డులు కూడా అందుకున్న సోనం వాంగ్చుక్ నాయకత్వంలో ఆందోళనలు మొదలైన మాట వాస్తవమే అయినా శాంతియుతంగా నిరా హార దీక్షలకే అవి పరిమితమయ్యాయి. కానీ ఇప్పుడు హింసాత్మకం కావడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు.ఇరుపక్షాలు ఒకరిపైఒకరు దాడులు జరు పుకోవడంతో బుధవారం పరిస్థితి పూర్తిగాఅదుపు తప్పిఘర్షణల్లో నలుగురు బలైపోవలసి వచ్చింది. యువత హింసను విడనాడాలనే వాంగ్చుక్ పిలుపునిచ్చారు. నిరసనకారులపైబాష్పవాయువు ప్రయోగించవద్దనీ, లాఠీచార్జి జరపవద్దనీపాలనా యంత్రాంగాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. హింసాకాండలో ప్రజలు ప్రాణాలు కోల్పోతే నిరా హార దీక్ష ఫలప్రదంకాదని కూడా ఆయన అన్నా రు.కానీ కొందరువ్యక్తులు 'జనరేషన్ జడ్'అంటూ నినాదాలు చేయడం, ఘర్షణలకు దిగడంతో పరి స్థితి చేయిదాటింది. నేపాల్‌లో ఇటీవలఅటువంటి ఆందోళనలు,హింసాకాండ



సోనమ్ వాంగ్చుక్

చెల రేగడంతో అటువంటి పరిస్థితే లడఖ్‌లోను తలె త్తిందనే ప్రచారంకొందరు చేశారు.కానీ నేపాల్‌లోని రాజకీయ సంక్షోభంవేరు, లడఖ్ ఆందోళనలు వేరు. ప్రత్యేక రాష్ట్రం కోసంగత మూడు నాలుగేళ్లుగా ప్రశాంతంగానే ఆందోళన లు జరుగుతున్నాయి. జాతుల మధ్య ఘర్షణల తో ఇంకా రావణ కాష్ఠంగానే ఉన్న మణిపూర్ కంటె భిన్నమైన పరిస్థితే లడఖ్‌లో ఉంది. కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన లడఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్‌ను శాంతియుతం గానే వారు ఇంతకాలం అడుగుతున్నారు. లడఖ్ లో ప్రధానంగా లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి) ప్రత్యేక రాష్ట్రడిమాండ్‌తో ఆందోళనలు కొనసాగి స్తోంది. రాష్ట్ర హోదా నిరాకరిస్తే జమ్మూ కాశ్మీర్ ప్రజల మనోభావాలు ఎలా ఉంటాయో లేహ్ పరిస్థితి చూసి కనువిప్పుకలగాలని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లావ్యాఖ్యా నించడం కూడా మంట లను ఎగదోసినట్లయింది. అయితే ఇక్కడ ఒక విషయం గమనించవలసి ఉంది. జెకెకు రాష్ట్ర హోదా ఇస్తామని కేంద్రంచెప్పింది కానీ లడఖ్‌కు ఇస్తామని ఎలాంటి వాగ్దా నం చేయలేదు. కేంద్ర పాలిత హోదా ఇవ్వడమే ఎక్కువనే అభిప్రాయం కూడా ఉంది. ఈ పరిణా మాలు కేంద్రానికి కొత్త తలనొప్పిని కలిగించేవిగానే ఉన్నాయి. నిజానికి ప్రత్యేక రాష్ట్ర డిమాండ్లు దేశంలోఇంకా చాలా చోట్ల ఉన్నాయి. త్రిపురలో 'టిప్రాలాండ్', అసోంలో బ్యారక్ వ్యాలీ,మహారాష్ట్ర లో విదర్భ, బీహార్‌లో మిథిల, ఇంకా మణిపూర్‌లో కొండ ప్రాంతంనుంచి ప్రత్యేకరాష్ట్ర డిమాండ్లు వినిపిస్తు న్నాయి. అందుకు స్థానిక కారణాలు వేర్వేరనే చెప్పాలి. పదిసంవత్సరాల క్రితంప్రత్యేక తెలం గాణ డిమాండ్‌తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలైన తర్వాత చాలారాష్ట్రాల నుంచి అటు వంటి డిమాడ్లు మొదలయ్యాయి. అయితే ఆ ఆందోళనలన్నీ చాలావరకు ప్రశాంతంగానే సాగు తున్నాయి. మణిపూర్ కథవేరు. అక్కడ జాతుల మధ్య ఘర్షణలతో హింసాకాండ పెల్లుబికింది కానీ ప్రత్యేక రాష్ట్రంకోసం కాదు.ఈశాన్య రాష్ట్రా లలోని కొన్ని ప్రాంతాలను 6వ షెడ్యూల్‌లో చేర్చి కొన్నిప్రత్యేక రక్షణలు, హక్కులు కల్పిస్తున్న ట్లుగా లడఖ్‌కు కూడా ప్రయోజనం చేకూర్చాలని ఎల్ఎంబి చాలాకాలం నుంచే కోరుతోంది. చైనా, పాక్‌సరిహద్దుల వద్దఉండడంతో ఆ రెండుదేశాల ప్రభావం కూడా లడఖ్‌పై కనిపిస్తూంటుంది.కానీ వాంగ్చుక్ ఉద్యమాన్ని రెచ్చ గొట్టిన దాఖలాలేవీ లేవు.మెగసెసే అవార్డుగ్రహీత కూడా అయిన ఆయన ఇంతకాలంశాంతియుతంగా ఆందోళనలు జరగాలనే సూచిస్తున్నారు.పరిస్థితి అదుపు తప్ప డానికి ఆయన కారణం కాకపోయినా, ఆయన అరెస్టుతో ఇప్పుడు మరింతగా పరిస్థితి అదుపు తప్పుతుందనే పరిశీలకులు భావిస్తున్నారు.లడఖ్ ను ఆరవ షెడ్యూలులో చేర్చడం వల్ల కేంద్రానికి వచ్చే నష్టం ఏదీఉండదు. కనీసం ఆ ప్రయోజన మైనా లడఖ్‌కు తొలుత కల్పిస్తే స్థానికులు కొంత శాంతించవచ్చు. కొన్ని మార్పులు జరిపినప్పుడు లాభనష్టాలు రెండూ సహజమే అయినా ప్రజల హక్కులకు నష్టంవాటిల్లితే ఆందోళనలు తప్పవని లడఖ్ కూడా నిరూపిస్తోంది. వాంగ్చుక్‌ను ఎక్కడ ఉంచారో, ఆయన తాజా పరిస్థితి ఏమిటో ప్రజ లకు తెలియవలసి ఉంది. కేంద్రం ఆ దిశగా చర్యలు తీసుకొని తిరిగి శాంతియుత పరిస్థితులు నెలకొనే వాతావరణం కల్పించవలసి ఉంది. ●

---

బ్రిటన్

# వలసల కట్టడికే 'డిజిటల్ ఐడి'

**గన్ని మోహన్**

అక్రమ వలసలను కట్టడి చేయాలనో లేక పెరిగిపోతున్న వలస దారుల జనాభాను హేతుబద్ధీకరించ డం కోసమో కాని బ్రిటన్ లేబర్‌పార్టీ ప్రధాని కీర్‌స్టార్మర్ డిజిటల్ ఐడి గుర్తింపు కార్డు వ్యవస్థను ప్రవేశపెడు తున్నారు. దీనివల్ల పౌరులకు విశిష్టప్రయోజనా లుంటాయని ప్రకటించారు. మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉండే ఈ ఐడి బ్రిటన్‌లో ఉద్యో గాలకు తప్పనిసరి అలాగే ఆరోగ్య, సంక్షేమ పథ కాల్లో ప్రభుత్వపరమైన సేవలుసులభంగా అందు కునేందుకు వీలువుతుందని స్టార్మర్ చెపుతున్నా రు. ఈ డిజిటల్ ఐడి అంటే ఇంచుమించుగా భారత్‌లో అమలులో ఉన్న ఆధార్ ఐడియేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.భారత్‌లో కూడా ఆధార్ భద్రత గోప్యతపై ఇప్పటికీ ఆందోళనలు ఉన్నట్లే బ్రిటన్‌లో కూడా పౌరుల నుంచి కలవర పాటు కనిపిస్తోంది. కేవలం బ్రిటన్ పౌరులకే కాకుండా బ్రిటన్‌లో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్న విదేశీయులకు కూడా ఈ డిజిటల్ కార్డు లభిస్తుంది. దీనివల్ల పన్నుల ఎగవేతను కూడా సులువుగా అరికట్టవచ్చన్నది ఆయన కీలక కసరత్తుల్లో ఒకటి. భారత్‌లో ఇదేవిధంగా ఆధార్‌పాన్ లింక్ ప్రతివ్యవస్థకు ఇప్పుడు అను సంధానమై ఉంది.దీనివల్ల అక్రమ లబ్ధిని పొంద డంకానీ, లేదా పన్నులు ఎగవేతకు పాల్పడటం వంటివి పూర్తిగా కట్టడి అయ్యాయి.ఇప్పుడు అదే బ్రిటన్ ఆర్థిక వ్యవస్థకు కూడా మూలం అవుతోం ది. ఈ గుర్తింపు సంఖ్య వల్ల చట్టబద్ధమైన వల సదారులు, పౌరులు తమ నివాసస్థితిని సులు వుగా రుజువు చేసుకోగలుగుతారు. డ్రైవింగ్ లైసె న్సులు, శిశుసంరక్షణ, సంక్షేమ పథకాలు వంటి సేవలకు దరఖాస్తు చేసుకోడం కూడా మరింత సులువవుతుంది. డిజిటల్ ఐడితో పన్ను రికార్డు లు కూడా క్రమబద్ధీకరిస్తారు.ఇది కేవలం వలసల కట్టడికే కాదని బ్రిటన్ పౌరుల ప్రయోజనాలను కూడా పరిరక్షించడంతోపాటు సులువుగా ప్రభు త్వలబ్ధి సమకూరుతుందని ఇది యుకె పౌరులకు గొప్ప అవకాశంగా లేబర్ పార్టీ అభివర్ణిస్తోంది. గతంలో కన్సర్వేటివ్స్ హయాంలో కూడా ఈ ఐడి స్కీం తీసుకువచ్చే ప్రతిపాదనలు తెచ్చారు. అయితే హౌస్ఆఫ్ కామన్స్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో వెనకడుగు వేసారు.ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యతో బ్రిటన్ మొత్తంగా ఆ వ్యక్తికి గుర్తింపు లభిస్తోంది. ఇది కేవలం ఆధార్ తరహా లోనే ఉంది కాబట్టి పౌరుల స్వేచ్ఛా జీవనానికి కొంత రక్షణ ఇస్తుందన్న భావన కూడా వలస జీవుల్లో ఉంది. నిజానికి బ్రిటన్ జనాభా 6.92 కోట్లు. ఇందులో స్కాట్ ల్యాండ్,వేల్స్, నార్తరన్ ఐర్లాండ్‌లు కూడా ఉం టాయి. అలాగే బ్రిటన్ మొత్తం వలస పౌరులు 68.50 లక్షలమంది వరకూ ఉన్నారు. వీరిలో 81 శాతం మంది ఐరోపా యేతర దేశాల వలస జీవులే. యుకెట, ఈ యూకు చెందనివారే వీరిలో ఉన్నారు.ఇక విదే శాల్లో జన్మించిన వారి జనాభా కూడా యుకెలో 9.3 మిలియన్ల వరకూ ఉంది.2023 జూన్ నాటి కి సుమారు 12.18లక్షల మంది వచ్చారు. అదే నెలచివరి నాటికి వీరితో



కీర్‌స్టార్మర్


కలుపుకుంటే 68.50లక్షలమంది వలస జీవులు న్నట్లు తేలింది.ఐరోపా జాతీయులు 1.22 లక్షల మంది ఉంటే బ్రిటన్ జాతీయులు కొత్తగా 60 వేలమంది వచ్చిచేరారు. ఏతావాతా చూస్తుంటే 2004 నుంచి 2023 వరకూ వలస జీవుల రాక 65శాతం పెరిగిందన్నది నిర్ధారణ అయిం ది. 2046నాటికి యుకె జనాభా మొత్తం వృద్ధి 77 మిలియన్లకు చేరుతుందని అంచనా. వీరిలో వలసజీవుల రాక కూడా 104శాతం వృద్ధి ఉం టుందని యుకె ప్రభుత్వం అంచనా వేసింది. ఈ జనాభా వృద్ధి ఎక్కువ ఇంగ్లండ్‌లోనే ఉంది. అదే నార్తరన్ ఐర్లాండ్, స్కాట్‌ల్యాండ్, వేల్స్‌ల లో కొంత తక్కువేనని సర్వేలు చెపుతున్నాయి. ఎక్కువగా ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసమే బ్రిటన్‌కు వస్తుంటారు. వీరుకాకుండా నైజీరియా, చైనా, పాకిస్థాన్‌ల నుంచి వస్తున్నవారు కూడా లేక పోలేదు. ఇప్పుడు యుద్ధం జరుగుతున్న ఉక్రెయిన్‌తోపాటు హాంకాంగ్‌నుంచి కూడా వస్తుం డటం గమనార్హం. ఈ వలసలను అరికట్టేందుకే గత ప్రభుత్వం కఠిన కార్యాచరణను అమలు చేసింది. అక్రమ ప్రవేశాలపై కఠిన చర్యలు తీసు కుంది. ఎన్నిచర్యలు తీసుకున్నప్పటికీ వలసలను కట్టడి చేయలేకపోతోంది.బ్రిటన్ జాతీయులుకాని వలసదారుల జనాభా బ్రిటన్‌లో మొత్తం 15 శాతం వరకూ ఉన్నారని అంచనా. ఈ వలస దారులు పెరుగుతున్నారన్న అక్కసుతోనే ఇప్పు డు ఐర్లాండ్‌లో కూడా భారతపౌరులపై దాడులు జరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెపుతున్న అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ నినాదంతోపాటు మేక్ అమెరికా గ్రేట్‌అగైన్ (మాగా)అన్నట్లుగా ఇప్పుడు ప్రపంచంలోని అన్ని దేశాలు కూడా వలసలకట్టడి లేదా క్రమబద్ధీకర ణకు నడుం బిగిస్తున్నాయి.ఇది కేవలం బ్రిటన్‌లో ఉన్న పౌరుల భద్రత కోసమేనని చెపుతున్నప్ప టికీ ప్రధాని కీర్‌స్టార్మర్ అసలు కార్యాచరణ అక్రమ వలసలను పూర్తిగా కట్టడి చేసే లక్ష్యం తోనేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఐరోపా కూటమి నుంచి వేరుపడిన తర్వాత బ్రిటన్ స్వ తంత్ర దేశంగా మారేందుకు అష్టకష్టాలు పడు తున్న సంగతి తెలిసిందే. జిడిపిని వృద్ధి చేసుకో వడంతోపాటు పెట్టుబడులను ఆకర్షించడం, పారి శ్రామికవృద్ధి, ఉత్పాదకత పెంపు,ప్రజలకు తక్కు వ పన్నులతో కూడిన సుపరిపాలన అందించే లక్ష్యాలు ఆదేశానికి పెను సవాళ్లుగానే ముందు న్నాయి. అందుకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు బ్రిటన్ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. వలసల కట్టడికే తెస్తున్నారన్న అపవాదును అధిగమించేం దుకు సంక్షేమం, నేరుగా ప్రభుత్వ పథకాల లబ్ధి అంటే భారత్‌లో అమలవుతున్న డిబిటి లాంటివి కొన్ని చేర్చారు. వీటన్నింటినీ అంచలంచెలుగా సాధించే అవకాశం ఉన్నప్పటికీ ముందు వలసల కట్టడి కోసమే ఈ డిజిటల్ గుర్తింపును తీసుకు వస్తున్నారన్నది బ్రిటన్ జాతీయులతోపాటు ప్రవా స బ్రిటన్‌పౌరుల్లోను బలంగా నాటుకుపోయింద న్నది జగమెరిగిన సత్యమే. అయితే ప్రధాని ఈ కార్యాచరణలో ఎంత మేరకు సక్సెస్ అవుతారన్నది వేచి చూడాలి. ●

---

# ఖనిజాలే దేశ భవిష్యత్తుకు ఆధారం


**డి జె మోహన రావు**

మన నిత్య జీవితంలో, ముఖ్యంగా ఆధునిక సాంకేతి కతలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న ఒక అద్భుత మైన ప్రపంచంలో క్లిష్టమైన లేదా కీలకమైన ఖనిజాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇవి భూమిపై అరుదుగా లభించే ఖనిజాలు. లిథియం, కోబాల్ట్, గ్రాఫైట్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటివి ఈ కోవలోకి వస్తాయి. వీటిని ఎందుకు కీలకం అంటారంటే ఇవి లేకపోతే మనం ఈరోజు ఉపయోగిస్తున్న ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెల్‌లు, బ్యాటరీల వంటి అధునా తన ఉత్పత్తులను తయారు చేయలేం. మన దేశం 2070 నాటికి కర్బన ఉద్గారాలను సున్నాకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు వేగంగా మారుతోంది. ఈ మార్పుకు ప్రధాన ఆధారం ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర శక్తి వ్యవస్థలు, శక్తిని నిల్వ చేసే బ్యాటరీలు. వీటన్నిటి తయారీకి కీలకమైన ఖనిజాలు అత్యవసరం. దేశ భద్రతకు అవసరమైన రక్షణ పరికరాల తయారీలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఒక విధంగా చెప్పాలంటే, ఈ ఖనిజాలు ఒక దేశం ఆర్థిక, సాంకేతిక, రక్షణ భవిష్యత్తుకు పునాది వంటివి. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఈ ఖనిజాల లభ్య త, సరఫరా చాలా కీలకం. దేశ ఆర్థిక వృద్ధి, సుస్థిరమైన భవిష్యత్తు, ప్రపంచ వేదికపై నాయకత్వం వహించాలంటే ఈ ఖనిజాల విషయంలో మనం స్వయం సమృద్ధి సాధిం చాల్సిన అవసరం ఉంది. ఇంతవరకు, మన దేశానికి అవస రమైన కీలక ఖనిజాలలో దాదాపు 90శాతం పైగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. కోబాల్ట్ కోసం కాంగో, లిథియం కోసం ఆస్ట్రేలియా, గ్రాఫైట్ కోసం చైనా వంటి దేశాలపై మనం ఎక్కువగా ఆధారపడుతున్నాం. ఈ దిగుమ తుల కోసం ప్రతి సంవత్సరం సుమారు 20,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చు అవుతోంది. ఈ విదేశీ దిగుమతులపై ఆధారపడటం వల్ల మనం రెండు పెద్ద సమస్యలను ఎదుర్కొంటున్నాం. మొదటిది ఈ ఖనిజాల ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో చాలా హెచ్చుతగ్గులకు లోనవుతాయి. దీనివల్ల మన దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతి కూల ప్రభావం పడుతుంది. రెండవది సరఫరా గొలుసులో ఏదైనా అంతరాయం ఏర్పడితే, మన పారిశ్రామిక ఉత్పత్తి ఆగిపోయే ప్రమాదం ఉంది. ఉదాహ రణకు ఒక దేశం ఈ ఖనిజాల ఎగు మతిని ఆపేస్తే, దీనిపై ఆధారపడే పరిశ్రమలు తీవ్రసంక్షోభంలో పడి పోతాయి. ఈ సమస్యలను పరిష్క రించడానికి, కేంద్ర ప్రభుత్వం జన వరి 29, 2025న 'నేషనల్ క్రిటి కల్ మినరల్స్ మిషన్'ను ప్రారంభిం చింది. ఈ మిషన్ గనుల మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తుంది. దీని ప్రధాన లక్ష్యం కీలక ఖనిజాల విష యంలో మనదేశాన్ని స్వయం సమృ ద్ధిగా మార్చడం. ఈ లక్ష్యాలను సాధించడానికి మిషన్ కోసం4,000 కోట్ల నిధులను కేటాయించారు. ఇది భవిష్యత్తులో అవసరాన్ని బట్టి మరింత పెరగవచ్చు. ఈ మిషన్ ప్రధాన లక్ష్యాలు కీలక ఖనిజాల కోసం దేశవ్యాప్తంగా అన్వేషణను వేగవంతం చేయడం, విదేశాలలో ఈ ఖనిజాలు పుష్కలం గా ఉన్న దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుని వాటిని దిగుమతి చేసుకునే మార్గాలను సులభతరం చేయడం. అలాగే ఈ ఖనిజాల శుద్ధి, పునరుపయోగం కోసం ఆధునిక సాంకేతి కతను అభివృద్ధి చేయడం.ఈ మిషన్‌ప్రారంభించ కపోతే అధునాతన టెక్నాలజీ ఉత్పత్తుల తయారీ ఆగిపోయేది. ఎలక్ట్రిక్ వాహనాల లక్ష్యాలు నెరవేరకపోయేవి. ఇది చివరికి దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీసేది. ఇంతకు ముందు, భారత ప్రభుత్వం అరుదైన ఖనిజాల కోసం ఒక విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నించింది.



***అంతర్జాతీయ పోటీని ఎదుర్కోవడానికి, భారత్ కీలక ఖనిజాలు సమృద్ధిగా ఉన్న దేశాలతో వ్యూహాత్మక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కబాల్)వంటి సంస్థలు ఈ ఒప్పందాల బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. స్వదేశంలోనే ఈ ఖనిజాల శుద్ధి, పునరుపయోగం కోసం పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. అంతేకాకుండా, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలను ఈ కృషిలో భాగస్వామ్యం చేస్తున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తీసు కుంటున్న ఈ చర్యలు మన దేశాన్ని భవిష్యత్తులో కీలకఖనిజాల విషయం లో స్వయం సమృద్ధిగా మార్చడానికి దోహదపడతాయి. ఇది మన ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తిని ఇవ్వడమే కాకుండా, దేశ భద్రతను కూడా బలోపేతం చేస్తుంది.***

కానీ అది నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ లాగా ఇంత సమగ్రమైనది కాదు. ఈ మిషన్ మొదటిసారిగా నిధులు, బాధ్యతలు, నిర్దిష్ట లక్ష్యాలతో ఒక ప్రణాళికను రూపొందిం చింది. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా, వాటిని చేరుకోవడంలో కొన్ని కీలకమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. అన్వేషణలో అధిక వ్యయం, సమయం ఒక ప్రధాన సవాలు. కీలకమైన ఖనిజాల నిల్వలను కనుగొ నడం చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఖనిజాలు భూమిలో చాలా లోతుగా, లేదామారుమూల ప్రాంతాల్లో ఉంటాయి. వాటిని గుర్తించడానికి అత్యాధునిక సాంకేతికత, ఉపగ్రహ చిత్రాలు, నిపుణులైన బృందాలు అవసరం. ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల పెట్టు బడులపై రాబడి ఆలస్యం అవుతుంది. మరొక సవాలు పర్యావరణ సమస్యలు. ఖనిజాల తవ్వకా లు, ముఖ్యంగా పెద్దఎత్తున జరిగేవి. పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించ వచ్చు. అడవులను నరికివేయడం, నదులు, భూగర్భ జలాలు కలుషితం కావడం, జీవ వైవిధ్యం దెబ్బతినడం వంటి సమ స్యలు తలెత్తుతాయి. పర్యావరణ అనుమతులు పొందడం చాలా కఠినమైన ప్రక్రియ, ఇది ప్రాజెక్టుల పురోగతిని ఆలస్యం చేస్తుంది. అలాగే అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న పోటీ కూడా ఒక అడ్డంకి. చైనా,అమెరికా వంటి దేశాలు ఇప్ప టికే ఈమార్కెట్‌లో బలంగా ఉన్నా యి. విదేశాలలో గనులను కొను గోలు చేయడానికి, లేదా వాటితో ఒప్పందాలు కుదు ర్చుకోవడానికి ఈ తీవ్రపోటీ ఒక ప్రధాన అడ్డంకి. చివరగా ఖనిజాలను భూమి నుంచి వెలికి తీయ డం, వాటిని శుద్ధి చేయడం, పాత ఎలక్ట్రానిక్ వస్తువుల నుంచి వాటిని తిరిగి పొందడానికి అత్యాధునిక సాంకేతికత అవ సరం. మన దేశంలో ఈ సాంకేతిక పరిజ్ఞానం ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉంది. ఈ సవాళ్లను అధిగమించ డానికి ప్రభుత్వం సమగ్ర వ్యూహాలను అనుసరిస్తోంది. అన్వేషణ, తవ్వకాలలో పెట్టుబడులను పెంచడానికి ప్రభుత్వం ప్రైవేట్ రంగ సంస్థలను ప్రోత్సహిస్తోంది. దీని కోసం గనుల వేలంలో పారదర్శకమైన విధానాలను ప్రవేశ పెట్టారు. పర్యావరణానికి నష్టం కలగకుండా ప్రభుత్వం కఠినమైన నిబంధనలను రూపొందించింది. అంతేకాకుండా, పర్యావరణ అనుకూలమైన 'తవ్వకం పద్ధతులు' అనుసరించే సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. అంతర్జాతీయ పోటీని ఎదుర్కోవడానికి, భారత్ కీలక ఖనిజాలు సమృద్ధిగా ఉన్న దేశాలతో వ్యూహాత్మక ఒప్పందాలు కుదుర్చుకుంటోం ది.ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కబాల్)వంటి సంస్థలు ఈ ఒప్పందాల బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. స్వదేశంలో నే ఈ ఖనిజాల శుద్ధి, పునరుపయోగం కోసం పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. అంతేకాకుండా, విశ్వవిద్యాలయాలు, పరిశోధ నా సంస్థలను ఈ కృషిలో భాగస్వామ్యం చేస్తున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు మన దేశాన్ని భవిష్యత్తులో కీలకఖనిజాల విషయం లో స్వయం సమృద్ధిగా మార్చడానికి దోహదపడతాయి. ఇది మన ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తిని ఇవ్వడమే కాకుండా, దేశ భద్రతను కూడా బలోపేతం చేస్తుంది. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు. ఇది మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక వ్యూహా త్మక ప్రణాళిక. ఈ మిషన్ విజయవంతమైతే, భారతదేశం కీలక ఖనిజాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించి, ప్రపంచ పటంలో ఒక శక్తివంతమైన దేశంగా నిలబడు తుంది. ఇది వికసిత భారత్ కలను సాకారం చేయడానికి వేసిన ఒక బలమైన అడుగు. ఈ ప్రయాణంలో ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా పని చేయడం చాలా అవసరం. ●



## పాల ఉత్పత్తి పెంచేందుకు రష్యా కొత్త టెక్నాలజీ

# ఆవుల మెదడులో న్యూరో ఇంప్లాంట్ల అమరిక

**మాస్కో, సెప్టెంబరు 27:** పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే లక్ష్యంతో రష్యాకు చెందిన 'నీరి' అనే సంస్థ సరికొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది. ఆవుల మెదడులో నేరుగా న్యూరో ఇంప్లాంట్లను (బ్రెయిన్ చిప్స్) అమర్చి, వాటి ద్వారా పాల దిగుబడిని నియంత్రించేందుకు ప్రయోగాలు ప్రారంభించింది. రష్యాలోని స్వెర్డ్‌లోవ్స్క్ ప్రాంతంలో ఇప్పటికే ఐదు ఆవులపై ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రక్రియలో, ఆవు తల వెనుక భాగంలో ఒక స్టిమ్యులేటర్‌ను అమర్చి, దాని నుంచి వచ్చే ఎలక్ట్రోడ్లను మెదడులోని కీలక భాగాలకు అనుసంధానిస్తారు. ఈ చిప్స్ ద్వారా విద్యుత్ సంకేతాలను పంపి ఆవుల ఆకలి, ఒత్తిడి, పునరుత్పత్తి వ్యవస్థలను నియంత్రించవచ్చని నీరీ సంస్థ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉదాహరణకు, ఒక ఆవుకు ఆకలి మందగిస్తే, ఈ సిస్టమ్ ద్వారా మెదడును ఉత్తేజపరిచి తిరిగి ఆకలి పెరిగేలా చేయవచ్చు. శస్త్రచికిత్స సమయంలో ఆవులు స్పృహలోనే ఉన్నాయని, ప్రక్రియ తర్వాత ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా తిరిగి తమ పనుల్లో నిమగ్నమయ్యాయని తెలింది.వేదించింది. పాడి పరిశ్రమలో ఉత్పత్తిని పెంచడానికి ఉన్న మార్గాలన్నీ ఇప్పటికే వాడుకలో ఉన్నాయని, తమ న్యూరోఇంప్లాంట్ టెక్నాలజీ ఈ రంగంలో ఒక విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని నీరీ ఇన్వెస్టర్ అలెక్సీ మరిజా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ టెక్నాలజీతో తమకు మార్కెట్లో బలమైన పోటీనిచ్చే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ చిప్స్‌ను మెరుగుపరిచే పనిలో ఉన్నామని, త్వరలోనే వీటిని వాణిజ్యపరంగా మార్కెట్లోకి విడుదల చేస్తామని కంపెనీ తెలిపింది. అయితే, నీరీ సంస్థ ప్రయోగాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్టెప్పీ అగ్రికల్చరల్ హోల్డింగ్ జనరల్ డైరెక్టర్ ఆంద్రీ నెదుజ్కో ఈ టెక్నాలజీని విమర్శించారు. ఈ ఇంప్లాంట్ల వల్ల జంతువుల ఆరోగ్యానికి అనవసరమైన ముప్పు వాటిల్లుతుందని, పైగా వీటి ధర చాలా ఎక్కువగా ఉండటం వల్ల లాభదాయకం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఈ విమర్శలను నీరీ సంస్థ తోసిపుచ్చింది. తమ ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గించే మార్గాలను ఇప్పటికే గుర్తించామని, ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ ఆపరేటింగ్ రూమ్‌లలో ఇంప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించింది.



# పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల పదవీ కాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం రెండేళ్లకు పొడిగించనుంది. బిల్లులు, విధాన విషయాలను మరింత క్షుణ్ణంగా, లోతుగా పరిశీలించేలా అధ్యయనం చేసేందుకు ప్రస్తుతమున్న ఏడాది పదవీకాలాన్ని రెండు సంవత్సరాలుకు పెంచాలని మోడీ ప్రభుత్వం పరిశీలిస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. ఆయా కమిటీల పదవీ కాలం ఈ నెలలో ముగుస్తున్నందున ఈ అంశాన్ని ప్రాధాన్యత ఏర్పడింది. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తన పార్టీతో విభేదాల నేపథ్యంలో మోడీ సర్కార్ చర్య రాజకీయంగా ప్రాధాన్యత సంతరించు కుంది. గత ఏడాది సెప్టెంబర్ 26న విదేశీ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ చైర్మన్ థరూర్ నియమితులైన విషయం తెలిసిందే. ప్రభుత్వ వర్గాల సమాచారం, చైర్మన్‌గా శశిథరూర్‌ను కొనసాగించడంతోపాటు, పదవీ కాలాన్ని రెండేళ్లకు పెంచనున్నారు. ప్రస్తుతం 24 స్టాండింగ్ కమిటీలున్నాయి. ఒక్కొక్క కమిటీలో 31 మంది సభ్యులు, వీరిలో లోక్‌సభ నుండి 21 మంది, రాజ్యసభ నుండి 10 మంది ఉన్నారు. ప్రతి కమిటీ ఒక నిర్దిష్ట మంత్రిత్వ శాఖ లేదా విభాగం కార్యకలాపాలు, బడ్జెట్‌లు, విధానాలను పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీలను లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ నామినేట్ చేస్తారు. అయితే రాజకీయ పార్టీల నుండి వచ్చిన నామినేషన్ల ఆధారంగా సభ్యులను ఎంపిక చేస్తారు. ప్రతి సంవత్సరం స్టాండింగ్ కమిటీలను పునర్నిర్మిస్తారు. ప్యానెల్స్‌లో కొత్త సభ్యుల ప్రవేశం తరచుగా కొనసాగింపుకు అంతరాయంకలిగిస్తుంది. ఇటువంటి సవాళ్ల దృష్ట్యా బిల్లులు,నివేదికలు,సమస్యల లోతైన పరిశీలనకు వీలుగా కమిటీ పదవీకాలాన్ని పొడి గించాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# మాది అంతా హైబ్రిడ్ పాలన.. ఆర్మీ, పౌర పాలన చెరిసగం

## రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు

**కరాచి, సెప్టెంబరు 27:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం, మానవ హక్కుల విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, తమ దేశంలోని పాలనా వ్యవస్థను గట్టిగా సమర్థించుకుంది. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా మాట్లాడుతూ తమ దేశంలో సైన్యం, పౌర ప్రభుత్వం కలిసి పనిచేసే 'హైబ్రిడ్ మోడల్' పాలనను సమర్థించారు. అంతేకాకుండా అమెరికా పాలనా వ్యవస్థను 'డీప్ స్టేట్' అంటూ విమర్శించారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీచీఫ్ ఆసిమ్‌మునీర్‌లో అమె రికాలో పర్యటించిన సందర్భంలో రక్షణ మంత్రి వ్యాఖ్యలుప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'పాకిస్థాన్‌లో సైన్యం, పౌర నాయకులు అధికా రాన్ని పంచుకుంటారు. కానీ అసలైన అధికారం సైన్యం చేతిలోనే ఉంటుంది కదా? రక్షణ మంత్రిగా మీరు ఆర్మీ చీఫ్‌కు జవాబుదారీగా ఉంటారు. మీ కంటే ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ శక్తిమంతుడు కాదా?' అని మీడియా ప్రతినిధి మెహదీ హసన్ సూటిగా ప్రశ్నించారు. ఈ వాదనను ఖ్వాజా ఆసిఫ్ తోసిపుచ్చారు. 'అలా ఏమీ లేదు. నేను రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన వాడిని' అని ఆయన బదులిచ్చారు. అమెరికాలో రక్షణ మంత్రి అక్కడి సైనిక జనరల్స్‌ను తొలగించే అధికారం కలిగి ఉంటారని, కానీ పాకిస్థాన్‌లో ఆ పరిస్థితి లేదని జర్నలిస్ట్ గుర్తు చేయగా అసిఫ్ ఘాటుగా స్పందించారు. "అమెరికాలో భిన్నమైన వ్యవస్థ ఉంది. దానిని 'డీప్ స్టేట్' అంటారు' అని ఆయన అన్నారు. పాకిస్థాన్‌లో అధికారం ఎవరి చేతిలో ఉందని పదేపదే ప్రశ్నించగా తమది 'హైబ్రిడ్' వ్యవస్థ అని అసిఫ్ సమాధానమిచ్చారు. దేశంలో నిర్ణయాలన్నీ ఏకాభిప్రాయంతోనే తీసుకుంటామని, ఒకరి మాటే చెల్లుబాటు కాదని ఆయన వివరించారు. దేశ ఆర్థిక, పాలనాపరమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ హైబ్రిడ్ విధానం ఒక ఆచరణాత్మక అవసరమని ఆయన గతంలోనూ అభిప్రాయపడ్డారు. దేశంలో సైన్యం ప్రభావం ఎక్కువగా కనిపించడానికి గత సైనిక పాలకులే కారణమని ఆయన పేర్కొన్నారు.

# ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టానికి ఎంట్రన్స్ విరుద్ధం



## సుప్రీం కోర్టును ఆశ్రయించిన 11 యేళ్ల బాలుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షల విధానాన్ని సవాలు చేస్తూ, ఓ 11 ఏళ్ల బాలుడు ఏకంగా సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీఎం శ్రీ పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంట్రన్స్ టెస్ట్‌లు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ జన్మేశ్ సాగర్ అనే విద్యార్థి సర్వోన్నత న్యాయ స్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. వివరాల్లోకి వెళితే, ఢిల్లీ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం శ్రీ పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పరీక్షలు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం2009 స్ఫూర్తికి విరుద్ధమని జన్మేశ్ తన పిటిషన్‌లో స్పష్టం చేశాడు. తాను 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నానని, జులై 23న ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు సెప్టెంబర్ 13న పరీక్ష కూడా రాశానని తెలిపాడు. అయితే, ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు ఎలాంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించరాదని విద్యాహక్కు చట్టం స్పష్టంగా చెబుతోందని పిటిషన్‌లో గుర్తుచేశాడు. ఈ ప్రవేశ పరీక్షల విధానం వల్ల పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేసి, పరీక్షలకు బదులుగా లాటరీ పద్ధతిలో ప్రవేశాలు కల్పించాలని కోరాడు. మరోవైపు, జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి 2020) ప్రకారం ఈ సీఎం శ్రీ పాఠశాలలను ప్రత్యేక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు దిల్లీ ప్రభుత్వం చెబుతోంది. అయినప్పటికీ, విద్యాహక్కు చట్టంలోని ప్రాథమిక నిబంధనలను ఈ పాఠశాలలు కూడా పాటించాల్సిందేనని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తున్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు త్వరలో విచారణ చేపట్టే అవకాశం ఉంది.

## గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేస్తున్నారా?

# ఈ పొరబాటు చేయొద్దు

**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** విదేశాల నుంచి వచ్చిన వారు అమెరికాలో శాశ్వత నివాసం పొందేందుకు గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటుంటారు. ఆ సమయంలో చేసే ఒక చిన్న పొరబాటు దరఖాస్తు తిరస్కరణకు దారి తీయొచ్చని అగ్రరాజ్య వలస సేవల విభాగం తాజాగా హెచ్చరిక చేసింది. అమెరికాలో శాశ్వత నివాసానికి ఉద్దేశించిన గ్రీన్‌కార్డు కోసం ఐ-485 దరఖాస్తును పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే అందులోని పార్ట్-9లో అడిగిన ప్రశ్నలకు చాలా మంది సమాధానాలు ఇవ్వడం లేదని వలసల విభాగం వెల్లడించింది. దాని వల్ల దరఖాస్తు తిరస్కరణకు గురికావచ్చని లేదా ఆ ప్రక్రియ ఆలస్యం కావొచ్చని హెచ్చరించింది. ఇమిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా యేటా 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డులను జారీచేసేందుకు వీలుంటుంది. గ్రీన్‌కార్డు పొందే ప్రక్రియలో ఐ-485 దరఖాస్తుకు ఆమోదం లభించడం అత్యంత కీలకమైనదిగా భావిస్తారు. ఒక కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. అలాగే చట్టపరంగా అమెరికాకు వచ్చామని నిరూపించే పత్రాలు, జనన ధ్రువీకరణ పత్రం, వైద్య పరీక్షల రికార్డులు సమర్పించాల్సి ఉంటుంది.




**అక్టోబరు 20 నుంచి గ్రీన్‌కార్డు టెస్టింగ్‌లో మార్పులు:** ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసలకు సంబంధించిన విధానాల్లో మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రీన్ కార్డులు పొందాలనుకునేవారిని పరీక్షించే ప్రక్రియలో మార్పులు ఉంటాయని, అక్టోబరు 20నుంచి అవి అమలులోకి వస్తాయని అమెరికా ప్రభుత్వం తాజాగా నోటిఫై చేసింది. కొన్ని అదనపు అంశాలను పరిగణనలోకి తీసుకోనుంది. 'అమెరికా విలువలను పూర్తిగా స్వీకరించేవారికి మాత్రమే గ్రీన్‌కార్డును కేటాయించాలన్నదే మా విధానం. దానిని నిర్ధారించేందుకే ఈ మార్పులు' అని యుఎస్‌సిఐఎస్ ప్రతినిధి వెల్లడించారు. యుఎస్ చరిత్ర, ప్రభుత్వం గురించి దరఖాస్తుదారుడి అవగాహనను పరీక్షిస్తారు. సరైన నైతిక ప్రవర్తన కలిగి ఉన్నారా? అని టెస్ట్ చేయనున్నారు. మొత్తం 20 ప్రశ్నల్లో 12 ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

## మరణించిన వ్యక్తుల ఖాతాల సెటిల్‌మెంట్

# 15రోజుల్లోపు చేయాల్సిందే..

## వాణిజ్యబ్యాంకులకు ఆర్బీఐ ఆదేశాలు




**ముంబయి, సెప్టెంబరు 27:** మరణించిన వారి ఖాతాలను 15 రోజుల్లోనే సెటిల్‌చేయాలని ఆర్‌బిఐ కొత్త ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుతం దేశంలోని వాణిజ్యబ్యాంకుల్లోను, ప్రైవేటు బ్యాంకుల్లోను మరణించిన వ్యక్తుల పేరిట ఉన్న ఖాతాల్లో సొమ్మును వారి వారసులుగా సూచించినవారికి లేదా సంరక్షకులకు తగిన ఆధారపత్రాలుచూపించి బదలాయించడం వస్తోంది. ఇపుడు అదే లావాదేవీని 15 రోజుల్లోపు పూర్తిచేయాలని సూచించింది. 15 లక్షలవరకూ ఉన్న డిపాజిట్లను వారి నామినీలకు సులువైన పద్ధతిలో బదలాయించాలి. సహకార బ్యాంకులకు అయితే ఈపరిమితిని రూ.5 లక్షలకు మాత్రమేనిర్ణయించింది. డిపాజిట్లు, సేవింగ్స్ ఖాతాలు, డిపాజిట్ లాకర్లు, సేఫ్ కస్టడీలో ఉన్న ఆభరణాలను నిర్దిష్టమైన మార్గదర్శకాలను అనుసరించి జాప్యం నివారిస్తూ బదిలీ చేయాలని సూచించింది. ఏకీకృత డాక్యుమెంటేషన్‌ను ఈసారి సూచించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంముగింపునుంచే ఈ సూత్రాలు అమలుకావాలనిసూచించింది. నామినీ లేకుండా ఉన్న డిపాజిట్లు సర్వైవర్‌షిప్ క్లాజ్ లేదా విల్లు, వంటివి కోర్టు ఆర్డర్లు లేని పక్షంలో బ్యాంకులు ఈక్లెయిమ్‌లను డెత్ సర్టిఫికేట్; క్లెయిమ్ వ్యక్తి అధీకృత గుర్తింపు తోపాటు ఇండెమ్నిటి బాండ్, ఇతర వారసులుంటే నిరభ్యంతర ధృవీకరణ పత్రాలు అందచేయాల్సి ఉంటుంది. వారసత్వ సర్టిఫికేట్ లేదా స్వతంత్ర వ్యక్తి డిక్లరేషన్ ఉండాలని సూచించింది. బ్యాంకులు థర్డ్‌పార్టీ స్యూరిటీ బాండ్లను ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించకూడదని సూచించింది. అన్ని డిపాజిట్లు అందుకున్న తర్వాత వాణిజ్య బ్యాంకులు,సహకార ప్రైవేటు బ్యాంకులు మొత్తం 15రోజుల్లోపు సెటిల్‌చేయాలని ఆదేశించింది. ఇక లాకర్లు, సేఫ్‌కస్టడీలో ఉన్న ఆభరణాలకు సంబంధించి బ్యాంకులు క్లెయిమ్‌చేసే వ్యక్తులను సంప్రదించి 15రోజుల్లోపు పరిష్కరించాలని సూచించింది. జాప్యం జరిగితే బ్యాంక్‌రేట్ ప్రకారం సాలీనా నాలుగుశాతం చొప్పున డిపాజిట్లకు చెల్లించాలి. రోజుకు ఐదువేల రూపాయలు లాకర్లు,సేఫ్‌కస్టడీ ఉత్పత్తులపైనా చెల్లించాలి. బ్యాంకులు 2026 మార్చి 31కంటే ముందే ఈ మార్గదర్శకాలు వెంటనే అమలుకు తీసుకురావాలనిసూచించింది.

# దక్షిణ అమెరికాకు రాహుల్ గాంధీ

## బ్రెజిల్, కొలంబియా దేశాలలో పర్యటన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ దక్షిణ అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఆయన నాలుగు దేశాలలోని రాజకీయ నాయకులు, యూనివర్శిటీ విద్యార్థులు, వ్యాపార దిగ్గజాలతో సమావేశం కానున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మీడియా వ్యవహారాల ఇన్‌చార్జి పవన్ ఖేరా తన 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు. కాంగ్రెస్ వర్గాల ప్రకారం, రాహుల్ గాంధీ బ్రెజిల్, కొలంబియాలో పర్యటిస్తారు. ఆయా ప్రాంతాల్లోని యూనివర్శిటీ విద్యార్థులతో సమావేశమవుతారు. ఆయా దేశాల అధ్యక్షులు, సీనియర్ నేతలతో భేటీ అయి, ప్రజాస్వామ్య, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం తదితర అంశాలపై చర్చించనున్నారు. అమెరికా సుంకాల నేపథ్యంలో భారత్ వాణిజ్యం, భాగస్వామ్యాల



ను వైవిధ్యపరచడానికి ప్రయత్నిస్తున్నందున అవకాశాలను అన్వేషించడానికి రాహుల్ గాంధీ పారిశ్రామిక వేత్తలతోనూ సమావేశం కానున్నారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. భారత్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే వాణిజ్యం, సాంకేతికత, పరస్పర సహకారం తదితర వాటికి రాహుల్ పర్యటన కొత్త మార్గాలను తెరుస్తుందని పార్టీ అభిప్రాయపడింది.

# మీ కంపెనీలో ఆమెను వెంటనే తీసేయండి..

## లీసా మొనాకోపై మైక్రోసాఫ్ట్‌కు ట్రంప్ ఆదేశం



**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఆ సంస్థలో గ్లోబల్ అఫైర్స్ హెడ్‌గా పనిచేస్తున్న లీసా మొనాకోను తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లీసా మొనాకో ఒక అవినీతి పరురాలని, ఆమె అమెరికా జాతీయ భద్రతకు పెను ముప్పు అని ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వం నుంచి మైక్రోసాఫ్ట్ కీలక కాంట్రాక్టులు పొందుతోంది. అలాంటి సంస్థలో ఉన్న లీసాకు అత్యంత సున్నితమైన సమాచారం అందుబాటులో ఉంటుంది. ఆమెను అస్సలు నమ్మలేమని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా, తాను ఇప్పటికే మొనాకోకు ఉన్న భద్రతా అనుమతులను రద్దు చేశానని, ప్రభుత్వ కార్యాలయాల్లోకి ఆమె ప్రవేశాన్ని నిషేధించానని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది మే నెలలోనే లీసా మొనాకో మైక్రోసాఫ్ట్‌లో చేరారు. అంతకు ముందు ఆమె జో బైడెన్ ప్రభుత్వంలో 39వ డిప్యూటీ అటార్నీ జనరల్‌గా అటార్నీ జనరల్ మెరిక్ గార్లాండ్ కింద పనిచేశారు. బైడెన్ యంత్రాంగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించడమే ప్రస్తుతం ట్రంప్ ఆగ్రహానికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# వలసలకట్టడికి బ్రిటన్‌లో కొత్త డిజిటల్ ఐడి స్కీం



**లండన్,సెప్టెంబరు 27:** యూకే ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ అక్రమ వలసలను అరికట్టడానికి కొత్తప్రక్రియను ప్రారంభిస్తున్నారు. జాతీయ పౌరులతో పాటు దేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఉచితంగా డిజిటల్ ఐడీ పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారు. ఈ కొత్త గుర్తింపు కార్డు ఫోన్లలో డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుంది. ఈచర్య అక్రమవలసలను అడ్డుకో వడంతోపాటు పన్ను పరిధిలోకిరాని ఆర్థిక కార్యకలాపాలు కూడా తగ్గిస్తుందని వెల్లడించింది. ఇది ఆరోగ్య, శిశు సంక్షేమ పథకాలతో పాటు ఇతర సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయనుంది. ఈఐడీని అన్నిసందర్భాల్లో చూపించాల్సిన అవసరంఉండదని స్పష్టం చేసింది.

# 'అనంత శస్త్ర' క్షిపణుల కొనుగోలుకు టెండర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పాకిస్తాన్, చైనా సరిహద్దుల వెంట రక్షణ స్వావలంబన, భద్రత పెంపుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే దిశగా భారత్ సైన్యం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనంత శస్త్ర ఉపరితలం నుండి గగనతలానికి (సర్ఫేస్ టు ఎయిర్) ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కోసం 56 రెజిమెంట్ల కొనుగోలుకు టెండర్ జారీ చేసింది. ఈ వ్యవస్థలు పాకిస్థాన్, చైనా సరిహద్దుల వద్ద వైమానిక రక్షణను మరింత బలోపేతం చేయనున్నాయి. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ 'అనంత శస్త్ర' క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేసింది. దీనిని కొనుగోలు చేసేందుకు సైన్యం ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)కు టెండర్ జారీ చేసినట్టు రక్షణ అధికారులు తెలిపారు. ఈ క్షిపణి వ్యవస్థను గతంలో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ వ్యవస్థగా పిలిచేవారని చెప్పారు. ఈ ప్రాజెక్టు దాదాపు రూ.30 వేల కోట్ల విలువ కలిగి ఉంటుంద న్నారు. భారత సైన్యంలోని ఆర్మీ, ఎయిర్ డిఫెన్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. గత మే నెలలో జరిగిన ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ కొనుగోలు మండలి ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపింది. ఆమోదం లభించిన తర్వాత, ఈ 'అనంత శస్త్ర' వ్యవస్థలు పాకిస్థాన్, చైనా సరిహద్దు ప్రాంతాల్లో మోహరించనున్నారు.

# వారాంతపు నాయకుడిని కాదు: ఉదయనిధి స్టాలిన్

**చెన్నై, సెప్టెంబరు 27:** తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తమిళ స్టార్ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్‌పై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. తానేమీ ఇతర నేతల్లా వారాంతపు రాజకీయ నాయకుడిని కాదంటూ విజయ్‌ని ఉద్దేశిస్తూ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. కాగా విజయ్ ప్రతి శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేను వారంలో దాదాపు ఐదు రోజులు అధికారిక పర్యటనలతో బిజీగా ఉంటాను. ఆదివారాల్లో కూడా పర్యటిస్తాను. కొందరిలా శనివారాల్లో మాత్రమే బయటకు వచ్చే నాయకుడిని కాదని అన్నారు.



## సంక్షిప్తంగా..

### బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ వచ్చేనెల భారత్ రాక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ వచ్చే నెల రెండో వారంలో భారత్‌లో తన తొలి అధికారిక పర్యటన చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ యేడాది జూలైలో రెండు దేశాలు చారిత్రాత్మక సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం (సెటా)పై సంతకం చేసిన తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. మూడేళ్లకుపైగా చర్చలు సాగిన దరిమిలా కుదిరిన ఈ ఒప్పందంలో భారత్-యుకె మధ్య ద్వైపా క్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 120 అమెరికా బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పందం 2026 నుంచి అమలులోకి వస్తుందని భావిస్తున్నారు. బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ తన పర్యటనలో ప్రధాని మోడీతో వాణిజ్యం, సాంకేతిక, రక్షణ రంగాలపై చర్చించనున్నారు. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఇరు దేశాలు ముందడుగు వేస్తున్నాయి.

### అరాచకాలకు పాల్పడితే ఉపేక్షించం: సిఎం యోగి

**లక్నో, సెప్టెంబరు 27 :** ఉత్తరప్రదేశ్‌లో పలువురు 'ఐ లవ్ మహమ్మద్' ఆందోళనల పేరుతో హింసాత్మక ఘటనలకు పాల్పడుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరాచకాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని పరోక్ష హెచ్చరికలు చేశారు. తాము అందరినీ గౌరవిస్తామని, కానీ అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోమని వార్నింగ్ ఇచ్చారు. అరాచకం ఆమోదయోగ్యం కాదు. మేం అందరినీ గౌరవిస్తాం. మేం అందరికీ భద్రత కల్పిస్తాం. కానీ కొందరు భద్రతకు భంగం కలిగించే సాహసం చేస్తున్నారు. అమాయక పౌరులపై దాడులకు



పాల్పడుతున్నారు. అలాంటి వారిపై రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా తగిన చర్యలు తీసుకుంటాం అని యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. పండుగలు, సంబరాల సందర్భంగా సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టడం మంచి పద్ధతి కాదని యోగీ అన్నారు.

### బాక్సర్ మేరీకోమ్ ఇంట్లో విలువైన వస్తువులు చోరీ

**ఫరీదాబాద్(హర్యానా), సెప్టెంబరు 27:** భారత ఒలింపిక్ మెడలిస్టు బాక్సర్ మేరీకోమ్ ఇంట్లో దొంగతనం జరిగింది. తనకు ఫరీదాబాద్‌లో ఉన్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దొంగతనం జరిగిందని ఆమె పోలీసులకు ఫిరానయదు చేసింది. టివి ఇతర విలువైన వస్తువులు తస్కరించుకుపోయారని ఆమె చెప్పింది. తాను ప్రస్తుతం ఆ ఇంట్లో లేనని, తనవాళ్లు కూడా ఎవరూలేని సమయం చూసి దొంగతనం చేసారని, సిసిటివి ఫుటేజ్‌లో దొంగతలు టివి ఇతర వస్తువులు తీసుకుపోతున్నట్లు కనిపించిందన్నారు. నా ఇంటికి పొరుగుననే ఉన్న వారు మొత్తం సమాచారం ఇచ్చారని ఈనెల 24వ తేదీ ఈదొంగతనం జరిగిందని పోలీ సులకు ఫిర్యాదు చేసారు. ఆరుసార్లు ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ టైటిల్ కైవసం చేసుకన్న మేరీకోమ్ మొట్ట మొదటి భారత మహిళా బాక్సర్‌గా నిలిచింది. ఐదుసార్లు ఆసియా ఛాంపియన్‌గాను 2014 ఏసియన్ గేమ్స్‌లో మొదటిసారి గోల్డ్ మెడల్ సాధించింది. 2012 ఒలింపిక్స్‌లో రజతపతకం సాధించిన ఈమెను 18 ఏళ్ల వయసులోనే ఆమె అమెరికా పెన్సిల్వేనియా ప్రాంతంలోని స్క్రాంటన్‌లో జరిగిన ప్రపంచ మీట్‌కు హాజరయింది.

### వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు: లడఖ్ డిజిపి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** లద్దాఖ్‌లో హింసను రెచ్చగొట్టారన్న ఆరోపణలతో సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు నిన్న అరెస్టు జోధ్‌పుర్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఆయన అరెస్ట్ నేపథ్యంలో తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వాంగ్‌చుక్‌కు దాయాది పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు పాక్‌తో పాటు మన పొరుగుదేశం బంగ్లాదేశ్‌ను కూడా ఆయన సందర్శించినట్లు లద్దాఖ్ డిజిపి ఎస్‌డి సింగ్ జామ్వాల్ తెలిపారు. లేహ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిజిపి మాట్లాడుతూ పాక్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారి ఒకరితో వాంగ్‌చుక్ సంబంధాలు ఉన్నట్లు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని వివరించారు. అంతేకాదు పాక్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి వాంగ్‌చుక్ హాజరైనట్లు కూడా తేలింది.



## బిసిల బంధువు రేవంత్‌రెడ్డి

### ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రాహుల్‌గాంధీ ఆలోచనలను ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆచరిస్తున్నారని ఆయన బిసిబంధువుగా గుర్తింపు తెచ్చుకున్నారని టిపిసిసి క్రమశిక్షణకమిటీ చైర్మన్ ఎంపి మల్లురవి ఒక ప్రకటనలో తెలిపారు. బిసిలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసి నిజమైన బిసి బంధువుగా గుర్తింపు తెచ్చుకున్న రేవంత్ రెడ్డి దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచారనీ కీర్తించారు.దేశంలోని మొట్ట మొదటిసారిగా సమగ్ర కుల గణన చేసి శాస్త్రీయ పద్ధతిలో విధానాన్ని రూపొందించి అన్ని రకాలుగా బిసి రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ఆయనదే అని భాష్యం చెప్పారు. లబిసి రిజర్వేషన్లు కోసం చిత్తశుద్ధిగా చర్యలు తీసుకున్న నాయకులు రేవంత్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. దళిత, బహుజనవర్గాలు అంత కాంగ్రెస్ వైపే ఉండాలని మల్లు రవి కోరారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకం

### మాజీ ఎంపి వి.హానుమంతరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మక నిర్ణయమని మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఒబిసి ఎంపీల ఫోరం కన్వీనర్ వి.హనుమంతరావు అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం జిఒ నంబర్ 9 విడుదల చేసింద న్నారు. రాహుల్‌గాంధీ ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు అధికారంలో వచ్చాక రాష్ట్రంలో కుల గణన సర్వే చేసిన అనంతరం బీసీల జనాభా మేరకు 42 శాతం రిజర్వేషన్స్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని విహెచ్ తెలిపారు.గతంలో తను ఓబీసీ ఫోరం కన్వీనర్‌గా ఉన్న సమయంలో ఐఐటీ, ఐఐఎం లాంటి సంస్థలో సుప్రీం కోర్టు రిజర్వేషన్లు ఇవ్వలేమని తెలిపిన సమ యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం హయాంలో సోనియా గాంధీ చైర్‌పర్సన్‌గా, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో అప్పుడు పార్లమెంట్ ద్వారా బిల్లు పాస్ చేసి ఐఐటీ, ఐఐఎం లాంటి సంస్థలో రిజర్వేషన్ కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం బీసీల కోసం తెచ్చిన జిఒ9 కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహక రించాలని, దీనివల్ల బీసీ సమాజ అభ్యున్నతికి, రాజకీయ ఎదుగుదలకు ఎంతో మేలు జరుగు తుందని విహెచ్ పేర్కొన్నారు.

## రూ.30,656 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన పథకంలో భాగంగా 1,601 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందుకు గాను రూ.30,656.57 కోట్ల రూపాయలు చొప్పున వ్యయం అవుతుందని అంచనా వేసింది. ఆమోదించబడిన గ్రాంట్లు రూ. 8,853.38 కోట్ల సహాయ నిధులు ఉన్నాయి. కిసాన్ సంపద యోజన కాంపోనెంట్ స్కీమ్‌ల కింద 52 ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయని ఈ సందర్భంగా కేంద్రం ప్రకటించింది. వాటిలో ఫుడ్ సేఫ్టీ మరియు క్వాలిటీ అష్యూరెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కీమ్ కింద ఒక ప్రాజెక్టు అమలు చేయబడిందని వెల్లడించింది. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పంటలకోత అనంతర మౌలిక సదుపాయాలు మరియు ప్రాసెసింగ్ సౌకర్యాలను సృష్టించడం వలన రైతులకు అనంతర నష్టాలు తగ్గుతాయని భావిస్తోంది. కాంపోనెంట్ పథకాలు ఆహార ప్రాసెసింగ్, సంరక్షణ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి వ్యవస్థాపకులకు గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందించనున్నట్లు పేర్కొంది. వీటిలో ఇతరత్రా, పంటకోత అనంతర నష్టాలను తగ్గించడానికి కోల్డ్ స్టోరేజీలు మరియు రిఫ్రిజిరేటెడ్ వాహనాలు కూడా ఉండటం విశేషం.

టిజిఒ మహిళా విభాగం ఆధ్వర్యంలో

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వారం రోజులుగా బతు కమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం అధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత శ్రీహరి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, కేంద్ర కమిటీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ దీపారెడ్డి 33 జిల్లాల, 55 ఫోరంల మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా వాకిటి లలిత శ్రీహరి, హర్ష శివసేన రెడ్డి, ఇంద్ర శోబన్ పాల్గొని మాట్లాడుతూ.. బతుకమ్మ అంటేనే ప్రకృతి పండుగ అని, పచ్చని పాడి పంటలు, సుఖ సంతోషాలు అన్ని కులమతాలకు అతీతంగా కలిసిమెలసి కుటుంబ వ్యవస్థలో అందరు ఆప్యాయతతో కలిసి వుండి ఈ పండుగను జరుపు కుంటారని తెలిపారు. బ్రతుకును నేర్పేది బతుకమ్మ అని. బతుకమ్మ పండుగ పల్లెలు, పట్టణాలనే తేడాలేకుండా అత్యంత ఉత్సాహంతో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పూజించి, ఆడి, పాడి యావత్తు సమాజ సంక్షేమాన్ని' కోరుకుంటారని తెలిపారు.

## ఓటుచోరీతోనే రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపిల గెలుపు



గాంధీభవన్‌లో శనివారం మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

### ఈటల మూడు లక్షల మెజార్టీ వెనక రహస్యం అదే

### పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** ఓటు చోరీకి బిజెపి పాల్పడిందని తెలంగాణలో కూడా ఎనిమిది మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు అందువల్లే గెలిచారని పాదయాత్రలో కూడా ఇదే వెల్లడించానని పిసిసి ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో శనివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓటు చోరీ అంశంపై జరిగిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఓటు చోరీ తోనే మూడో సారి మోదీ అధికారంలోకి వచ్చారని ఓట్ చోరీ జరిగిందని రాహుల్‌గాంధీ బయటపెట్టారనీ చెప్పారు. ఈటల రాజేందర్ మూడులక్షల మెజార్టీ వెనక రహస్యం ఓటుచోరియే అని ఆయన సిద్ధాంతీకరించారు. ఓటుచోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని అన్నారు. ఎఐసిసి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాల సేకరణ చేయాలని ఆయన సూచించారు. నేను ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ సంతకం పెడుతున్నానని ఆయన తెలిపారు.

ప్రతి గ్రామంలో కనీసం 100కి తగ్గకుండా సంతకాలను టిపిసిసి చేపడుతుంది. ఓటుచోరీపై బండి సంజయ్ ఇప్పటివరకు స్పందించలేదు. ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతోందని అభిప్రాయపడ్డారు. ఓటుచోరీపై రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి న అవసరం ఉందని ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓట్ కి దెబ్బ తగులుతున్న అంశంపై చర్చ జరుగాలని ఆయన అన్నారు.

దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓట్ చోరీ జరిగిదని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓట్ చోరీ పై విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు.ఓటు చోరీ అంశాన్ని సిరియస్ గా తీసుకోవాలని ఆయన కోరారు. ఓట్ చోరీ ని అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని ఆయన కోరారు.బీహార్ లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని ఆరోపించారు. నిరంజన్ అప్పీల్ చేస్తే లక్షల ఓట్లు యాడ్ చేసిన సందర్భం గుర్తు చేసుకున్నారు.

సమావేశంలో మాజీ ఎంపీ వి. హను మంతరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి జాతీ య యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రవణ్‌రావ్, జైస్వాల్, ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల నోటికాడి ముద్ద లాగేయొద్దు

### బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలకు వెళతామని.. బలహీన వర్గాల నోటికాడి ముద్దను లాగేసే ప్రయత్నం ఎవరూ చేయవద్దని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు ఇచ్చినప్పుడు ఎవరు వ్యతిరేకించలేదని.. కానీ బిసిలకు 42 శాతం రిజర్వే షన్లను ఎందుకు వద్దంటున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహిం చామని కులగణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకొని రిజర్వేషన్లు అమలుకావడానికి సబ్‌కమిటీ వేసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకొని చట్టసభల్లో చర్చించి అన్ని పార్టీల మద్దతు తీసుకున్నామన్నారు.

రాష్ట్ర శాసనసభ సభలో ఉభయ సభల్లో అన్ని పార్టీల మద్దతుతో మూడ్ ఆఫ్ హౌజ్ తీసుకొని రిజర్వేషన్ల బిల్లు పెట్టడం జరిగిందని.. దానిని గవర్నర్‌కి పంపడం జరిగిందన్నారు. అయితే గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇటీవల తమిళనాడులో కూడా కోర్టు తీర్పు రాష్ట్రాలు పంపిన ప్రతిపాదనలు గవర్నర్, రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉంటే వాటిని అమలు చేసుకోవచ్చని తెలిపిందని గుర్తు చేశారు. దాని ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి జిఒ నంబర్ 9 తీసుకొచ్చామన్నారు. చట్టాలు న్యాయాల పట్ల గౌరవం ఉందని.. తమిళ నాడులో 60 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం పక్షాన బలహీన వర్గాల బిడ్డగా బలహీన వర్గాల మంత్రిగా అందరికి విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

తెలంగాణ కోసం సకలజనులు ఎలా కొట్లాడామో.. 42 శాతం బలహీన వర్గాల రిజర్వేషన్లు కాపాడుకునే బాధ్యత తెలంగాణ సమాజం మీద ఉందని, మేధావులు ఆలోచించాలన్నారు. రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే కాదు.. భవిష్యత్తులో విద్యా ఉపాధిలో కూడా రిజర్వేషన్లు వస్తాయని, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## కెటిఆర్.. దమ్ము, ధైర్యముంటే స్థానిక సంస్థల్లో బిఆర్‌ఎస్‌ను నిలబెట్టుకో

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో కెటిఆర్ నీ డ్రామాలు పనిచేయవు,నీకు దమ్ము ధైర్యం ఉంటే స్థానిక సంస్థల్లో నీ పార్టీని నిలబెట్టుకో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్ విసిరారు. సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో జనం ఓడించారని,లోక్ సభ ఎన్నికల్లో గుండు సున్నా చేశారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కూడా లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. మా ముఖ్యమంత్రి రైతులు, మహిళలకు పెద్ద పీట వేస్తున్నారనీ స్థానిక సంస్థల్లో వారు బిఆర్‌ఎస్‌ను బొందపెడతారని జోస్యం చెప్పారు బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి దేశానికి రోల్ మోడల్ గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలిచారని అన్నారు.

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన మాట్లాడే నైతిక హక్కు మీకు ఎంత మాత్రం లేదుని చెప్పారు. తెలంగాణలో డ్రామా రావు మరో కొత్త డ్రామా మొదలు పెట్టాడని అన్నారు.స్థానిక సంస్థలకు ప్రజల వద్దకు వెళ్లడానికి మొహం చెల్లక కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. సోనియమ్మ మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఇస్తే ముఖ్యమంత్రిగా ఉండి కెసిఆర్ అప్పులు పాలు చేశాడని అన్నారు.దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు అంటు అనేక మోసాలు చేసి తెలంగాణ కు బాకీ పడింది కెసిఆరే అని ఆయన అన్నారు.ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ మా సిఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. మా ముఖ్యమంత్రి చేస్తున్న పనులను చూసి ఓర్వ లేక కెటిఆర్ బాకీ కార్డు పేరుతో డ్రామా చేస్తున్నాడని విమర్శించారు..

## మతతత్వ రాజకీయాలు, ఓటు చోరీతో మూడుసార్లు ప్రధాని అయిన మోడీ

### బిసి రిజర్వేషన్ జిఒ ఇచ్చినందుకు రాహుల్, రేవంత్, మహేష్ ఫొటోలకు క్షీరాభిషేకం

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మోడీ సర్కార్ దొంగ హామీలు మత తత్వ రాజకీయాలు చేస్తూ, గత మూడు పర్యాలుగా దేశాన్ని పరిపాలి స్తున్నా దని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో శనివారం బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ ,సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

జక్కిడి శివ చరణ్ రెడ్డి అనంతరం విలేఖ రులతో మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థ అయినా ఎన్నికల సంఘాన్ని అడ్డు పెట్టుకొని బిజెపి ఓట్ల చోరీకి పాల్పడి దొడ్డి దారిలో కేంద్రం లో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. డూప్లికేట్ ఓట్లు,ఫేక్ అడ్రస్, ఒకే అడ్రస్ లో భారీగా ఓట్లు, ఇన్ వ్యాలిడ్ ఫోటోలు, ఫామ్ 6 దుర్వినియోగం ఇలా 5 రకాలుగా ఓట్ల చోరీ జరిగిందని అన్నారు. ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ స్పష్టమైన డేటా చూపించి ఆధారాలతో లేవనెత్తిన సందేహాలపై ప్రధాని మోడీ కాని కేంద్ర ఎన్నికల సంఘం కానీ ఇప్పటివరకు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. బిజెపి మోడీ సర్కార్ ఈ.సి కుమ్మక్కై దేశ ప్రజల ఓట్లను హరిస్తున్నారని ఆరోపించారు. క్షీరాభి షేకం కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు రాష్ట్ర ఇంచార్జి సయ్యద్ ఖలీద్, కో ఇన్‌చార్జి రోష్ని కుశాల్, జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌రావు పాల్గొన్నారు.



## ఎసిబి వలలో ఎల్లంపేట మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్

### రూ.3.5 లక్షలతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం


ఎసిబి అధికారులకు పట్టుబడిన ఎల్లంపేట్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాధాకృష్ణారెడ్డి

**మేడ్చల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఎల్లంపేట్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాధాకృష్ణారెడ్డి ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. శనివారం ఉదయం మేడ్చల్ సమీపంలోని కొంపల్లిలోని రాయచందుమాల్ వద్ద ఆయన లంచం డబ్బులు తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్ మున్సిపాల్టీలో టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాదాకృష్ణారెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగ ఎల్లంపేట్ మున్సిపాల్టీ వద్ద హైదరాబాద్ ఎసిబి డిఎస్‌పి శ్రీధర్ మాట్లాడుతూ ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని సోమారం గ్రామంలోని గంగస్థాన్ వెంఛర్ ఎచ్ఎండిఎ అనుమతితో ఉందని, అయితే ఆ లేఅవుట్‌కు ప్రహరీగోడ, మెయిన్‌గేట్ ఉన్నట్లు తెలిపారు.

ఆ లేఅవుట్‌కు సంబంధించి రోడ్డుకు పక్క భూమి రోడ్డు కనెక్టివిటి రోడ్డు ఏర్పాటు విషయంలో టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాధాకృష్ణారెడ్డి ఆ లేఅవుట్‌కు నిర్మించి ఉన్న ప్రహరీగోడను, మెయిన్‌గేట్ కూల్చకుండ ఉండటానికి 5లక్షల రూపాయలు వెంఛర్ యజమానిని డిమాండ్ చేశారని అన్నారు. ఈ విషయంలో వెంఛర్ యజమాని ఎసిబిని ఆశ్రయించినట్లు టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాధాకృష్ణారెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ వెంఛర్ యజమానిని మిగతా 4లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసినట్లు తెలిపారు.

శనివారం ఉదయం మిగతా రూపాయలు ఇస్తానని తెలుపటంతో కొంపల్లిలోని రాయచందు మాల్ వద్దకు తీసుకరావాలని టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాధాకృష్ణారెడ్డి తెలుపటం జరిగిందన్నారు. శనివారం ఉదయం 9గంటలకు బాధితుడు 3.50లక్షల రూపాయలు ఇవ్వటానికి కొంపల్లి రాయచందు మాల్ వద్ద నిలబడగా కొంత సేపటికే కారులో టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాధాకృష్ణారెడ్డి రావటంతో రూ.3.50లక్షల రూపాయలు ఉన్నట్లు, మిగతా 50వేల రూపాయలు తరువాత ఇస్తానని చెప్పి ఆయన ఎడమ చేతికి డబ్బులు ఉన్న బ్యాగును అందించగ కారులో పెట్టుకోగా ఆ అక్కడే వేచి ఉన్న ఎసిబి అధికారులు ఆ వెంటనే టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని విచారణ జరిపినట్లు తెలిపారు. ఆ డబ్బులు, కారును సీజ్ చేసినట్లు, విచారణ జరుపు తున్నట్లు తెలిపారు. రాధాకృష్ణారెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హైదరాబాద్ ఎసిబి డిఎస్‌పి శ్రీధర్ తెలిపారు.

## రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్న శివధర్‌రెడ్డి!

## డిజిపిగా మరోమారు జూనియర్ అధికారికి అందలం

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు డైరక్టర్ జనరల్‌గా వున్న జితేందర్ స్థానంలో నిఘా విభాగం డిజిగా వున్న బత్తుల శివధర్ రెడ్డిని సర్కారు నియమించడం పోలీసు శాఖలో కొంతమేర కలకలం రేపింది. డిజిపిగా శివధర్ రెడ్డి పేరును సర్కారు ఖరారు చేసిందని కొన్ని రోజు లుగా వార్తలు వస్తున్నా ఏకంగా మూడేళ్ల సీనియర్‌ను కాదని ఆయనను ఎంపిక చేయడం వెనుక అనేక కారణాలు వినిపిస్తున్నాయి. గత ఏడాది జూ లై నెల పదవ తేదీన రవి గుప్తా స్థానంలో అప్పట్లో హోం శాఖ కార్యదర్శిగా వున్న జితేందర్‌ను సర్కారు నియమించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాటి డిజిపి అంజనీ కుమార్‌ను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడంతో ఆయన స్థానంలో రవి గుప్తా బాధ్యతలు చేబట్టారు. అయితే ఆయన ఎనిమిది నెలల సర్వీసు పూర్తి కాకుండానే బదిలీ అయ్యారు. కొత్త డిజిపి నియామకంలో ప్రభుత్వం మరోమారు సీనియర్లను కాదని జూనియర్ అధికారికి పెద్దపీట వేసింది. ఇలాంటి నియామకాలు ఉమ్మడి ఎ పి హయాంలో కూడా జరగగా తవవెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఐదవసారి జరగడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యే సమయంలో రాష్ట్ర కేడర్ ఐపిఎస్ అధికారుల్లో 1981 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అబ్దుల్ ఖయ్యూం ఖాన్ (ఎకె ఖాన్) అందరికంటే సీనియర్. అప్పట్లో అధికారంలో వచ్చిన కెసిఆర్ సర్కారు ఎ.కె ఖాన్‌నే డిజిపిగా నియమిస్తుందని అందరు అనుకున్నారు. కానీ తెరాస సర్కారు అనూహ్యంగా 1982 బ్యాచ్ అధికారి అనురాగ్ శర్మను డిజిపిగా నియమించి ఎకె ఖాన్‌ను ఎసిబి డిజిగా నియమించింది. అనురాగ్ శర్మ తరువాత రెండవ డిజిపిగా 1986 బ్యాచ్ అధి.కారి మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియామకం సమయంలో అప్పట్లో ఎస్‌పిఎఫ్ డిజిగా వున్న తేజ్‌దీప్ మీనన్ సహా 1986 బ్యా చ్‌కు చెందిన రాజీవ్ త్రివేది, తెన్నేటి కృష్ణ ప్రసాద్ (ప్రస్తుతం బాపట్ల ఎంపిగా వున్నారు)ల మధ్య పోటీ నెలకొన్నా ప్రభుత్వం మాత్రం మహేందర్ రె డ్డివైపే మొగ్గు చూపింది. అయితే డిజిపి పదవి ఆశించిన కృష్ణ ప్రసాద్ కొన్నాళ్ల పాటు విధులకు దూరంగా వుండిపోగా దీనిపై అప్పటి కెసిఆర్ సర్కారు తీవ్రంగా స్పందించడంతో ఆయన సైలెంట్ అయ్యారు. మహేందర్ రెడ్డి తరువాత 1990 బ్యాచ్ అధికారి అంజనీ కుమార్ డిజిపిగా నియమితు లయ్యారు. వాస్తవానికి ఆయన ఉమ్మడి ఎపి కేడర్ అయినా విభజన తరువాత ఎపికి కేటాయించబడ్డారు. అయితే ఆయన అక్కడికి వెళ్లకుండా ఇక్కడే కొనసాగి డిజిపిగా నియమించబడ్డారు. అయితే ఆయన నియామకం సమయంలో 1990 బ్యాచ్‌కే చెందిన సీనియర్ రవి గుప్తా అసంతృప్తి వ్య క్తం చేసినా సర్కారు పట్టించుకోలేదు. అంజనీ కుమార్ డిజిగా కొనసాగుతుండగానే 2023 నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగడం, ఫలితాలు వెలువడిన సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో వుండగానే అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో ఆయన భేటీ అవడం జరిగాయి. దీనిపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేసి, ఆ సమయంలో డిజి హోదాలో సీనియర్‌గా వున్న రవి గుప్తాను డిజిగా నియమించింది. ఇలా ఎనిమిది నెలలుగా రవి గుప్తా పదవిలో వున్న తరువాత ఆకస్మికంగా బదలీ అయ్యారు. జితేందర్ గత ఏడాది జూలై నెలలో డిజిపిగా బాధ్యతలు చేబట్టగా ఆయన ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. ఆయన స్థానంలో సీనియర్ అధికారి అయిన 1991 బ్యాచ్‌కు చెందిన ఆనంద్‌ను ఎంపిక చేయాల్సి వున్నా సర్కారు మాత్రం 1994 బ్యాచ్ అధికారి శివధర్ రెడ్డిని నియమించింది. సీనియారిటీ ప్రకారం చూస్తే 1991 బ్యాచ్ అధికారి ప్రస్తుతం సిటీ కొత్వాల్‌గా వున్న ఆనంద్ ముందుండ గా ఆయన తరువాత 1994 బ్యాచ్‌లో కేంద్ర సర్వీసులో వున్న విపి ఆప్టే, పోలీసు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్, జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా సీనియర్లుగా వున్నారు. అయితే వీరిని కాదని సర్కారు శివధర్ రెడ్డిని ఎంచుకుంది. ప్రస్తుతం డిజి హోదాలో ఆనంద్‌తో పాటు జితేందర్, రవి గుప్తా, నిఘా విభాగం బాస్ శివధర్ రెడ్డి, పోలీసు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్, జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌లు వున్నారు.

## మూసీలో దొంగ నిద్రలు చేసిన బిజెపి నేతలు ఎక్కడ?

### ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మూసీ ముంపు ప్రాంతంలో ఇప్పుడు బిజెపి నేతలు నిద్ర చేయాలి, మూసీలో దొంగ నిద్రలు చేసిన కేంద్ర మంత్రులు, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎక్కడా? అంటూ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అని అడిగారు. శనివారం గాందీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ గతేడాది కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి నేతలు, నిద్ర చేసిన ఇల్లు కూడా ఇవాళ వరద నీటితో నిండిపోయిందని తెలిపారు. మూసీ ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే అడ్డుకున్నారని ఆరోపించారు. మూసీ ప్రాంతంలో బిజెపి నేతలు దొంగ నిద్రలు చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. ఇప్పుడు భారీ వర్షాలకు మూసీ ముంపు ప్రాంతాలు కృష్ణా నగర్, దుర్గా నగర్, అంబేద్కర్ కాలనీలు మొత్తం నీటిలో మునిగిపోయాయనీ వివరించారు. ఇళ్లు మొత్తం నీళ్లతో నిండిపోయాయి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పుడు బాధిత ప్రాంతాల్లో ఎక్కడా బిజెపి నేతలు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీ నేతలు, రాజకీయాలను పక్కన పెట్టి, మూసి ముంపు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపిద్దామని పిలుపునిచ్చారు. మూసీ ముంపు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వర్షాలు తగ్గే వరకు పునరావాస కేంద్రాలలోనే తలదాచుకోవాలని కోరారు. మరో రెండు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందట ప్రజలంతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునవాసకేంద్రాలను దాటి ఎటు వెళ్ళకుండా సురక్షితంగా ఉండాలని లేదంటే ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. అధికారులు భోజనంతోపాటు అన్ని ఏర్పాట్లు చేసారని ఆయన తెలిపారు పోలీసు, జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండబ్ల్యుఎస్ హెల్త్, రెవెన్యూ శాఖలు మీకు బాసటగా ఉంటారని ఆయన తెలిపారు.


బిసిల సంఘాల నేతలతో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

## బిసిల రిజర్వేషన్‌లను వ్యతిరేకించే వారి భరతం పడతాం

### వారిని గ్రామాల నుంచి తరిమికొడతాం

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు జివో ద్వారా స్థానిక సంస్థల్లో కల్పించిన రిజర్వేషన్‌లను వ్యతిరేకించిన వారిని తరిమి కోడతామని, 1990లో మండల్ కమిషన్ ఉద్యమంలో రిజర్వేషన్‌లను వ్యతిరేకించిన వారికి ఎలాంటి గతి పట్టిందో ఒకసారి చరిత్రను గుర్తు చేసు కోవాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. గ్రామల్లో రిజర్వేషన్‌లను వ్యతిరేకిస్తే సహించేది లేదని, కోర్టులకు ఎవరూ వెళ్ళరాదన్నారు. వ్యతిరేకించే వారిని వీలైతే గ్రామాల నుంచి వెళ్ళగోట్టాలని ఆయన బిసిలకు పిలుపునిచ్చారు. శనివారం పలు బిసి సంఘాల ఆధ్వ ర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనవసరంగా రిజర్వేషన్లు వ్యతిరేకించి గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని చెడగోట్టవద్దని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్‌లను కాపాడుకోవడానికి తెలంగాణ ఉద్యమం కంటె పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని, అవసరమైతే యుద్ధమే చేస్తామన్నారు. బిసిలకు ఇచ్చిన రిజర్వేషన్‌లు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత కలిగి ఉన్నాయని, అసెంబ్లీలో బిసి బిల్లుకు చట్టం చేసిందని, జనాభా లెక్కలు తీసి న్యాయబద్ధంగా రిజర్వేషన్‌లు కల్పించిందని, ఇందుకు ప్రభుత్వం జిఒ నెంబరు విడుదల చేసిందన్నారు. బిసిల జనాభా 56 శాతం ఉంటే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిందని, ఓసిల జనాభా 6 శాతం ఉంటే 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కేటా యించిందని, దీనికి తాము ఎలాంటి వ్యతిరేకత తెలపలేదని ఆయన స్పష్టం చేశారు.

## కామధేనువు తెలంగాణను వట్టిపోయిన గోవులా చేసిన కెసిఆర్

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కామధేనువు లాంటి తెలంగాణను వట్టి పోయిన గోవులా మార్చింది కెసిఆరే,ఇప్పుడు వాళ్ళే బిఆర్‌ఎస్ కాంగ్రెస్ బాకీ కార్డు అని ఓ డ్రామా మొదలు పెట్టిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సిఎల్‌పిలో శనివారం విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ నేతలు స్థానిక సంస్థల్లో డిపాజిట్లు దక్కించుకోవడానికి పగటి వేషాలు కట్టబోతున్నారని ఆరోపించారు.కవిత దెబ్బకు మైండ్ బ్లాకై ఆమె లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఏం చేయాలో తెలియక డైవర్ట్ డ్రామాలు మొదలు పెడుతున్నారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన చరిత్ర బిఆర్‌ఎస్‌దని ఆయన అభివర్ణించారు. ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను దివాళా తీయించి ఫామ్ హౌస్ లో పడుకున్నడని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఎన్నో హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచించిన చరిత్ర కెసిఆర్‌దని వర్ణించారు. దళితుడిని సిఎం చేస్తానని,దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేసినందుకు ఏ కార్డు తీయాలి మీ మీద దళిత బంధు, బిసి బంధు, గిరిజన బంధు ఇస్తానని చెప్పి మోసం చేసినందుకు ఏమనాలి అని ఆయన నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి దగా చేసినందుకు మీ పైన ఏ కార్డు తీయాలని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తానని మోసం చేసినందుకు కెసిఆర్ పైన ఏ కార్డు తీస్తారో చెప్పాలని కోరారు.ప్రతిపక్ష హోదా ఇస్తే ప్రజాధనాన్ని జీతం గా తీసుకుంటు ఫామ్ హౌస్ లో కూర్చున్న కేసీఆర్‌పైన ఏ కార్డుఉద్యమం చేయాలో చెప్పాలని ఆయన కోరారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. లాభాలు పొందండి

**టూరిజం కాన్‌క్లేవ్-2025లో సిఎం రేవంత్ ప్రసంగం**

**30 ప్రాజెక్టులు - రూ.15,279 కోట్ల పెట్టుబడులు, ఒప్పందాలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి..లాభాలు పొందండీ, మీకు అండగా ఉండటంతో పాటు లాభాలు అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అపరేషన్ సిందూర్ సమయంలోనూ (ఇండియా పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్నప్పుడు) కూడా హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి, ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. శనివారం శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సిఎం పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీపడు తుందని, శాంతిభద్రతల విషయంలో తెలంగాణ సెఫెస్ట్ ప్లేస్ అని, మీ పెట్టుబడులకు ఇక్కడ రక్షణ ఉంటుందన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత టూరిజంకు ప్రత్యేక పాలసీ తీసుకువచ్చామన్నారు. ఎకో, మెడికల్, హెల్త్, టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు.. ఇది ఒరిజినల్ సిటీ హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వ ప్రకటించిందన్నారు. పర్యాటక రంగంలో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చిన శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావుని అభినందిస్తున్నట్లు తెలిపారు. వరల్డ్ టూరిజం కాన్‌క్లేవ్ సందర్భంగా టూరిజం కాంక్లేవ్‌లో తెలంగాణకు రూ.15,279 కోట్ల పెట్టుబడులు, 50 వేల మందికి ఉపాధికి సంబంధించి ఒప్పందాలు జరిగాయి, మొత్తం 30 ప్రాజెక్టులు - రూ.15,279 కోట్ల పెట్టుబడులు. వీటితో 19,520 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం 50,000 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ఈ ప్రాజెక్టుల్లో 14 పీపీపీ ప్రాజెక్టులు (రూ.7,081 కోట్లు), 16 ప్రైవేట్ రంగ ప్రాజెక్టులు (రూ.8,198 కోట్లు) ఉన్నాయి. ప్రధాన ఆకర్షణలు: అనంతగిరిలో లగ్జరీ వెల్నెస్ రిట్రీట్, వికారాబాద్‌లో తాజ్ సఫారీ, విన్యార్డ్ రిసార్ట్, మూడు అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, రామోజీ ఫిలిం సిటీ రూ.2,000 కోట్ల విస్తరణ. మొదటిసారిగా ప్రపంచ ప్రఖ్యాత ఇంటర్‌కాంటినెంటల్, సెయింట్ రీజిస్, ఒబెరాయ్ హోటల్స్ హైదరాబాద్‌కి రానున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూ టీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఫిల్మ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతాల్లో 10శాతం కోత

## త్వరలో చట్టం తెస్తాం

### గ్రూప్-1 విజేతలకు నియామక పత్రాలు అందజేసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని గ్రూప్-1 అభ్యర్థులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. 'మీ భవిష్యత్ కోసం సర్వం త్యాగం చేసిన పేరెంట్స్‌ను, మీ కోసం శ్రమించిన తల్లిదండ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకునే బాధ్యత మీదే తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే మీ జీతాల్లోంచి పది శాతం కట్ చేసి వారి ఖాతాల్లో వేస్తాం. త్వరలో చట్టం తీసుకొస్తాం అని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో కొలువుల పండుగ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన గ్రూప్- 1 పోస్టులకు ఎంపికైన విజేతలకు నియామక పత్రాలు అందజేశారు. గ్రూప్-1 నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొంత తమంది అప్పుడప్పుడు మాట్లాడుతున్నారు.. తెలంగాణ ఎక్కడున్నది.. ఎక్కడ ఉంటది అని వారికి నేను ఒక్కటే చెబుతున్నా..తెలంగాణ ఇక్కడే ఉంది, ఇక్కడే ఉంటది. ఇదే తెలంగాణ స్ఫూర్తి, చైతన్యం అని చెప్పారు. ఇది తెలంగాణ భవిష్యత్ సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తెలంగాణలో ఎన్నో పోరాటాలు జరిగాయి తెలంగాణ గడ్డకు ఒక చరిత్ర, పౌరుషం ఉన్నాయి అని పేర్కొన్నారు. ఏ మారుమూల పల్లెకు, గూడెంకు వెళ్లినా ఆ స్ఫూర్తి కనిపిస్తుంది కానీ కొంత మంది కారణజన్ములమని, వారి కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణ ప్రజలు వారికి నమ్మి బాధ్యతలు అప్పగిస్తే నమ్మకద్రోహం చేశారు నమ్మకద్రోహులుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయారు అని వ్యాఖ్యలు చేశారు. పదేళ్లుగా గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించలేదంటే ఎంత బాధ్యతారాహిత్యం, తాము 19 నెలల్లోనే గ్రూప్-1 నియామకాలు పూర్తి చేశామన్నారు. మహారాష్ట్ర,గుజరాత్ మోడల్ కాదు, తెలంగాణ మోడల్ సృష్టించాలని సిఎం అన్నారు. 3లక్షల మందితో పోటీ పడి, 562 మందిలో ఒకరిగా మీరంతా నిలిచారని విజేతలను కొనియాడారు. ఒక యాదయ్య, శ్రీకాంతాచారి, ఇషాన్ రెడ్డి లాంటి వాళ్ల త్యాగాలను అపహాస్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అర్హత లేని వారిని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సభ్యులుగా నియమించారు ఫలితంగా ప్రశ్న పత్రాలు జిరాక్స్ సెంటర్ లో కనిపించాయన్నారు.. అందుకే మేం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం. పరీక్షలు నిర్వహించామన్నారు. ఇది కొంతమందికి నచ్చలేదు కడుపునిండా విషం పెట్టుకుని మిమ్మల్ని ఎన్నిరకాలుగా అడ్డుకోవాలని చూశారో మీకు తెలుసు అని పేర్కొన్నారు. కొంతమంది రూ.2 కోట్లు, రూ.3 కోట్లు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చామని ఆరోపించింద్రు అయినా మీ భవిష్యత్ కోసం కొట్లాడినం అని స్పష్టం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, కేసులు వేసినా, తప్పుడు ప్రచారం చేసినా ఓపికతో దిగమింగామన్నారు. ఈ కుట్రల వెనుక కోచింగ్ సెంటర్లు కూడా ఉన్నాయి. అర్జునుడికి చేప కన్ను మాత్రమే కనిపించినట్లు నాకు మీ భవిష్యత్ మాత్రమే కనిపించిందన్నారు. టిజిపిఎస్సీ రాజకీయ పునరవాస కేంద్రం కాదు, తెలంగాణ పునర్ నిర్మాణం కేంద్రం, నేను 2కోట్లు తీసుకుని ఉద్యోగాలు అమ్మానా? ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా ఇంతలా బాధపడలేదన్నారు. తెలంగాణ భవిష్యత్ నిర్మాణం చేసే బాధ్యత మీ చేతుల్లో ఉంది.. నవ్విన వాడి ముందు జారిపడ్డట్టుచెయ్యకండి.. ఒక బాధ్యతతో వ్యవహరించండి మనమంతా కలిసి దేశానికి తెలంగాణ మోడల్ చూపిద్దాం అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరు భాగస్వాములు కావాలి అని గ్రూప్1 నియామక పత్రాలు పొందిన అభ్యర్థులకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవిష్యత్ నిర్మాణం చేసేందుకు సహకారం అందించాలని కోరారు. ఇక నుంచి మీరు తెలంగాణ యంత్రాంగాన్ని నడిపించే ఆఫీసర్స్..మీరు, మేము కలిసి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములవుదాం అని పేర్కొన్నారు.



### ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తునే ఉంటాయి: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత టిజిపిఎస్సిని ప్రక్షాళన చేశామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు,. కూలీలు,పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు అనేక మంది గ్రూప్1 సాధించారని, గ్రూప్ 1 విజేతలు కొత్త జీవితం ప్రారం భించబోతున్నారని, రాబోయే 35 ఏళ్ల రాష్ట్ర ప్రగతిలో మీరు కీలక పాత్ర పోషించ బోతున్నారన్నారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం, ఇది ఆరంభం మాత్రమే ఉద్యోగ నోటిఫికేషన్లు నిరంతరం వస్తూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగాల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు సాధిస్తాం

### బిసి సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం

### ప్రభుత్వపరంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు




కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు, ఉత్సవ కమిటీ సభ్యులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసి కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా భవిష్యత్తులో విద్య, ఉద్యోగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి జీఓ 9 విడుదల చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, కొండా లక్ష్మణ్ బాపూజీ జయం తి ఉత్సవ కమిటీ సం యుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ప్రభు త్వపరంగా నిర్వహిస్తున్న మూడు దశాబ్దాల ఉద్య మకారుడు, తెలంగాణ స్వాతంత్ర్య సమర యోధుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, ప్రజాస్వామిక, గొప్ప మానవతావాది ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవ అతిథులు రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఇరవర్తి అనిల్, నగర మేయర్ విజయ లక్ష్మి, రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, అఖిల భారత పద్మశాలి సంఘం నేతలు మురళి, భాస్కర్, జగన్నాథం, ప్రవళిక తది తరులతో కలిసి కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించి ప్రసంగించారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై విచారణకు షెడ్యూల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు27:** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై విచారణకు షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 29న (సోమవారం) ఉదయం 11 గంటలకు ఈ విచారణలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచారణ జరగనుంది. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య విచారణ, మధ్యాహ్నం ఒంటి గంటకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విచారణ, మధ్యాహ్నం 3 గంటలకు గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విచారణ ఉంటుంది. అనర్హత పిటిషన్లపై సోమవారం నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఈ సందర్భంగా క్రాస్ ఎగ్జామినేషన్ దశలో న్యాయవాదులు కీలక వాదనలు వినిపించనున్నారు. అక్టోబర్ 1న (బుధవారం) మరోసారి అదే కేసులపై విచారణలు కొనసాగనున్నాయి. పిటిషనర్లు, ప్రతివాదుల తరఫున న్యాయవాదులు ప్రత్యక్ష వాదనలు వినిపిస్తారు. స్పీకర్/చైర్మన్ ఆధ్వర్యంలో 10వ షెడ్యూల్ ప్రకారం విచారణ జరపనున్నారు.

### రావిర్యాల ఓఆర్ఆర్ నుంచి ఆమన్‌గల్ ఆర్ఆర్ఆర్ వరకు

# గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు

### రూ.4,621 కోట్లతో నిర్మాణం

### నేడు శంకుస్థాపన చేయనున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టనుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం, ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు ఔటర్ రింగ్ రోడ్ వద్ద రవిర్యాల్ (టాటా ఇంటర్‌చేంజ్) నుంచి ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్)అమంగల్ (రతన్ టాటా రోడ్) వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడి యల్ రోడ్-1 నిర్మాణాన్ని చేపడుతున్నది. రూ.4621 కోట్లతో చేపట్ట నున్న పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేపట్టనున్నారు. ప్రాజెక్ట్ ముఖ్యాంశాలు మొత్తం పొడవు 41.50 కిలోమీటర్లు కాగా, రెండు దశలలో ఈ నిర్మాణం చేపట్టనున్నారు. మొదటి దశలో రవిర్యాల్ టాటా ఇంటర్‌చేంజ్ (ఓఆర్ఆర్) నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు - 19.20 కిలోమీటర్లు ఉండగా, రెండవ దశలో మీర్‌ఖాన్‌పేట్ నుంచి అమంగల్ (ఆర్ఆర్ఆర్) వరకు -22.30 కిలోమీటర్లు. రైట్ ఆఫ్ వే (ఆర్ఓడబ్ల్యు)100 మీటర్లు (పాక్షిక యాక్సెస్‌కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే), 3+3 లేన్ మెయిన్ కెరేజ్ వే (భవిష్యత్తులో 4+4 లేన్లకు విస్తరించదగినది), ప్రత్యేక మెట్రో/రైల్వే కారిడార్, గ్రీన్‌బెల్ట్స్, సైకిల్ ట్రాక్స్, ఫుట్‌పాత్‌లు, సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టనుండగా, రెండు దశల్లో కలిపి 14 గ్రామాల నుంచి వెళ్తుంది. మొదటి దశలో 9 గ్రామాలు ఉండగా, కొంగర ఖుర్ద్, ఫీరోజ్‌గూడ, కొంగర కళాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచులూరు, గుమ్మడవెల్లి, పంజగూడ, మీర్‌ఖాన్‌పేట్. (మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కండకూరు మండలాలు - రంగారెడ్డి జిల్లా), రెండవ దశలో 5 గ్రామాలు ఉన్నాయి. కుర్మిద్ద, కడ్తాల్, ముద్విన్, ఆకుతోటపల్లి, అమంగల్. (యాచారం, కడ్తాల్, అమంగల్ మండలాలు - రంగారెడ్డి జిల్లా) మొదటి దశలో ప్రాజెక్ట్ వ్యయం రూ.1,911 కోట్లు (భూసేకరణ సహా) రెండవదశలో రూ. 2,710కోట్లు (భూసేకరణ సహా) వెచ్చించనున్నారు. రెండు దశలలో మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ.4,621 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నది.

# 11 వేలమందికి యాక్సెంచర్ ఉద్వాసన




**ముంబయి, సెప్టెంబరు 27:** బహుళజాతి ఐటిసేవల సంస్థ యాక్సెంచర్‌లో ప్రపంచ వ్యాప్తంగా 11 వేల మంది ఉద్యోగులను తొలగించి నట్లు ప్రకటించింది. రానున్న కాలంలోకూడా మరిన్ని కోతలు ఉండవచ్చని సంకేతాలిచ్చింది. కృత్రిమ మేధస్సు రాకతో మానవవనరులు క్రమేపీ తగ్గించాల్సిన అవసరం ఏర్పడుతోందని కంపెనీ వెల్లడించింది. దీనివల్ల భావితరం వ్యాపార అవసరాలకు నైపుణ్యంలేని ఉద్యోగులను బయటకు పంపించాల్సి వస్తోందని కంపెనీ చెపుతోంది. సిఇఒ జూలీ స్వీట్ మాట్లాడుతూ కొత్త నైపుణ్యాలు సాధించేందుకు ఆదునిక యువత అవసరం అని అందువల్ల తక్కువ కాలవ్యవదిలోనే ఉద్యోగులను తగ్గించాల్సి వస్తోందన్నారు. ఆగస్టు చివరినాటికే యాక్సెంచర్‌లో ఉద్యోగులు 7.79 లక్షలకు పడిపోయింది. మూడు నెలల క్రితం ఇదేసంఖ్య 7.91 లక్షలుగా ఉంది. సుమారు 11 వేలమంది తగ్గినట్లు రికార్డులు చూపిస్తున్నాయి. ముందు ముందు తొలగింపుల ప్రక్రియ నవంబరు వరకూ కొనసాగిస్తామని కంపెనీ సిఇఒ వెల్లడించారు. ఉద్యోగుల కోతలు మాత్రమే కాకుండాయాక్సెంచర్ భారీపునర్నిర్మాణ ప్రక్రియ చేపట్టింది. మొత్తం 865 మిలియన్ డాలర్ల వ్యయంతో ఈ ప్రణాళిక అమలుచేస్తోంది. టాలెంట్‌స్ట్రాటజీకి అనుగుణంగానే వ్యయాలు ఉంటాయని దీనివల్ల ఆరునెలల్లోనే ఒక బిలియన్ డాలర్లకుపైగా ఆదా అవుతుందని యాక్సెంచర్ అంచనావేసింది. అంతేకాకుండా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగులకు తర్ఫీదు ఇవ్వడంతోపాటు కొత్త వారిని నైపుణ్యం ఉన్నవారిని తీసుకోదలిచినట్లు సిఇఒ వెల్లడించారు.

# లక్షలోపు ఉంటేనే పసిడి కొనుగోలు చేయండి

### అప్రమత్తంగా వ్యవహరిస్తున్న కొనుగోలుదారులు

**ముంబయి, సెప్టెంబరు 27:** బంగారంధరలు ఈనెల చివరివారంలో షాకిచ్చాయి. నెల ప్రారంభంనుంచి పెరుగుతూ వచ్చిన ధరలు మధ్యలో కొంత తగ్గుముఖం కనిపించినా నెలచివరిలో మళ్లీ పసిడిధరలు కొండెక్కాయి. వచ్చే నెలారంభంలో తగ్గే అవకాశాలున్నాయని అంచనావేస్తున్నారు. కాబట్టి బంగారం ప్రియులు ఆచితూచి అడుగులు వేయాలని సూచిస్తున్నారు. ఇపుడు కొంటేమళ్లీ నష్టపోతారని హెచ్చరిస్తున్నారు. బంగారం రేటు రూ.98 వేలనుంచి రూ.లక్ష మధ్యలో ఉన్నపుడు కొనుగోలుచేయాలని బులియన్ నిపుణులు సూచనలు చేస్తు న్నారు. శనివారం ఒక్కరోజే బంగారం ధరలు 24 క్యారెట్ల గ్రాముధర రూ.60 పెరిగి 11,548వద్దట్రేడ్ అయింది. 22 క్యారెట్ల గ్రాము బంగారంధర రూ.10,585 వద్దట్రేడ్ అయితే 18 క్యారెట్లు గ్రాముధరలు రూ.8661వద్ద ట్రేడ్ అయింది. 100 గ్రాములపరంగాచూస్తే ఆరువేలు పెరిగి రూ.11,54,800వద్దట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్లు 10,58,500వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల ధరలు 8,66,100వద్దట్రేడ్ అవుతోంది. హైదరాబాద్‌పరంగాచూస్తే పసిడిధరలు పదిగ్రాములు 24 క్యారెట్లు రూ.1,15,480వద్ద కొనసాగుతోంది. పదిగ్రాములు 22 క్యారెట్లు రూ.1,05,850వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాములధరలు రూ.86,610వద్ద కొనసాగినట్లు బులియన్ వర్తకులు వెల్లడించారు. ఇక విజయవాడలో అయితే పదిగ్రాముల 24 క్యారెట్లు 1,15,480కాగా 22 క్యారెట్లు 1,05,850వద్దట్రేడ్ అయింది. 18 క్యారెట్లు మాత్రం 86,610గా నమోదయింది.



# 47.58 కోట్ల షేర్లు ఐపిఒకు తెస్తున్న టాటా క్యాపిటల్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** టాటా గ్రూప్‌లోని టాటాక్యాపిటల్ వచ్చేనెల ఆరోతేదీ ఐపిఒకు వస్తోంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్లు మూడోతేదీ తెరుస్తారు. వచ్చేనెల 8వ తేదీ ముగిస్తారు. డిఆర్ హెచ్‌పి ప్రకారం 21కోట్ల కొత్త షేర్లను, 26.58 కోట్ల వాటాలున్న ప్రస్తుత వాటా దార్లషేర్లను ఐపిఒకు సిద్ధంచేసింది. మొత్తంగా 47.58 కోట్ల వాటాలను పబ్లిక్ బిడ్డింగ్‌కోసం సిద్ధంచేసింది. ఆఫర్‌ఫర్‌సేల్‌లో 23కోట్లషేర్లు ప్రమోటర్ టాటాసన్స్‌ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినవి, 3.58 కోట్ల వాటాలు ఐఎఫ్‌సి వాటాలు కూడా ఉన్నాయి. ఈక్విటీ వాటాకు రూ.34 చొప్పున టాటాక్యాపిటల్ రూ.25 ఐఎఫ్‌సిషేరుధరలుగా నిర్ణయించింది. ఐపిఒకు బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా కోటక్ మహీంద్ర క్యాపిటల్‌కంపెనీ, యాక్సిస్ క్యాపిటల్, బిఎన్‌పి పరిభాస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచెస్‌బిసి సెక్యూరిటీస్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐ ఎఫ్‌ఎల్ క్యాపి టల్ సర్వీసెస్, జెపిమోర్గాన్ ఇండియా ప్రైవేట్, ఎస్‌బిఐ క్యాపిటల్ మార్కెట్లు, ఎంయుఎఫ్‌జి ఇన్‌టైమ్ ఇండియా సంస్థలు రిజిస్ట్రార్‌గాను వ్యవహరిస్తున్నాయి.

# టాటామోటార్స్ ఎండి సిఇఒగా శైలేష్ చంద్ర

**ముంబయి, సెప్టెంబరు 27:** టాటామోటార్స్ శుక్రవారం ఉన్నతస్థాయి పదవుల్లో ప్రక్షాళన చేపట్టింది. వాణిజ్యవాహన తయారీ విభాగాన్ని ప్రత్యేక సంస్థగా మారుస్తోంది. టిఎంఎల్ వాణిజ్యవాహనాలు లిమిటెడ్ సంస్థగా అక్టోబరు ఒకటినుంచి వెలుగులోకి వస్తుంది. టాటా మోటార్స్‌కు ఇపుడు ఎండి సిఇఒగా శైలేష్‌చంద్ర బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఆయన కూడా అక్టోబరు ఒకటినుంచే బాధ్యతలు స్వీకరిస్తారని కంపెనీ ప్రకటించింది. ఆటోమేకర్ ఇపుడు ప్యాసింజర్ వాహనాలు, విద్యుత్ మొబిలిటీ సెగ్మెంట్‌పై ఎక్కువ ఫోకస్ పెంచింది. ఇప్పటివరకూ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ విభాగంలో పనిచేసిన శైలేష్ ఇకపై టాటామోటార్ఎండి సిఇఒగా మూడేళ్లకాలం పాటు కొనసాగుతారు. ప్యాసింజర్ వాహనాలు, ఈవీ బిజినెస్‌లు చూస్తారు. ప్రస్తుతం కెఎంపి విభాగంలో ఉన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్ వచ్చేనెల ఒకటవ తేదీ ఆ పదవినుంచి వైదొలిగి కొత్తగా ప్రారంబిస్తున్న టాటామోటార్స్ తేలికపాటి వాణిజ్యవిభాగానికి ఎండిసిఇఒగా వ్యవహరిస్తారు. ఇక కెఎంపిలో సిఎఫ్ఒగా ఉన్న పిబి బాలాజీ నవంబరు 17 నుంచి ఆ పదవి నుంచి వైదొలిగి జాగ్వార్ ల్యాండ్‌రోవర్ ఆటోమోటివ్ పిఎల్‌సీ యుకె విభాగానికి సిఇఒగా ఉంటారు. టాటామోటార్స్ బోర్డులో ఆయన నాన్ ఎగ్జిక్యూటివ్, నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా ఉంటారు. టాటామోటార్స్, టిఎం ఎల్‌సివిలో కూడా ఆయన బోర్డులో ఉంటారు. ఇక టాటామోటార్స్ ఎండి శేలేష్ చంద్ర సంస్థలె 1995లో ప్రొడక్షన్ మేనేజర్‌గా వచ్చారు.



# వరదనీటిలో మునిగిన పురానాపూల్ శ్మశాన వాటిక

### మూసీనది వరద వల్ల దెబ్బతిన్న సాలార్‌జంగ్ మ్యూజియం ప్రధాన రహదారి

### పూజారితో పాటు ముగ్గురిని కాపాడిన పోలీసులు

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** మూసీ నదికి ఉధృతంగా వరద నీరు రావటంతో పాతబస్తీ పురానాపూల్ మూసీనది ఆవరణలో ఉన్న శ్రీ శివాలయం జలమయం అయ్యింది. శివాలయం నీటితో నిండి పోయింది. శివాలయ లోని మొదటి అంతస్తులో ఉంటున్న పూజారి



నీటితో నిండిపోయిన శివాలయం, ఇన్‌సెట్- పూజారి హేమంత్ కుమార్ తివారిని క్రేన్‌తో సురక్షితంగా బయటకు తీసుకువస్తున్న దృశ్యం

హేమంత్ కుమార్ తివారితో పాటు మరో ముగ్గురిని హైడ్రా సిబ్బంది, కామాటిపుర పోలీసులు కలిసి క్రేన్ సహాయంతో బయటకు తీసుకు వచ్చారు. కాగా వరద నీరు వచ్చిన కిషన్‌బాగ్‌లోని అసద్‌బాబానగర్, మహమూద్‌నగర్ ప్రాంతాలను శనివారం బహదూర్‌పుర మండలం తహసీల్దార్ ఆర్.శంకర్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద వల్ల ఎటువంటి ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. మూసీనదిలో ఉన్న పురానాపూల్ శ్మశాన వాటిక లోపలకు ఎన్నడు లేనివిధంగా వరద నీరు వచ్చింది. దీంతో పురానాపూల్ శ్మశాన వాటికలో దహన సంస్కార కార్యక్రమాలు నిలిచి పోయాయి. వందలాది మంది ప్రజలు మూసీనదిలోని వరదను చూడటానికి తరలి వచ్చారు. మూసీ నదికి పెద్ద ఎత్తున వరదనీరు రావటంతో సాలార్‌జంగ్ మ్యూజియం రెండవ గేటు సమీపంలో ఎదురుగా ఉన్న రహదారి చివరి భాగంవరద నీటి వల్ల కొట్టుకుపోయింది. అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు వెంటనే అక్కడ ఎటువంటి సంఘటన జరగకుండా ముందుజాగ్రత్తగా బస్తాలలో ఇసుక దిబ్బలు, వల ఏర్పాటు చేశారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

బహిరంగ ఇ- టెండర్ ప్రకటన నం. DRM/Works/SBA/26/2025 తేది : 25.09.2025 PUB/1197

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు 15-00 గంటల వరకు మరియు ప్రతి దాని ఎదురుగా పేర్కొన్న తేదీ వరకు ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.:- 1., టెండర్ నం.:- E-26-CENTRAL-BZA-2025, పని వివరాలు:- పని పేరు: BZA డివిజన్: BZA-GDR విభాగం CLX: DEN/C/BZA అధికార పరిధిలోని ADEN/BPP సబ్ డివిజన్‌లోని CLX స్టేషన్ వద్ద గూడ్స్ షెడ్ అభివృద్ధి., పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు నెలలు), టెండర్ విలువ: రూ. 15,03,10,769.00, బయానా: రూ. 9,01,600.00, ముగింపు తేదీ: 17.10.2025.

క్ర.సం.:- 2., టెండర్ నం.:- E-28-Central-BZA-2025, పని వివరాలు:- పని పేరు: SW I: BZA-VSKP విభాగం: DEN/Central/BZA అధికార పరిధిలోని ADEN/EE సబ్-డివిజన్ కింద SSE/వర్క్స్/EE విభాగంలో NZD Km 470/0-470/21, EE యార్డ్ 488/2-487/40, EE గూడ్స్ యార్డ్ 488/2-488/23 మరియు EE-VAT UP 484/17-485/15 వద్ద ఆక్రమణ, అతిక్రమణను నివారించడానికి ప్రతిపాదిత సరిహద్దు గోడ నిర్మాణం. SW II: BZA-VSKP విభాగం: DEN/సెంట్రల్/BZA అధికార పరిధిలోని ADEN/EE సబ్-డివిజన్ కింద SSE/వర్క్స్/EE విభాగంలోని TOU, PAVP స్టేషన్ వద్ద Km 460/22 - 458/29 మరియు 454/10 - 455/10 వద్ద ఆక్రమణ, అతిక్రమణను నివారించడానికి ప్రతిపాదిత సరిహద్దు గోడ నిర్మాణం., పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు నెలలు), టెండర్ విలువ: రూ. 8,90,59,648.00, బయానా: రూ. 5,95,300.00, ముగింపు తేదీ: 21.10.2025.

క్ర.సం.:- 3., టెండర్ నం.:- E-18-South-BZA-2025, పని వివరాలు:- పని పేరు: SW 1: పని పేరు: SSE/W/GDR విభాగంలోని MBL స్టేషన్‌లో మనుబోలు గూడ్స్ షెడ్ అభివృద్ధి. SW 2: పని పేరు: SDM - SSE/W/OGL విభాగంలోని SDM స్టేషన్‌లో గూడ్స్ షెడ్ అభివృద్ధి, పూర్తి చేయు కాలం: 15 (పదిహేను నెలలు), టెండర్ విలువ: రూ. 18,93,89,265.00, బయానా: రూ. 10,97,000.00, ముగింపు తేదీ: 17.10.2025.

1. టెండర్ షరతులు / పని పూర్తి పేరు వివరాలు, పైన పేర్కొన్న పనుల సారూప్యత, అర్హత ప్రమాణాలు మొదలైన ఇతర వివరాలు www.ireps.gov.in వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి.
2. [illegible] www.ireps.gov.in వెబ్‌సైట్‌ను [illegible]
3. [illegible]
4. ఎటువంటి కారణం చూపకుండానే టెండర్లను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

బహిరంగ టెండర్ ప్రకటన నం.B-E29-TRD-TNDR-25-2025-26, తేది: 23.09.2025 PUB/1198
[illegible] IREPS [illegible]
టెండర్ నం.: B-E29-TRD-TNDR-25-2025-26, పని పేరు: [illegible]
సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ TRD / విజయవాడ

నం. B/SG. టెండర్ నోటీస్/12/ 2025-26, తేది: 26.09.2025 PUB/1199
భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు తేదీ: 21.10.2025 మధ్యాహ్నం 3.30 గంటల వరకు కింది పనుల కోసం ఇ- [illegible]

[illegible] టెండర్లను ఆహ్వానిస్తారు.

క్ర.సం.:- 1, టెండర్ నం. & పని పేరు: విజయవాడ డివిజన్: విజయవాడ డివిజన్‌లోని ANV, YLM స్టేషన్లలో IP ఆధారిత ఇంటిగ్రేటెడ్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఏర్పాటు. RDSO/SPN/TC/108/2019 వెర్షన్ 0.0 ప్రకారం Amdt. 1 లేదా తాజాది, టెండర్ విలువ రూ.: 2,21,04,144.80, బయానా రూ.: 2,60,500.00, CTB రూ.: లేదు, పూర్తి చేయు కాలం: 12 నెలలు,

వివరణ:- ముగింపు తేదీ మరియు సమయం: తేదీ: 21.10.2025, సమయం: 15.30 గంటలు.

1. టెండర్ షరతులు / పని పూర్తిగా, పైన పేర్కొన్న పనుల సారూప్యత, అర్హత ప్రమాణాలు మొదలైన ఇతర వివరాలు "www.ireps.gov.in" వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి.
2. టెండర్ ముగింపు తేదీకి ముందు "www.ireps.gov.in" వెబ్‌సైట్‌ను సందర్శించి, ఏదైనా టెండర్‌కు సంబంధించిన ఏవైనా మార్పులు/దిద్దుబాట్లను గమనించాలని కాగోరు టెండరుదారులకు సూచించడమైనది.
3. టెండర్ నోటీసు డివిజనల్ రైల్వే మేనేజర్ (సిగ్నల్ & టెలికాం), ఎస్.సి. రైల్వే విజయవాడ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది.
4. ఎటువంటి కారణం చూపకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ

ఇ- టెండర్ ప్రకటన నం. 35-2025, తేది : 26.09.2025 PUB/1200

భారత రాష్ట్రపతి తరఫున మరియు ఆయన తరఫున సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ కోఆర్డినేషన్ / గుంతకల్ వారు ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

ముగింపు తేదీ & సమయం: 23.10.2025 15:00 గంటలకు

క్ర.సం.: 1, టెండర్ నం.:- Engg-GTL-Coord-1949, పని వివరణ:- గుంతకల్ డివిజన్: గుంతకల్ డివిజన్‌లోని మిడ్ సెక్షన్ మ్యాన్డ్ LC గేట్లు LC 19 (VKI-YLK), LC 21 (CCI-MGB) మరియు LC 125 (ZPL-PSPY) యొక్క ప్రతిపాదిత ఇంటర్‌లాకింగ్‌కు సంబంధించి ఇంజనీరింగ్ పనులు., ప్రకటిత విలువ రూ.: 1,17,52,035.40, బయానా రూ.: 2,08,800.00

క్ర.సం.: 2, టెండర్ నం.:- Engg-GTL-Central-1950, పని వివరణ:- గుంతకల్ డివిజన్: SSE/Pway/KDP అధికార పరిధిలో [illegible] ప్రకటిత విలువ రూ.: 2,22,60,274.11, బయానా రూ.: 2,61,300.00

క్ర.సం.: 3, టెండర్ నం.:- Engg-GTL-Central-1951, పని వివరణ:- గుంతకల్ డివిజన్: SSE/Pway/GY అధికార పరిధిలో [illegible] SSE/Pway/PDL [illegible] ప్రకటిత విలువ రూ.: 3,03,64,952.41, బయానా రూ.: 3,01,800.00

క్ర.సం.: 4, టెండర్ నం.:- Engg-GTL-Central-1952, పని వివరణ:- గుంతకల్ డివిజన్: SSE/Pway/DHNE [illegible] SSE/Pway/NDL(S) [illegible] SSE/Pway/NDL(P) [illegible] ప్రకటిత విలువ రూ.: 2,11,58,060.43, బయానా రూ.: 2,55,800.00

[illegible] ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ [illegible]

No. G/W.496/TC/e-నోటీస్-35-2025 తేది 26/09/2025
డివిజనల్ రైల్వే మేనేజర్/ వర్క్స్, గుంతకల్
A1511

తదుపరి టెండరు నిబంధనలు/వివరాలను మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లను http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# జూనియర్ మహిళా హాకీలో భారత్ జట్టు ఓటమి

## 0-5 తేడాతో ఆస్ట్రేలియా విజయం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా అండర్ 21 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో భారత జూనియర్ మహిళా హాకీ జట్టు 0–5 తేడాతో ఓడిపోయింది. ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా కాన్‌బెర్రాలోని నేషనల్ హాకీ సెంటర్‌లో శనివారం జరిగిన భారత జూనియర్ మహిళల హాకీ జట్టు తన రెండో మ్యాచ్‌లో ఘోర అవమానాన్ని ఎదుర్కొంది. పోటీ ప్రారంభంలోనే భారత్ వెనుకబడిపోయింది. ఆతిథ్య జట్టు తరఫున మక్కైలా జోన్స్ (10వ నిముషం, 11, 52), సామి లవ్ (38), మిగాలియా హోవెల్ (50) గోల్స్ సాధించారు. తొలి మ్యాచ్‌లో 2–3 తేడాతో ఓడిపోయిన భారత్ తిరిగి పుంజుకోవాలని ప్రయత్నించినా ఆస్ట్రేలియా ప్రారంభం నుండే తన దూకుడును ప్రదర్శించింది. ఆతిథ్య జట్టు వరుసగా రెండుసార్లు మక్కైలా జోన్స్ ద్వారా గోల్ చేసింది, ఆమె 10వ, 11వ నిమిషాల్లో ఫీల్డ్ గోల్స్ చేసింది. రెండవ అర్ధభాగంలో ఆస్ట్రేలియా తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తూ తమ అవకాశాలను సద్వినియోగం చేసుకుంది. సామి లవ్ (38) ఫీల్డ్ గోల్‌తో ఆధిక్యాన్ని పెంచి 3–0తో ఆధిక్యాన్ని పెంచింది. భారత్ ఎదురుదాడుల ద్వారా ప్రతిస్పందించడానికి ప్రయత్నించినా, అది విఫలమైంది. నాల్గవ క్వార్టర్‌లో ఆస్ట్రేలియా పోటీని కైవసం చేసుకుంది. మిగాలియా హోవెల్ (50) గోల్ చేయడంతో, రెండు నిమిషాల తర్వాత మక్కైలా జోన్స్ (52) తన హ్యాట్రిక్ కొట్టింది. భారత్ తదుపరి ఈ నెల 29న అదే వేదికలో ఆస్ట్రేలియా జట్టుతో తమ మూడవ మ్యాచ్‌లో తలపడుతుంది.

# గోల్ఫ్ టాప్‌లో ప్రణవి



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన ప్రణవి ఉర్స్ లేడీస్ ఓపెన్ డి ఫ్రాన్స్‌లో స్థిరమైన ఆరంభాన్ని అందించింది. 1 అండర్ 70 స్కోరుతో మొదటి రోజు శనివారం ఫ్రాన్స్‌లోని డ్యూవిల్లెలో జరిగిన ఈవెంట్‌లో అగ్రగామి భారతీయురాలిగా నిలిచింది. ఆమె ప్రదర్శన ఆమెను గోల్ఫ్ బారియర్ డి డ్యూవిల్లెలో 23వ స్థానంలో నిలిపింది. మైసూరుకు చెందిన ఈ 21 ఏళ్ల ఈ అమ్మాయి కంపోజ్డ్ ఫ్రంట్ నైన్ ఆడింది. తొమ్మిది వరుస పార్స్‌లను రికార్డ్ చేసింది. బ్యాక్ నైన్‌లో, ఆమె చివరికి 10వ స్థానంలో బర్డీతో ముందుకు సాగి తర్వాత హోల్‌లోనే తిరిగి షాట్ ఇచ్చింది. అయితే, ఆమె 12వ స్థానంతో మరొక బర్డీతో త్వరగా కోలుకుని వరుసగా ఆరు పార్స్‌తో తన రౌండ్‌ను ముగించింది. ఇతర భారతీయుల విషయానికొస్తే ఒలింపియన్ దీక్షా డాగర్ 1 ఓవర్ 72 పరుగులు చేసి 54వ స్థానంలో నిలిచింది. ముందు తొమ్మిది స్థానాల్లో ప్రారంభించిన దీక్షా 5వ మరియు 7వ స్థానాల్లో బోగీలతో తడబడింది, కానీ 9వ స్థానంలో బర్డీతో ఒకదాన్ని వెనక్కి తీసుకుంది. ఆమె 12వ స్థానంలో మరొక బర్డీని జోడించింది, అయినప్పటికీ 17వ స్థానంలో ఒక బోగీ వదిలివేసింది. టీనేజర్ అవని ప్రశాంత్ 2ఓవర్లలో 73 పరుగులు చేసి 70వ స్థానంలో నిలిచింది. ఆమె రౌండ్‌లో రెండు బర్డీలతో నాలుగు బోగీలు ఉన్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటికీ త్వేసా మాలిక్, నాలుగు బోగీలు మరియు కేవలం ఒక బర్డీతో 3ఓవర్లలో 74 పరుగులు చేసి 82వ స్థానంలో నిలిచింది. లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానంలో ఇటలీకి చెందిన అలెసియా నోబిలియో 6 అండర్ 65 స్కోరుతో అద్భుతంగా మెరిసింది. ఆమె తన మొదటి ఐదు హోల్స్‌లో మూడు బర్డీలతో ఓపెనింగ్ చేసి ఒక షాట్ ఆధిక్యాన్ని సాధించింది.



## వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్స్‌లో..

# శీతల్, తోమన్‌కు టైటిళ్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్–2025లో పారా కాంపౌండ్ ఆర్చర్లు శీతల్ దేవి, తోమన్ కుమార్ భారత్‌కు మొట్టమొదటి వ్యక్తిగత ప్రపంచ టైటిళ్లను గెలుచుకున్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయంగా అరంగేట్రం చేసిన తోమన్ కుమార్ టోర్నమెంట్‌లో అసాధారణమైన షూటింగ్‌ను ప్రదర్శించి తన తొలి వ్యక్తిగత ప్రపంచ పతకాన్ని గెలుచుకున్నాడు. ఆల్ ఇండియా కాంపౌండ్ ఓపెన్ ఫైనల్‌లో, అతను తన స్వదేశీయుడు రాకేష్ కుమార్‌తో పోటీ పడ్డాడు. అయితే, నాటకీయ పరిణామాలలో రాకేష్ వైదొలగాల్సి వచ్చినప్పుడు, తోమన్ మొదటి సెట్ తర్వాత ఛాంపియన్‌గా నిలిచాడు. అనుభవజ్ఞుడైన రాకేష్ కుమార్ తొలి వ్యక్తిగత ఫైనల్ లో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాగా మహిళల కాంపౌండ్ ఫైనల్‌లో ప్రపంచ, పారాలింపిక్ ఛాంపియన్ అయిన తుర్కియేకు చెందిన ఓజ్నూర్ కురే గిర్డిని ఓడించి, వ్యక్తిగత ఈవెంట్లలో శీతల్ భారత్ తరపున డబుల్ గోల్స్ సాధించింది. శీతల్ కి ఇది వరుసగా రెండో ఫైనల్. కానీ ఆమె అదే ప్రత్యర్థిని ఓడించడం ద్వారా 2023 లో జరిగిన తన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. అంతకుముందు ఆమె డిఫెండింగ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ ఛాంపియన్ సరితతో కలిసి మహిళల కాంపౌండ్ ఓపెన్ డబుల్స్ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి రజత పతకాన్ని సాధించింది. ఈ జంట ఫైనల్‌లో టర్కియే చేతిలో గణనీయమైన ఓటమిని ఎదుర్కొంది, చివరి సెట్‌లో వరుసగా రెండు బాణాలు 8రింగ్‌లోకి దిగాయి.

## ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌కు..

# రోహిత్, కోహ్లీకి షాక్


### స్క్వాడ్‌లో బిగ్ స్టార్స్‌కు ప్లేస్ మిస్.. సెలక్టర్ల ప్లాన్ ఛేంజ్



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఆస్ట్రేలియాతో ఈ నెల 30 నుండి ప్రారంభం కానున్న వన్డే సిరీస్ కోసం ఇండియా జట్టును ప్రకటించారు. ఈ జట్టు ఎంపికలో బిసిసిఐ సెలక్టర్లు అనూహ్య మార్పులు చేశారు. రోహిత్, కోహ్లీ పేర్లు జట్టులో లేవు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఈ ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా తరఫున ఆడనున్నాడు.

ఈ సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది. కాగా సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు రోహిత్, కోహ్లీ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని భావిస్తూ అందుకు సిద్ధమవుతున్న తరుణంలో సెలక్టర్లు తీసుకున్న నిర్ణయం పెద్ద షాక్‌కు గురి చేసింది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు తలపడే టీమిండియా స్క్వాడ్‌లో వీరిద్దరికి చోటు కల్పించకుండా అనూహ్యంగా సెలక్టర్లు తమ ప్లాన్‌ను మార్చుకున్నట్లు తెలుస్తోంది. దీంతోనే వారిద్దరిని భారత్ జట్టుకు దూరంగా ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. బిసిసిఐ ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది.

మొదటి వన్డేకు ఇండియా స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభ సిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్ ఉండగా, రెండు, మూడో వన్డేలకు ఇండియా స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్‌కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్ ఉన్నారు.



## వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంప్స్‌లో

# శైలేష్‌కు స్వర్ణం.. వరుణ్‌కు కాంస్యం

### పతక రౌండ్‌కు తెలంగాణ దీప్తి అర్హత

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్–2025 ఆతిథ్య జట్టుకు అద్వితీయ విజయాలతో ప్రారంభమైంది. న్యూఢిల్లీలో శనివారం జరిగిన ఈ టోర్నీలో పురుషుల హైజంప్‌లో శైలేష్ కుమార్ స్వర్ణం, వరుణ్ సింగ్ భాటి కాంస్య పతకం సాధించగా, తెలంగాణ యువతి దీప్తి జీవన్‌జీ పతక




రౌండ్‌కు అర్హత సాధించింది. టోర్నమెంట్‌లో భాగంగా టి42 విభాగంలో శైలేష్ 1.91 మీటర్ల తో జంప్ చేసి కొత్త ఛాంపియన్‌షిప్ రికార్డును నెలకొల్పాడు. ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ అయిన యుఎస్‌ఎ కు చెందిన ఎజ్రా ఫ్రెచ్ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఫ్రెచ్ మరియు భాటి ఇద్దరూ 1.85 మీటర్ల ఉత్తమ క్లియరెన్స్‌తో ముగించారు, కానీ కౌంట్‌బ్యాక్‌లో, అమెరికన్ భారత క్రీడాకారిణిని ఓడించి పోడియంపై రెండవ స్థానంలో నిలిచాడు. ఇక మహిళల 400 మీటర్ల టీ20 ఈవెంట్‌లో మొదటి స్థానంతో దీప్తి జీవన్‌జీ పతక రౌండ్‌కు అర్హత సాధించింది. ఈ 22 ఏళ్ల అథ్లెట్ మహిళల 400 మీటర్ల టీ20 ఈవెంట్ రౌండ్ 1 రెండవ హీట్‌లో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఇందుకు ఆమెకు 58.35 సెకన్ల సమయం పట్టింది. ఇది ఆమె సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన.

# ఫ్యామిలీఅంతా కలిసి చూసేలా ఉంటుంది..

## 'ర్యాంప్ మీట్'లో హీరోకిరణ్ అబ్బవరం



**సక్సెస్ ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "రేర్యాంప్" ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "రేర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ర్యాంప్ మీట్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరచయిత రవి మాట్లాడుతూ, సినిమాలో హీరో ఎంత స్ట్రగుల్ అయితే ప్రేక్షకులకు బాధగా అనిపిస్తుంది. కానీ ఈ సినిమా హీరో ఎంత స్ట్రగుల్ అయితే ప్రేక్షకులు అంత ఎంటర్ టైన్ అవుతారు.అక్టోబర్ 18న మనం ఆ ఎంటర్ టైన్ మెంట్ థియేటర్స్ లో చూడబోతున్నామని అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మకడలి మాట్లాడుతూ, నేను కిరణ్ అబ్బవరంతో చేస్తున్న ఫస్ట్ మూవీ ఇది. ఆయన గత చిత్రాల కంటే వందరెట్లు ఎనర్జీతో నటించారు. డైరెక్టర్ నాని కథ చెబుతున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. కథ చెప్పినదానికంటే ఇంకా బాగా తెరకెక్కించాడు. హీరోయిన్ యుక్తికి కథలో చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది.. కె ర్యాంప్ మూవీ మంచి సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ , ఈ సినిమా ఫుల్ ఎనర్జీ, ఎంటర్ టైన్ మెంట్ తో ఉంటుంది. నువ్వు ఎంత స్క్రిప్ట్ లో రాస్తే ఎంత పర్ ఫార్మ్ చేస్తా అని కిరణ్ అన్న ఎంకరేజ్ చేసేవారు. హీరోయిన్ క్యారెక్టర్ కూడా అంతే ఎంటర్ టైనింగ్‌గా ఉంటుంది. సినిమా బాగా రావాలి అని చెబుతూ నేను సినిమా కోసం ఏది కావాలన్నా ఇచ్చారు. మా ప్రొ. థియేటర్స్ లో సినిమా చూస్తున్నప్పుడు కూడా కిరణ్ అబ్బవరం ర్యాంప్ అనే అనుకుంటారు. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ పేరు కుమార్. కిరణ్ అన్న పర్ ఫార్మెన్స్, సపోర్ట్ గురించి తర్వాత మరింత డీటెయిల్‌గా చెబుతానని అన్నారు.హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ, కె ర్యాంప్ మూవీలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో కిరణ్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది.. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ కె ర్యాంప్ మూవీని మేమంతా చూశాం. సినిమా చూస్తూ అన్ని ఏజ్ గ్రూప్స్ వాళ్లం చాలా ఎంజాయ్ చేశాం. సినిమా సక్సెస్ మీద కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. ఈ దీపావళికి థియేటర్స్ కు వచ్చే అన్ని వర్గాల ప్రేక్షకులను కె ర్యాంప్ ఎంటర్ టైన్ చేస్తుంది. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ ఇది. మా టీమ్ అంతా బాగా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ వల్లే సెట్స్‌లో ఎంతో కంఫర్ట్ గా షూటింగ్ చేశాం. కథలో ఉన్న ఫన్ ను సెట్స్ లోనూ ఫీల్ అయ్యాం. మళ్లీ కాలేజ్ కు వెళ్లిన వైబ్ కలిగింది. నాతో ఈ మూవీ చేసిన ప్రొడ్యూసర్స్, రాజేశ్, శివ గకి థ్యాంక్స్. హీరోయిన్ యుక్తికి హీరోతో ఈక్వల్ ఇంపార్టెన్స్ ఉన్న క్యారెక్టర్ ఉంది. తన పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీతో కలిసి చూసి కె ర్యాంప్ మూవీని ఎంజాయ్ చేస్తారు. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి, వెంకీ, రెడీ..ఇలాంటి చిత్రాలు చూశారు. ఈ సారి మా కె ర్యాంప్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంతో మీకు కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ దక్కుతుంది. నేను మాటిస్తున్నా అన్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, యుక్తి రేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెల కిషోర్ తదితరులు.


తెర




# రెట్రో లుక్‌తో యుద్ధానికి సై అంటున్న మోహన్ బాబు..

న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ది ప్యారడైస్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ చిత్ర పోస్టర్స్, గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. ఇక ఈ సినిమాను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రెస్టీజియస్‌గా డైరెక్ట్ చేస్తున్నారు.కాగా, ఈ సినిమాలో విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ డా.ఎం.మోహన్ బాబు నటిస్తున్నట్లు మేకర్స్ నేడు ప్రకటించారు. ఆయనకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే, తాజాగా ఆయన పోషిస్తున్న షికంజ మాలిక్ రెట్రో లుక్‌తో నోటిలో సిగార్, చేతిలో గన్ పట్టుకుని స్టైలిష్‌గా నడుస్తున్న పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌తో మోహన్ బాబు పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

ఇక ఈ సినిమాలో అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు .




# యూత్‌ఫుల్ లవ్ స్టోరీ 'మేఘాలు చెప్పిన ప్రేమకథ'



**రీసెంట్‌గా** టీజర్ ట్రైలర్ లతోనే ఎంతో అందంగా కనిపించి యువతని కట్టిపడేసే మ్యూజిక్, అద్భుతమైన లొకేషన్స్‌తో తెరకెక్కిన మేఘాలు చెప్పిన ప్రేమకథ చిత్రం థియేటర్ లో అలరించి ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. ఒక మధురమైన ప్రేమకథను అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా, దర్శకుడు విపిన్ ఈ ప్రేమకథకు సరికొత్త శైలీలో తీర్చిదిద్ది విజయం సాధించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు నగేష్ అగస్త్య అలాగే రబియా హీరో హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రం ఈ సెప్టెంబర్ 26 నుంచి సన్ నెక్స్ట్ యాప్ లో అందుబాటులోకి వచ్చేసింది. అందమైన లొకేషన్స్ లో కనుల పండుగలా ఉంటుంది ఈ చిత్రం. కుటుంబంతో పాటు హాయిగా చూడదగ్గ చిత్రం. కథలోని భావోద్వేగాలు మనసును ఆకట్టుకుంటాయి. హీరో, హీరోయిన్ మధ్య సన్నివేశాలు చాలా అద్భుతంగా ఉంటాయి. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుంది. అలాగే హీరోయిన్ రాబియా తూన్ మేఘన పాత్రలో ఇమిడిపోయారు. చాలా ఉత్సాహంగా సహజత్వం ఉట్టిపడేలా నటించారు. ముఖ్యంగా ఆమె వ్యంగ్యహాస్యం, ఉల్లాసం ప్రేక్షకులను కట్టిపడేసింది. సపోర్టింగ్ క్యారెక్టర్ లో రాధికా శరత్‌కుమార్, సుమన్, తులసి, ఆమని పాత్రలు సినిమాకు మరింత బలం చేకూర్చాయి. థియేటర్లో ప్రేక్షకులు మనసు దోచుకున్న కుటుంబ సమేతంగా తప్పక చూడాల్సిన ఫీల్‌గుడ్ మ్యూజికల్ లవ్ ఎంటర్‌టైనర్ చిత్రం మేఘాలు చెప్పిన ప్రేమకథ. ఈ దసరా పండుగ సెలవుల్లో ఫ్యామిలీ ఆడియెన్స్ లో ఓటిటిలో మంచి ఛాయిస్‌గా నిలుస్తుంది.

## పూల పండుగ



జగతి యందు తీరొక్క పూలతో
జరుపుకొనే పూల పండుగ
మన తెలంగాణ బతుకమ్మ !
ప్రకృతి, సంస్కృతి, సంప్రదాయల
మేళవింపుతో ...
రంగు రంగుల పూల శిఖరాల
గుబాళింపుతో ... ఆడి పాడే
మన తెలంగాణ బతుకమ్మ !

బతుకమ్మ ఆట, పాటల్లో ఓ కథ,
ఓ స్ఫూర్తి, ఓ ఆశ, ఓ శ్వాస
బతుకునిస్తూ ... ఉంటుంది.
ఈ పండుగను తెలంగాణ
ఆడబిడ్డలు తమ ఆత్మగౌరవంగా
భావిస్తూ ...
బతుకమ్మను ఓ శక్తి స్వరూపంగా
కొలుస్తూ ... ఆడేను, పాడేను
మన తెలంగాణ బతుకమ్మ !!!

**- బి. పాండురంగ**

## తెలుసుకుందాం..

ఆడ శిశువుల మెదడులో జ్ఞాపకశక్తి, భావోద్వేగ నియంత్రణకు సంబంధించిన ప్రాంతాల్లో గ్రే మ్యాటర్ ఎక్కువగా ఉంటుంది. అదే మగ శిశువుల్లో అయితే అనుభూతుల విశ్లేషణ, మోటారు నియంత్రణ చేసే మెదడు భాగాల్లో వైట్ మ్యాటర్ అధికంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి.

# 'ఉత్తమ దర్శకురాలి'గా అవార్డు..



పురుషాధిక్యత, స్త్రీల పట్ల వివక్ష, అమ్మాయిలకు బాల్యవివాహాలు.. ఇలాంటి నేపథ్యంలో పుట్టిపెరిగి సినిమాల్లోకి రావాలని కలలు కనడం నిజంగా సాహసమనే చెప్పాలి. ఇలాంటి ప్రతికూలతలన్నీ అధిగమించి ఆమె చేసిన సాహసం సఫలీకృతమైంది. చిత్ర దర్శకురాలిగా, కథా రచయితగా తనను తాను నిరూపించుకోవడమే కాదు.. తాను తీసిన తొలి చిత్రానికి ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అవార్డు వరించింది. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ సినీ దర్శకురాలు అనుపర్ణ రాయ్. ఇటీవల 82వ 'వెనిస్ చిత్రోత్సవం'లో తాను తీసిన చిత్రం 'సాంగ్స్ ఫర్ టెన్ ట్రీస్'కు నూతన దర్శకుల 'ఉత్తమ దర్శకురాలి'గా అవార్డు అందుకుంది అనుపర్ణ. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ చిత్ర దర్శకురాలిగా చరిత్ర సృష్టించింది.

**ఆ ఉద్యోగాలు నచ్చలేదు! .....** పశ్చిమబంగలోని పురులియా అనే ప్రాంతంలో పుట్టి పెరిగింది అనుపర్ణ. అక్కడ అడుగడుగునా పురుషాధిపత్యం ఎక్కువ. 'మా ఊరి పాఠశాలలో అబ్బాయిలకు పుస్తకాలిచ్చి మరీ చదువుకోమని ప్రోత్సహించేవారు. అమ్మాయిలకు రేషన్ బియ్యం ఇచ్చి స్త్రీలకు వంటిల్లే ప్రపంచమని పరోక్షంగా చెప్పేవారు. నేను ఈ ఆంక్షలకు కట్టుబడి ఉండాలను కోలేదు. అందుకే ఎవరేమన్నా పట్టించుకోకుండా చదువుపై శ్రద్ధపెట్టా. అదే మనకు గుర్తింపు తెచ్చిపెడుతుందని ముందుకు సాగుతుంది. ఆంగ్ల సాహిత్యం పూర్తయ్యాక ఢిల్లీ వెళ్లా. అక్కడే మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశా. చదువు పూర్తయ్యాక మొదట్లో కాల్ సెంటర్‌లో కొన్నాళ్ల పాటు పనిచేశా. ఆపై ముంబయి వచ్చి ఓ ఐటీ కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విధులు నిర్వర్తించా. అయితే ఈ ఉద్యోగాలేవీ నాకు సంతృప్తి ఎందుకంటే నేను కోరుకున్న కెరీర్ ఇది కాదు. నాకు చిన్నతనం నుంచి పుస్తకాలు చదవడం, కథలు రాయడమంటే చాలా ఇష్టం. ఈ మక్కువతోనే ఉద్యోగం వదిలేసి సినిమాలా రావాలనుకున్నా.అని చెబుతుంది అనుపర్ణ.

**.. 50 సీన్ల కథే సినిమాగా..!** అది నటనైనా దర్శకత్వమైనా.. ఇలా చిత్ర రంగానికి చెందిన ఏ డిగ్రీనైనా రాణించాలంటే అంత సులభం కాదు. అవకాశాల కోసం నిర్మాణ సంస్థల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి ఉంటుంది. తాను ఇలాంటి ప్రయత్నాలెన్నో చేశానంటోంది అనుపర్ణ. సినిమాల్లోకి రావడమంటే మాట్లాడుకోవడం సులభం కాదు. నేనూ అవకాశాల కోసం ఎంతో ఎదురుచూశా. ఎన్నో ప్రయత్నాలు చేశా. ఈ కోరికనే ఎక్కువ మొత్తంలో బడ్జెట్, నిర్మాణ సంస్థల సహకారం లేనిదే మనమేమీ చేయలేమని నాకు అర్థమైంది. అయితే లక్కీగా 2023లో నాకు 'రన్ టు ది రివర్' అనే సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. ఇది మంచి గుర్తింపునివ్వడంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. దాంతో గత మూడేళ్లుగా నేను రాసుకుంటూ వచ్చిన కథను సినిమాగా తీయాలనుకున్నా. ఇలా అద్దె గదిలో నివాసముంటూనే 'సాంగ్స్ ఆఫ్ టెన్ ట్రీస్' కథ రాసుకున్నా. నిజానికి నేను రాసింది 50 సీన్లకు సరిపడే కథ మాత్రమే! మిగిలినదంతా చిత్రీకరణ జరిగేటప్పుడు ఆటోమెటిక్‌గా నా మనసులో కలిగిన భావాలను కథకు జతచేసి సినిమా పూర్తిచేశా. ముంబయికి వలస వచ్చిన ఇద్దరు మహిళల చుట్టూ అల్లుకున్న కథ ఇది. వాళ్లిద్దరి మధ్య స్నేహం, ఇంత పెద్ద మహిళా నగరంలో వాళ్ళు ఎదుర్కొన్న పలు దా సవాళ్లు, సమస్యలు.. వంటి అంశాలన్నీ తెరపై ప్రతిబింబిస్తాయి.. అంటోంది దర్శకురాలు.

**చీర వెనుక కథ ఇదీ!** ఇలా అనుపర్ణ తీసిన ఈ సినిమా తాజాగా అంతర్జాతీయ పురస్కారం గెలుచు కుంది. ఇటీవలే 82వ 'వెనిస్ చిత్రోత్సవం'లో పోటీపడిన ఈ చిత్రం నూతన దర్శకుల బృందం 'ఉత్తమ దర్శకురాలి'గా అవార్డును తెచ్చిపెట్టింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న తొలి భారతీయ చిత్ర దర్శకురాలిగా చరిత్రకెక్కింది అనుపర్ణ. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు, తమ ప్రాంతపు ఆర్ట్ వర్క్ ని ప్రతిబింబించేలా చీరకట్టులో ముస్తాబై వెనిస్ వేదికపై అడుగుపెట్టిన ఆమె.. అవార్డు అందుకుంటూ ఒకింత ఎమోషనలైంది. 'ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన నేను సినిమా రంగంలోకి అడుగుపెట్టడానికి ఎంతో కష్టపడ్డా.. సినిమాల్లోకొస్తానంటే మొదట మా అమ్మానాన్నలు, స్నేహితులు వద్దంటే వద్దన్నారు. ఇందులో నేను రాణిస్తానో, లేదోనని సందేహించారు. కానీ ఇప్పుడు వాళ్లే నన్ను చూసి గర్వపడుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును నన్ను సినిమాల్లోకి రావద్దన్న చోటికే తీసుకెళ్తుండడం చాలా సంతోషంగా ఉంది. గర్వంగా అనిపిస్తోంది. ఇక నేను కట్టుకున్న చీర గురించి ప్రత్యేకంగా చెప్పాలి. బేసిగ్గా నేనో శారీ లవర్‌ని ఎక్కడికెళ్లినా చీరకట్టులోనే వెళ్లడానికి ఇష్టపడతాను.. ఈ వేదికపైనా అదే అటైర్‌ని ఎంచుకోవచ్చు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు, మా ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పురులియా ట్రైబల్ వాల్ పెయింటింగ్స్‌ని ప్రతిబింబించేలా ఈ చీరను నా ఫ్రెండ్ ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్నా. మొత్తానికి నాకిష్టమైన చీర కట్టులో అవార్డు అందుకోవడం ఓ గొప్ప అనుభూతి! మాతృ దేశ సినీ ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన భావన కలుగుతోంది' అంటోంది అనుపర్ణ. భవిష్యత్తులో సమాజంలో స్ఫూర్తి నింపే కథలతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకుంటోన్న ఈ మహిళా దర్శకురాలి ప్రతిభను పలువురు కొనియాడుతున్నారు. □

## నేటి అలంకరణ

## శ్రీ మహాచండీదేవి



"రక్ష రక్ష జగన్మాతర్దేవి ! మంగళ చండికే
హారికే విపదాం రాశేః ! హర్ష మంగళకారికే
హర్ష మంగళ దక్షేచ శుభే మంగళ చండికే
మంగళ మంగళార్హేచ ! సర్వ మంగళ మంగళే
సదా మంగళ దే దేవి ! సర్వేషాం మంగళాలయే"
దేవానాం కార్యసిద్ధర్థ్యం మావిర్భవతిసా యదా !
ఉత్పన్నేతి తదా లోకే సా నిత్యా ప్యభిధీయతే !!

దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ త్రిశక్తి స్వరూపిణిగా మహాచండిగా అమ్మవారు ఉద్భవించింది. అమ్మవారిలో సర్వదేవతలు కొలువై ఉన్నారు.

– చండీదేవి అవతార విశ్లేషణ : చండీదేవి కాళీదేవిని పోలి ఉంటుంది. దయగల రూపంలోను ఒక్కొక్కసారి ఉగ్రరూపంలోను దర్శనమిస్తుంది. దయగల రూపంలో ఉన్నపుడు ఉమా, గౌరి, పార్వతి లేదా హైమవతి, శతాక్షి, శాకాంభరీ దేవి, అన్నపూర్ణ, జగన్మాత మరియు భవానీ అని పిలుస్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు దుర్గ, కాళి మరియు శ్యామ, చండీ లేదా చండిక, భైరవి, చినమస్త మొదలైన పేర్లతో పిలువబడుతుంది. నవరాత్రుల మహోత్సవాల్లో దుర్గాదేవి తొమ్మిది రూపాల్లో ఒకటైన చండీదేవి అవతారం ఎలా జరిగిందంటే రాక్షసులు ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించడానికి వచ్చినపుడు దేవతలందరూ ఒకేచోట సమావేశమై పరమశివుడి దగ్గరకు వెళ్లి రాక్షసుల ఆగడాలను వివరించగా పరమశివుడు మాతృదేవతను ఆరాధించమని తెలుపగా మధుకైటబ, మహిషాసుర, శుంభనిశుంబ ఇత్యాధి రాక్షసులను సంహరించడానికి మాతృదేవత అనుగ్రహంతో తల్లి మహాకాళి ఛండి రూపాన్ని దాల్చింది.

**అమ్మవారి పూజ ఫలితం :** అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లే. అమ్మవారి అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారుతారు. ప్రార్థిస్తే కోరిన కోరికలు సత్వరమే లభిస్తాయి. బ్రహ్మాది దేవతలు అమ్మవారి వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్ర కదంబమే చండీ లేదా దుర్గా సప్తశతి.

వస్త్రం : బంగారు రంగు వస్త్రం
పుష్పాలు : పసుపురంగు పూలు
నైవేద్యం : తెల్ల నువ్వులు కలిపిన బెల్లపు పొంగలి
మంత్రం : ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే 108 సార్లు పఠించాలి
"ఐం అనగా సరస్వతి, హ్రీం అనగా లక్ష్మి, క్లీం అనగా గౌరి,
విచ్చే అన్నగా రమ్మని వేడుకోలు"

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**

# పర్లేదు.. ఏడవనివ్వండి !



ఏదైనా కావాలి అని పిల్లలు ఏడవడం ఆలస్యం.. 'అమ్మమ్మా.. వద్దమ్మా' అని బతిమాలేస్తాం. అన్నం తిన్ననో మరింకెలాగో మొండికేస్తే చాలు కోరిందల్లా తెచ్చి చేతిలోపెడతాం. ఇలాగైతే వాటి విలువ వాళ్లకెలా తెలుస్తుంది? కాబట్టి.. కిందపడో ఏదైనా గాయం తగిలో ఏడుస్తుంటే వాళ్ల ధ్యాస మళ్లించాలినసందే. బుజ్జగించి ఏడుపు ఆపేలా చూడాల్సిందే. వద్దన్న పనిచేసో.. లేదన్న వస్తువు కావాలనో ఏడుస్తోంటే మాత్రం వాళ్లనలా వదిలేయండి. మనసు చివుక్కుమన్నా.. ఆ గోలకి తల నొప్పి వచ్చినా పట్టించుకోవద్దు. అప్పుడే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం, తమని తాము సంభాళించుకోవడం వంటివి పిల్లలకు తెలుస్తాయి. అలాగే ప్రతి చిన్నదానికీ ఏడుపే పరిష్కారం కాదని తెలుస్తుంది. ఇక అలక! వాళ్లకి వాళ్లు హాని తలపెట్టుకోవడం, ఇంట్లో వస్తువులను పగులుకొట్టడం వంటివి చేయనంతవరకూ దాన్నీ పట్టించుకోవాల్సిన పనిలేదు. అలాగని అలా చేస్తే ఇవ్వమనీ కాదు. వారించాలి, ఆపడానికి ప్రయత్నించాలి. అంతేకానీ అడిగింది ఇవొవ్వద్దు. అలాకాకుండా అన్నం తినకున్నా, మాట్లాడకుండా కూర్చున్నా, కిందపడి ఏడుస్తున్నా పట్టించుకోవద్దు. లేదంటే 'ఇలా చేస్తేనే కావాల్సినవి వస్తా'యన్న భ్రమలోకి వెళ్లిపోతారు. తీరా పెద్దయ్యాక మార్చాలన్నా కష్టమే కాబట్టి, వదిలేయండి. అంతకుముందు ఇస్తానన్నవీ ఇవ్వొద్దు. అప్పుడు గోలచేస్తే అడిగినవి రాకపోగా.. వచ్చేవీ దక్కకుండా పోతాయని అర్థమవుతుంది.

## నేడు వెన్న ముద్దల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో 8వ రోజైన వేపకాయ బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు తదితర పూలను ఎనిమిది ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం దంచి, నువ్వులు, వెన్న కలుపుతారు. వాటి ముద్దలు చేస్తారు. □

# అటుకుల ప్రసాదాలు

## అటుకుల బూరెలు ..

**కావలసినవి :** బియ్యప్పిండి రెండుకప్పులు, మినపప్పు, బెల్లం తరుగు: ఒకటిన్నర కప్పు, మందంగా ఉండే అటుకులు: రెండు కప్పులు, కొబ్బరి తురుము: అరకప్పు, ఉప్పు: పావుచెంచా, యాలకుల పొడి: పావుచెంచా, నూనె: వేయించేందుకు సరిపడా.



**తయారీ విధానం :** 1. మినపప్పును నాలుగైదు గంటలు నానబెట్టుకుని ఆ తరువాత మెత్తగా రుబ్బి పెట్టుకోవాలి. ఇందులో బియ్యప్పిండి,ఉప్పు వేసుకుని కాస్త చిక్కగా తోపుపిండిని సిద్ధంచేసుకోవాలి. 2. అటుకుల్ని జల్లించుకుని, కడిగి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయిని పెట్టి బెల్లం తరుగు వేసి.. పావువకప్పు నీళ్లుపోయాలి. బెల్లం కరిగి చిక్కనిపాకంలా మారుతున్నప్పుడు అటుకులు,కొబ్బరి తురుము యాలకులపొడి వేసిబాగా కలిపి దగ్గరకు అయ్యాక దింపేయాలి. 3. అటుకుల మిశ్రమం చల్లగా అయ్యాక చిన్నచినన ఉండల్లా చేసుకుని బియ్యప్పిండి మిశ్రమంలో ముంచి..కాగుతున్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని తీసుకుంటే చాలు. కమ్మని బూరెలు సిద్ధం.,


## అటుకుల కేసరి..



**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అరకప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్- అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకుల వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి,కొద్దిగా నీళ్ల పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపలాలి. అంతే కేసరి సిద్ధం.

## బెల్లం మిఠాయి..



**కావలసినవి :** అటుకులు-2 కప్పులు,కొబ్బరి తురుము – కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అరచెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు,

**తయారీ :** జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించితేసరి, అటుకులు కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.

## మోదకం ..



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు యాలకుల పొడి- అరచెంచా, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ – కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## అటుకుల లడ్డు...



**కావలసినవి :** అటుకులు- రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము – అర కప్పు, యాలకులపొడి-అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచాదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే..మిక్‌నసడే ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

## తియ్యటి అటుకులు ..



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు – రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుప్చ ఫుడ్, కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి ఆటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షనీయంగా ఉంటుంది. □

# మెనోపాజ్‌లో ఉన్నారా?



అందరికీ అందుబాటులో ఉండే పోషకాల గని.. వేరు సెనగ.. ముఖ్యంగా ఇవి మెనోపాజ్ దశలో ఉన్న మహిళల ఇబ్బందులినఓన తగ్గిస్తాయట. ఈ గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్స్ వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమట వంటివి అదుపులో ఉంచుతాయి. వీటిల్లో కాల్షియం, విటమినక్ కె, మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్లఎముక బలాన్ని పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రిస్కని తగ్గిస్తాయి. మెనోశాచ్చురేటెడ్, పాలీ ఆన్‌శాచ్చురేటెడ్ కొవ్వులు ఒంట్లోని ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె వ్యాధి ముప్పుని తగ్గిస్తాయి. వేరుసెనగలో ఉండే నరటిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ సెరటోనిన్‌గా మారి భావోద్వేగాల హెచునచతుగ్గులను సమం చేస్తుంది. పోషకాల లేమి, రక్తహీనతకు పల్లీలు చెక్‌పెడతాయి. గుప్పెడు వేరుసెనగ గింజల్ని తిని చూడండి. రక్తపోటు అదుపులో ఉంటుంది. అంతేనా, ఇందులో యాంటీఏజింగ్ కాంపౌండ్ మాలిక్యుల్ రెస్‌వెరట్రాల్ చర్మాన్ని

# ఉదయాన్నే ప్రశాంతంగా..



ఏం చేస్తాం? అందరిలానే బ్రష్, వంట.. **అంటూ జాబితా తీయొద్దు.** మీకోసం మీరేం చేస్తున్నారో ఆలోచించండి. ఎందుకంటే రోజంతా బాగుండాలన్నా, మనసు ప్రశాంతంగా ఉండాలన్నా దాన్ని అందంగా తీర్చిదిద్దుకోవాలి అంటున్నారు నిపుణులు. ఉదయం లేవగానే చకచకా పనుల్లో పడతారా? కొద్దిసేపటికే అలసట కమ్మేస్తుంది కదూ ! అలాకాకుండా లేవగానే మీకోసమంటూ ఓ మంచి టీనో, కాఫీనో పెట్టుకొని నింపాదిగా తాగండి. ఆ తరవాతే పనుల్లోకి దిగండి. మళ్లీ సాయంత్రమే టీ లేదా కాఫీ అప్పటివరకూ ఆకలేసినా, ఊసుపోకపోయినా దాని జోలికి వెళ్లొద్దు. వీలుంటే పండ్ల ముక్కలను కోసిగానీ, జ్యూస్‌గా గానీ చేసి పెట్టుకోండి. ఇవి తింటే ఆకలీ తీరుతుంది. శరీరానికి కావాల్సిన శక్తీ అందుతుంది. ఉదయం నిద్ర లేవగానే చేశామా సరే! ఏ మాత్రం సమయం దాటినా వ్యాయామం చేయడానికి శరీరం మొరాయిస్తుంది కదూ ! అలాంటప్పుడు ప్రాణాయమం, ధ్యానం వంటివైనా చేయండి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇంకా ఉదయం 9 గంటల లోపు నీరెండలో కనీసం పది నిమిషాలైనా నడవండి. ఇది శరీరానికి కావల్సిన డి విటమిన్ అందించి, శరీరాన్ని దృఢంగా మారుస్తుంది. అంతేకాదు 'డొపమైన్' హార్మోను విడుదలకూ సాయపడుతుంది. అలా రోజంతా ఆనందంగా ఉండొచ్చు. కాలక్షేపం అనగానే చేయి ఫోన్‌వైపే మల్లుతుంది కదా? సోషల్ మీడియాలో అలా కాసేపు పోస్టులు చూద్దామనో, ఒక్క రీల్ అనో మొదలుపెడతామా.. సమయం ఎలా గడిచిందో కూడా తెలియదు. ఇక్కడ సమయం వృథానే కాదు.. అది మనసుపై తెలియకుండానే చెడు ప్రభావం పడేలా చేయగలదు. కాబట్టి, నిద్రలేచాక కనీసం 3 గంటలు వాటి జోలికి పోవద్దు. పెద్దగా కష్టంలేని పనులే కదూ.. కానీ మనసునీ శరీరాన్నీ ఉల్లాసంగా మార్చేస్తాయి. కావాలంటే ప్రయత్నించి చూడండి. □

## గర్భిణుల వ్యాయామం

స్టూలు మీద పాదాలు నేలకూర్చి రిలాక్స్‌డ్‌గా కూర్చోండి. చిన్న నాపికిన్ లేదా టవల్‌ను అరచేతులకు వత్తిడిలేకుండా పెట్టి చేతులను గుండెల దగ్గరకు తీసుకురావాలి. టవల్ అరచేతుల మధ్య ఉంచి మెల్లగా ఐదులెక్కపెడుతూ ఊపిరి బిగపెట్టండి. నెమ్మదిగా శ్వాస వదలండి రిలాక్సవండి. తిరిగి ఎక్సర్‌సైజులు మొదలుపెట్టండి. ఈ విధంగా 10సార్లు రిపీట్ చేయండి. ఇదే పొజిషన్‌లో కూర్చుని అరచేతులను ఎడమవక్షోజం దగ్గరకు తీసుకురండి. ఊపిరి ఐదులెక్కపెట్టేదాక బిగపట్టి మెల్లగా ఊపిరి వదలండి. రిలాక్సవండి. ఇదే విధంగా కుడివైపుకూడా చేయండి. □




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.